ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి




# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

శనివారం 08-11 -2025 | సంపుటి: 27 సంచిక: 200 | Saturday 08- 11- 2025 | Vol.No 27 Issue No .200 | హైదరాబాద్ Hyderabad | పేజీలు: 12+12 | వెల: రూ.1.00

PUBLISHED FROM: HYDERABAD,NALGONDA

www.visionandhra.in


విజన్ ఆంధ్ర తెలుగు దినపత్రిక
తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ :
9440897445, 8074636674

# హైదరాబాద్ అభివృద్ధికి ఆ ఇద్దరే అడ్డంకి

- బ్యాడ్ బ్రదర్స్ ఇద్దరూ అభివృద్ధికి మోకాలడ్డు
- ఉమ్మడి ఏపిలో కాంగ్రెస్ హయాంలోనే నగరాభివృద్ధి
- హైదరాబాద్‌ను డ్రగ్స్‌కు అడ్డాగా చేసిన కెటిఆర్
- నగరంలో 44 చెరువులను కబ్జా చేసిన బిఆర్ఎస్ నేతలు
- మూసీ పునరుద్దరణ, మెట్రో పొడగింపులకు కిషన్ రెడ్డి అడ్డు
- జూబ్లీహిల్స్‌లో బిజెపికి డిపాజిట్ కూడా రాదు
- ఎన్నిక ఏదైనా తానే రంగంలో ఉన్నట్లుగా భావిస్తా
- ఓట్లు వేసి గెలిపిస్తే నగరాభివృద్ధికి పెద్దపీట
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్,నవంబరు7 : రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే హైదరాబాద్ ఎక్కువగా అభివృద్ధి చెందిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఉమ్మడి ఏపిలో 2004–2014 మధ్య కాలంలోనే రాష్ట్రంలో అభివృద్ధి అన్నది కనిపించిందన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓఆర్ఆర్, శంషాబాద్ విమానాశ్రయం, మెట్రో రైలు.. ఇవన్నీ కాంగ్రెస్ ప్రభుత్వమే తీసుకువచ్చిందన్నారు. 2014 నుంచి కేంద్రంలోని భాజపా, రాష్ట్రంలోని భారత రాష్ట్ర సమితి.. రాష్ట్రానికి చేసింది శూన్యం. హైదరాబాద్‌లో ఎలాంటి అభివృద్ధి జరగలేదు. 2014లో రూ.16 వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. 2023లో కేసీఆర్ తెలంగాణను రూ.8లక్షల కోట్ల అప్పుల్లో పెట్టి మళ్లీ కాంగ్రెస్‌కు అప్పగించారు. హైదరాబాద్‌కు యూపీఏ ప్రభుత్వం ఇచ్చిన ఐటీఐఆర్‌ను రద్దు చేసింది ఎవరని అన్నారు. ఐటీఐఆర్ కూడా మంజూరు చేసి ఉంటే రాష్ట్రం మరింత అభివృద్ధి చెంది ఉండేదని అన్నారు. వరదలు వచ్చి హైదరాబాద్ మునిగిపోతే కేంద్రం చిల్లిగవ్వ కూడా ఇవ్వలేదు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కేంద్రం నుంచి వరద సాయంగా రూపాయి కూడా తేలేదని అన్నారు. హైదరాబాద్‌లో 44 చెరువులను భారత రాష్ట్ర సమితి నేతలు కబ్జా చేశారు. అంబర్‌పేటలో బతుకమ్మకుంటను ఆ పార్టీ అంబర్‌పేట ఇన్‌ఛార్జి ఎడ్ల సుధాకర్‌రెడ్డి ఆక్రమించారు. చెరువుల్లోని కబ్జాలను తొలగించి పునరుద్ధరిస్తే.. దానిపై రాజకీయం చేస్తున్నారు. అహ్మదాబాద్‌లో సబర్మతి ప్రక్షాళన చేసుకున్నారు.. యూపీలో నది ప్రక్షాళన చేశారు. అహ్మదాబాద్‌లో కొత్త నగరం కట్టుకున్నారు.. తెలంగాణలో అడ్డుకుంటున్నారు. గతంలో కాంగ్రెస్ వల్లే నగరం అభివృద్ధి చెందింది. ఇప్పుడూ కాంగ్రెస్‌ను గెలిపిస్తే అభివృద్ధి పనులు జరుగుతాయి. అభివృద్ధి పనుల వల్ల పేదలకు నష్టం జరిగితే ఆదుకుంటాం. ఇళ్లు కోల్పోయిన పేదలకు ఇళ్లు నిర్మించి ఇస్తాం. ప్రజలను ఓటు అడుగుతున్నా.. మీ ఓటు ద్వారా హైదరాబాద్‌ను అభివృద్ధి చేసుకుందాం అని సీఎం విజ్ఞప్తి చేశారు. భారత రాష్ట్ర సమితి హయాంలో కాళేశ్వరం, కమాండ్ కంట్రోల్ సెంటర్, సచివాలయం, ప్రగతి భవన్ నిర్మించారు. కుమారుడిని ముఖ్యమంత్రిని చేయాలని, వాస్తు సరిగా లేదని బాగున్న సచివాలయాన్ని కూలగొట్టి..

మిగతా 2లో..

## ప్రైవేట్ విద్యాసంస్థల తాట తీస్తా

- విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటారా
- బంద్ పెట్టి బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తానంటే ఎలా
- విద్యార్థుల అకడమిక్ ఇయర్ లాస్‌కు ఎవరు బాధ్యులు
- ఫీజులు ఇష్టానుసారం పెంచి రియంబర్స్‌మెంట్‌పై ఒత్తిడి
- రాజకీయ పార్టీల ఉచ్చులో పడి బెదిరిస్తే ఊరుకునేది లేదు

ప్రైవేట్ విద్యాసంస్థల తీరుపై సిఎం రేవంత్ ఘాటు హెచ్చరికలు

మిగతా 2లో..

## ప్రధాని మోదీ గొప్ప వ్యక్తి, నా మిత్రుడు

- 2026లో భారత్ లో పర్యటిస్తా
- వాణిజ్య సంబంధాలను పటిష్టం చేస్తా
- డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ,నవంబర్7 : అ మెరికా– భారత్ మధ్య టారిఫ్ ఉద్రిక్తతలు నెలకొన్న వేళ ప్రధాని నరేంద్ర మోదీని ఉద్దేశించి అగ్ర రాజ్యం అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ గొప్ప వ్యక్తి, తన మిత్రుడు అంటూ కొనియాడారు. అలాగే, ఇరు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలను పటిష్టం చేసే ప్రయత్నాల్లో భాగంగా, వచ్చే ఏడాది తాను భారత్‌ను

మిగతా 2లో..

## వందేమాతర గీతం జాతీయవాద జ్వాలను రగిలిస్తోంది

- కేంద్ర మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ,నవంబర్7 : వందేమాతరం గేయానికి 150 ఏళ్లు నిండాయి. స్వాతంత్ర్యోద్యమంలో ఆ గేయం ప్రజల్లో ఎంతో స్ఫూర్తి నింపింది. అయితే ఆ గేయం దేశ ప్రజల్లో ఇప్పటికీ నిరంతరం జాతీయవాద జ్వాలను రగిలిస్తోందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. దేశ ఐక్యత, దేశభక్తి, యువతలో ఉత్తేజానికి ఆ గేయం ఇంకా మూలంగానే ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. తన

మిగతా 2లో..

## వందేమాతరంతో ఆత్మవిశ్వాసం

- అది భవిష్యత్‌కు సరికొత్త భరోసా
- వందేమాతరం 150వ స్మారకోత్సవంలో ప్రధాని మోదీ



హైదరాబాద్, నవంబరు7 : వందేమాతరం శబ్దం విన్నంతనే మనలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతుందని ప్రధాని మోదీ అన్నారు. భవిష్యత్తుకు సరికొత్త భరోసా ఇస్తుందన్నారు. శుక్రవారం దిల్లీలోని ఇందిరాగాంధీ ఇండోర్ స్టేడియంలో వందేమాతరం 150వ స్మారకోత్సవంలో పాల్గొన్న ప్రధాని మోదీ మాట్లాడారు. స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్ల మంది భారతీయుల్లో స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయానికి శుక్రవారంతో 150 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ఏడాది పొడవునా కార్యక్రమాలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం

మిగతా 2లో..

## దొంగచాటు అణు కార్యక్రమం పాక్‌కు అలవాటే

- ట్రంప్ వ్యాఖ్యలకు విదేశాంగశాఖ స్పందన



న్యూఢిల్లీ,నవంబరు7 : రహస్యంగా, చట్టవిరుద్ధంగా అణు కార్యకలాపాలు కొనసాగించడంలో పాకిస్థాన్‌కు దశాబ్దాల చరిత్ర ఉందని భారత విదేశాంగశాఖ స్పష్టం చేసింది. స్మగ్లింగ్, ఎగుమతి నియంత్రణ ఉల్లంఘనలు, రహస్య భాగస్వామ్యాలు దశాబ్దాలుగా పాకిస్థాన్‌కు అలవాటేనని తెలిపింది. ఏకే ఖాన్ నెట్‌వర్క్ విస్తరణ చుట్టూఇది కేంద్రీకృతమైందని

మిగతా 2లో..

## ఫీజు రియంబర్స్‌మెంట్ ఎత్తేసే కుట్ర

- రేవంత్ వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం
- బకాయిలు చెల్లించకుంటే చదువెలా సాగిస్తారు
- ప్రైవేట్ కాలేజీలకు మా మద్దతు కొనసాగిస్తాం
- కేంద్రమంత్రి బండి సంజయ్ వెల్లడి

మిగతా 2లో..



హైదరాబాద్,నవంబరు7 : ఫీజు రియంబర్స్‌మెంట్ పథకాన్ని ఎత్తేసే కుట్రలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉన్నారని, కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు అడిగితే.. ప్రైవేట్ కాలేజీ

## వీరు ఆదర్శ ఆటగాళ్లు ఎలా అవుతారు?

- సురేశ్ రైనా, శిఖర్ ధావన్‌లపై కమిషనర్ ఆగ్రహం



హైదరాబాద్,నవంబరు7 : ప్రజాభిమానాన్ని వ్యాపారంగా మలచుకోవడం దారుణమని క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్‌ధావన్‌పై హైదరాబాద్ పోలీసు కమిషనర్ సజ్జనార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బెట్టింగ్

మిగతా 2లో..

## సిఎం రేవంత్‌వి బ్లాక్ మెయిల్ రాజకీయాలు

- ఓటర్లను బెదిరించే ధోరణిలో ప్రసంగాలు
- ఓట్లు వేయకుంటే రేషన్ కార్డులు ఇవ్వమనడం దారుణం
- మండిపడ్డ మాజీమంత్రి హరీష్ రావు

మిగతా 2లో..




## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో క్వాంటమ్ కంప్యూటింగ్

- రూ.1,772 కోట్లతో మైక్రోసాఫ్ట్ ఏర్పాటు!
- 1,200 క్యూబిట్ సామర్థ్యముతో నిర్మాణం
- 50 ఎకరాలు కేటాయించిన సీఆర్డీఎ
- జనవరి నాటికి కార్యకలాపాలకు సిద్ధం!?

మిగతా 2లో..

## రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

- పంట నష్టపోయిన కౌలు రైతులకు పెట్టుబడి సాయం
- సకాంలో బీమా ప్రీమియం చెల్లించి రైతులను ఆదుకున్నాం
- పంటలకు గిట్టుబాటు ధరలు వచ్చేలా ప్రత్యేక చర్యలు
- పంటలకు ఇబ్బంది లేకుండా సాగునీటి సరఫరా
- రాయలసీమ ప్రాజెక్టులను పూర్తి చేసేలాచర్యలు
- కరువును శాశ్వతంగా తరిమేలా ప్రణాళికలు
- ఆచార్య ఎన్‌జి రంగా జయంతి వేడుకల్లో సిఎం చంద్రబాబు



గుంటూరు,నవంబరు7 : రాష్ట్రంలో ఏ ఒక్క రైతూ అధైర్యపడొద్దు.. ఆత్మహత్యలు చేసుకోవద్దని ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. తుఫాను ప్రభావంతో పంటలు నష్టపోయిన కౌలు రైతులకు పెట్టుబడి రాయితీ ఇస్తున్నామని తెలిపారు. పంటల బీమా ప్రీమియం కూడా జగన్ ప్రభుత్వం చెల్లించలేదని ధ్వజమెత్తారు. దీంతో పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వంలో ప్రీమియం సకాలంలో చెల్లించామని స్పష్టం చేశారు సీఎం చంద్రబాబు. ఆచార్య ఎన్జీరంగా 125వ జయంతి ఉత్సవాల్లో సీఎం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రైతును ఆదుకునేందుకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. మొన్నటి తుపానులో నష్టపోయిన రైతులను ఆదుకున్నాం. మేం వచ్చాక పంటల బీమా

మిగతా 2లో..

## విమెన్ క్రికెటర్ శ్రీచరణికి రూ.2.5 కోట్ల నగదు పురస్కారం

- గ్రూప్ 1 ఉద్యోగంతోపాటు.. కడపలో ఇంటి స్థలం
- సిఎం చంద్రబాబుతో భేటీ అయిన శ్రీచరణి, మిథాలీ
- క్రికెటర్లను అభినందించిన సిఎం చంద్రబాబు, లోకేశ్
- గన్నవరం విమనాశరయంలో మంత్రుల ఘనస్వాగతం



అమరావతి,నవంబరు7 : వన్డే ప్రపంచకప్‌లో సత్తా చాటిన తెలుగు తేజం, మహిళా క్రికెటర్ శ్రీచరణిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఘనంగా సత్కరించింది. శ్రీచరణికి రూ. 2.5 కోట్ల నగదు పురస్కారాన్ని ప్రకటించింది. ఆమెకు గ్రూప్ 1 ఉద్యోగంతోపాటు.. కడపలో ఇంటి స్థలాన్ని ప్రభుత్వం ఇవ్వనుంది.ఇండియన్ ఉమెన్ క్రికెటర్ శ్రీచరణి, మాజీ కెప్టెన్ మిథాలి రాజ్ శుక్రవారం ఉదయం సీఎం క్యాంప్ కార్యాలయానికి చేరుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును వారు కలిశారు. క్యాంప్ కార్యాలయానికి వచ్చిన ఇరువురికి మంత్రి నారా లోకేష్ స్వాగతం పలికారు. ఉమెన్ క్రికెట్ వరల్డ్ కప్ గెలుచుకున్నందుకు శ్రీచరణిని సీఎం, మంత్రి అభినందించారు. ఆపై

మిగతా 2లో..

## నిధులు అందుబాటులో ఉన్నా నిర్లక్ష్యమా

- అధికారుల తీరుపై డిప్యూటి సిఎం పవన్ అసహనం



అమరావతి,నవంబరు7 : తన శాఖలోని ఇంజనీరింగ్ అధికారుల పని తీరుపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. నిధులు అందుబాటులో ఉన్నప్పటికీ.. పనులు ఆశించినంత వేగంగా జరగడం లేదంటూ అధికారులను నిలదీశారు. మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ శాఖ ఇంజనీరింగ్ అధికారులతో పవన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లె పండగ 2.0, అడవి తల్లి బాట పనుల పురోగతి, జల్ జీవన్ మిషన్, స్వమిత్వ పథకం సహా ప్రధాన కార్యక్రమాల అమలు స్థితిపై పవన్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ రహదారుల నిర్మాణం, పర్యవేక్షణ కోసం త్వరలో జియో రూరల్ రోడ్ మేనేజ్మెంట్ సిస్టమ్‌ను ప్రవేశపెడతామని డిప్యూటీ సీఎం పవన్

మిగతా 2లో..

మొదటిపేజీ తరువాయి..

# రైతులకు అండగా(కూటమి ప్రభుత్వం



చెల్లించి రైతులకు అండగా నిలిచాం. పంటలకు గిట్టుబాటు ధర వచ్చేలా చర్యలు తీసుకున్నాం. పంటలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగునీరు ఇస్తున్నాం అని వివరించారు. జలాశయాల్లో పుష్కలంగా నీళ్లు ఉన్నాయి. సాగునీటి ప్రాజెక్టులకు ఎప్పటికప్పుడు మరమ్మతులు చేస్తున్నాం. రాయలసీమలో అన్ని రిజర్వాయర్లు పూర్తి చేశాం. కరవును శాశ్వతంగా నివారించేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టాం. తరచుగా వచ్చే తుపాన్ల వల్ల కూడా రైతులు నష్టపోతున్నారని సీఎం చంద్రబాబు అన్నారు. జగన్ మోహన్ రెడ్డి హయాంలో ప్రాజెక్టుల నిర్వాహణని గాలికొదిలేశారని, కనీసం గేట్లకు గ్రీజు కూడా పెట్టలేదని చంద్రబాబు నాయుడు ఆరోపించారు. 2014 నుంచి 2019 మధ్యలో వ్యవసాయ రంగంలో జీఎస్డీపీ 6 శాతం పైగా పెరిగిందని.. కానీ వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత జీఎస్డీపీ మళ్లీ పడిపోయిందని ఆక్షేపించారు.రైతులకు పంటల బీమా చెల్లింపులో ఇబ్బంది లేకుండా చేశామని చెప్పుకొచ్చారు. కౌలు రైతులు ఎక్కువ భూమిలో వ్యవసాయం చేస్తున్నారని.. నష్టాలు వస్తే ఆత్మహత్య చేసుకుంటున్నారని తెలిపారు.ఆచార్య ఎన్జీ రంగా 125వ జయంతితో పాటు వందేమాతరం 150 వసంతాల వేడుకలు ఒకే రోజు రావటం చరిత్ర అని అభివర్ణించారు. ఆచార్య ఎన్జీ రంగా 33 ఏళ్ల వయస్సులో ఆంధ్రా రైతాంగ ఉద్యమాన్ని నడిపించారని కొనియాడారు. 1964లో రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని పార్లమెంట్‌లో ఆచార్య ఎన్జీ రంగా పోరాడారని కీర్తించారు. ప్రాంతాలకు అతీతంగా నాలుగుచోట్ల ఎంపీగా గెలిచిన చరిత్ర ఆచార్య ఎన్జీ రంగాది అని ప్రశంసించారు. స్వాతంత్య పోరాటంలో పాల్గొన్న ప్రముఖుల్లో ఎన్జీ రంగా ఒకరని చెప్పుకొచ్చారు సీఎం చంద్రబాబు. ఆర్థిక శాస్త్రంలో నైపుణ్యత సాధించిన రంగా.. మహాత్మాగాంధీ పిలుపుతో స్వాతంత్య పోరాటంలో పాల్గొన్నారని నొక్కిచెప్పారు. సైమన్ కమిషన్ గో బ్యాక్, క్విట్ ఇండియా ఉద్యమంలో ఆచార్య ఎన్జీ రంగా పాల్గొన్నారని కీర్తించారు. కేవలం 33 ఏళ్ల వయసులో ఆంధ్రా రైతాంగ ఉద్యమాన్ని ముందుకు నడిపించారని కొనియాడారు. రైతులకు శిక్షణా పాఠశాల పెట్టి శిక్షణ అందించారని ఉద్ఘాటించారు. ఓవైపు దేశం కోసం మరో వైపు రైతుల కోసం ఆచార్య ఎన్జీ రంగా పోరాడారని నొక్కిచెప్పారు. ఆచార్య ఎన్జీ రంగా పార్లమెంట్‌లో ఉన్నంత కాలం రైతులు సుభిక్షంగా ఉంటారని నెహ్రూ వంటి వారు చెప్పారని ఉద్ఘాటించారు. ఆచార్య ఎన్జీ రంగా చేసిన పోరాటాలకు పద్మ విభూషణ్‌తో పాటు ఎన్నో అవార్డులు వచ్చాయని కీర్తించారు. తాను మొదటిసారి సీఎం కాగానే వ్యవసాయ విశ్వవిద్యాలయానికి ఆచార్య ఎన్జీ రంగా పేరు పెట్టానని గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తర్వాత యూనివర్సిటీ పేరు మార్చారని తెలిపారు. దీంతో ఏపీలో రంగా పేరిట వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేశామని స్పష్టం చేశారు. ప్రాంతాలకు అతీతంగా నాలుగు పార్లమెంట్ స్థానాల్లో ఎంపీగా గెలిచిన అరుదైన వ్యక్తి ఎన్జీ రంగా అని ప్రశంసించారు. ఆయన స్ఫూర్తితో గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై పీహెచ్డీ కోసం పని చేశామని ఉద్ఘాటించారు. దేశం కోసం పిల్లలు వద్దనుకుని జీవించిన రంగా దంపతులు ఆదర్శనీయులని కొనియాడారు. తాను మొదటి సారి మంత్రి అయిన సందర్భంగా ఎన్జీ రంగా కూడా మంత్రిగా ఉన్నారని గుర్తుచేశారు సీఎం చంద్రబాబు. ఎన్డీయే ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని ఉద్ఘాటించారు. ప్రజల కోసం రైతు నిరంతరం పనిచేస్తున్నారని తెలిపారు. తాను ఐటీని ప్రోత్సహించి ఎందరో రైతు బిడ్డలను ఐటీ ఉద్యోగాల వైపు వెళ్లేలా చేశానని నొక్కిచెప్పారు. వ్యవసాయంలో ఖర్చులు తగ్గించి రైతుల ఆదాయం పెంచటంపై పరిశోధనలు జరుగుతున్నాయని వివరించారు. రైతులకు ఆదాయం పెరగాలంటే ఖర్చులు తగ్గాలి, దిగుబడి పెరగాలని సూచించారు. కూటమి ప్రభుత్వంలో ధాన్యం రైతులకు 24 గంటల్లోగా డబ్బులు జమ చేస్తున్నామని స్పష్టం చేశారు. అన్నదాత సుఖీభవ కార్యక్రమం కోసం రూ.3 వేల కోట్లు ఇచ్చామని గుర్తుచేశారు సీఎం చంద్రబాబు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, పలువురు ఎమ్మెల్యేలు హాజరయ్యారు.

## దొంగచాటు అణు కార్యక్రమం పాక్‌కు అలవాటే

భారత విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ పేర్కొన్నారు. ప్రపంచంలో అణ్వాయుధాలను పరీక్షిస్తున్న దేశాల్లో పాకిస్థాన్ కూడా ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై భారత్ స్పందించింది. ఆ వ్యాఖ్యలను నిశితంగా పరిశీలిస్తున్నామని తెలిపింది. ఈ అంశాలను అంతర్జాతీయ సమాజం దృష్టికి భారత్ ఎల్లప్పుడూ తీసుకెళ్తూనే ఉంటుందని జైశ్వాల్ అన్నారు. వచ్చే ఏడాది భారత్‌లో పర్యటిస్తానని ట్రంప్ చేసిన ప్రకటన గురించి అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ.. దీనిపై ప్రస్తుతానికి తమకు ఎటువంటి సమాచారం లేదన్నారు. ప్రపంచంలో చాలా దేశాలు చురుగ్గా అణ్వాయుధాలను పరీక్షిస్తున్నాయని, ఆ జాబితాలో పాకిస్థాన్ ఉందని అమెరికా అధ్యక్షుడు ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. రష్యా, చైనా, ఉత్తరకొరియా, పాకిస్థాన్ వంటి దేశాలు అణు పరీక్షలను నిర్వహిస్తున్నాయని, వాళ్లెవ్వరూ ప్రశ్నించరని అన్నారు. తాము మాత్రం బహిరంగంగానే చెబుతామన్నారు. ఇన్నాళ్లూ ఎన్ని దేశాలు అణు పరీక్షలు చేపట్టినా వాటి జోలికి వెళ్లలేదని.. ఇకపై అలా మిగిలిపోవాలనుకోవట్లేదన్నారు. ఇతర దేశాల మాదిరిగానే తామూ అణు పరీక్షలు నిర్వహిస్తామని ట్రంప్ స్పష్టం చేసిన విషయం తెలిసిందే.

## వందేమాతర గీతం జాతీయవాద జ్వాలను రగిలిస్తోంది

ఎక్స్ అకౌంట్‌లో కేంద్ర మంత్రి అమిత్ షా ఓ పోస్టు చేశారు. నవంబర్ 7వ తేదీ నుంచి వచ్చే ఏడాది నవంబర్ 7వ తేదీ వరకు వందే మాతరం ఉత్సవాలను నిర్వహించనున్నట్లు చెప్పారు. వందేమాతర గేయం కేవలం పదాల అల్లిక కాదు అని, అది భారత దేశ అంతరాత్మను అందించిన స్వరమన్నారు. ఆంగ్లేయులకు వ్యతిరేకంగా వందేమాతర గీతం దేశాన్ని ఐక్యంగా నిలిపిందన్నారు. స్వాతంత్ర్యోత్సవ జాగరణను బలోపేతం చేసిందన్నారు. మాతృదేశం కోసం అంకితమయ్యేలా, గర్వపడేలా, స్ఫూర్తి పొందేలా ఆ గేయం విప్లవకారుల్ని ఆకట్టుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాదితో మన జాతీయ గీతానికి 150 ఏళ్లు నిండుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ గేయాన్ని కుటుంబ సభ్యులతో కలిసి బలమైన స్వరంలో పూర్తి పాటను పాడాలని, భవిష్యత్తు తరాలకు వందేమాతర గేయం ప్రేరణగా నిలుస్తుందని అమిత్ షా తెలిపారు. వందేమాతర గీతాన్ని బంకిమ్ చంద్ర ఛటర్జీ కంపోజ్ చేశారు. సాహిత్య జర్నల్ బంగదర్శన్‌లో నవంబర్ 7, 1875లో ఈ గేయం పబ్లిష్ అయ్యింది. ఆ తర్వాత 1882లో ప్రచురించిన ఆనందమట్ నవలలోనూ ఈ గేయాన్ని ఆయన పొందుపరిచారు. రబీంద్రనాథ్ ఠాకూర్ ఈ గేయానికి మ్యూజిక్ అందించారు.

## ఫీజు రియంబర్స్‌మెంట్ ఎత్తేసే కుట్ర

యజమాన్యాలని సీఎం రేవంత్‌రెడ్డి బ్లాక్‌మెయిల్ చేస్తారా..? అని ఫైర్ అయ్యారంటే అరథం చేసుకోవచ్చన్నారు. అసెంబ్లీ సాక్షిగా ప్రతినెలా బకాయిలు చెల్లిస్తానని సీఎం రేవంత్‌రెడ్డి మాట ఇచ్చింది నిజం కాదా..? అని ప్రశ్నించారు. బకాయిలు చెల్లిస్తామని టోకెన్లు ఇచ్చి మోసం చేసింది నిజం కాదా? అని నిలదీశారు. బకాయిలు చెల్లించకుండా కాలేజీలను మోసం చేస్తోంది నిజం కాదా? అని అన్నారు. శుక్రవారం బీజేపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో బండి సంజయ్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోతే... మరి టోకెన్లు ఎందుకు ఇచ్చినట్లు? అని ప్రశ్నించారు. రాష్ట్ర అసెంబ్లీ సాక్షిగా ఎందుకు హామీ ఇచ్చారని నిలదీశారు. చట్టసభలో ఇచ్చిన హామీకే విలువ లేకుంటే ఇక అసెంబ్లీకి విలువ ఏముందని అడిగారు. సార్వత్రిక ఎన్నికలకు ముందే తెలంగాణ రూ.7 లక్షల కోట్ల అప్పుల్లో ఉందని రేవంత్‌రెడ్డే చెప్పారు కదా? అని గుర్తుచేశారు. ఇప్పుడు అందుకు భిన్నంగా మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టించడం దుర్మార్గమని పేర్కొన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోతే కాలేజీలు ఎలా నడవాలని నిలదీశారు బండి సంజయ్. అధ్యాపకులకు జీతాలివ్వకపోతే విద్యార్థులకు చదవు చెప్పేదెవరు..? అని అడిగారు. కాలేజీ యాజమాన్యాలపై సీఎంకు ఉన్న కోపంతో.. విద్యార్థుల జీవితాలను బలి చేయాలనుకుంటున్నారా? అని ప్రశ్నించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ఎత్తేసేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తోందని ఆరోపించారు.

## నిధులు అందుబాటులో ఉన్నా నిర్లక్ష్యమా

కళ్యాణ్ స్పష్టం చేశారు. ప్రాథమిక దశలో అడవి తల్లి బాట ప్రాజెక్టును ఈ కొత్త టెక్నాలజీకి అనుసంధానం చేస్తామని వెల్లడించారు. ఇక సాస్కీ నిధులతో పల్లె పండగ 2.0 అమలు జరుగుతుందని తెలిపారు. ఈ నెల 17వ తేదీ నుంచి క్షేత్రస్థాయి పర్యటనలు చేపట్టి జల్ జీవన్ మిషన్ మరియు స్వమిత్వ పనులను స్వయంగా పర్యవేక్షిస్తానన్నారు. మార్చి నాటికి కోటి స్వమిత్వ కార్డులు ప్రజలకు పంపిణీ చేస్తామని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. అలాగే సుమారు 761 గిరిజన గ్రామాలను అనుసంధానించే 662 రహదారుల నిర్మాణానికి 1,158 కోట్లు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. మరో 2,123 కోట్ల సాస్కీ నిధులతో 4,007 కిలోమీటర్ల గ్రామీణ రహదారులు, గోకులాలు మరియు డ్రైన్ల నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు ప్రకటించారు.

## విమెన్ క్రికెటర్ శ్రీచరణికి రూ.2.5 కోట్ల నగదు పురస్కారం



శ్రీచరణి, మిథాలితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వరల్డ్ కప్ గెలుచుకున్న ఆనందక్షణాలను సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌తో శ్రీచరణి పంచుకున్నారు. ఉమెన్ వరల్డ్ కప్ గెలుచుకోవడం ద్వారా భారత దేశ మహిళలు సత్తా చాటారని, మహిళా క్రీడాకారులకు ఆదర్శంగా నిలిచారని ముఖ్యమంత్రి కొనియాడారు. ఉదయం గన్నవరం ఎయిర్ పోర్టుకు చేరుకున్న ఉమెన్ క్రికెట్ వరల్డ్ కప్ టీమ్ విన్నర్ శ్రీచరణికి ఘన స్వాగతం లభించింది. శ్రీచరణికి ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కేశినేని చిన్ని, కార్యదర్శి సానా సతీష్, మంత్రులు అనిత, సవిత, సంధ్యారాణి, శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు విమానా శ్రయంలో స్వాగతం పలికారు. అనంతరం ఎంపీలు, మంత్రులు, శాప్ ఛైర్మన్ కలిసి శ్రీచరణి, మిథాలి రాజ్‌ను వెంటపెట్టుకుని సీఎం క్యాంప్ కార్యాలయానికి వచ్చారు. అయితే గన్నవరం నుంచి బెంజ్ సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించాలని ఏసీఏ మొదట భావించింది. ముఖ్యమంత్రితో భేటీ నేపథ్యంలో విజయోత్సవ ర్యాలీని రద్దు చేశారు. చంద్రబాబును కలిసిన తర్వాత మంగళగిరిలోని క్రికెట్ స్టేడియంను సందర్శించేందుకు శ్రీచరణి బయలుదేరి వెళ్లారు. అలాగే.. నేడు సొంత జిల్లా కడపకు శ్రీచరణి వెళ్లనున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రక్రికెట్ అసోషియేషన్ సౌజన్యంతో జిల్లా క్రికెట్ అసోసియేషన్.. శ్రీచరణిని ఘనంగా సత్కరించనుంది. క్రికెటర్ శ్రీచరణి శుక్రవారం ఉదయం సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌ను కలిశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. అందరి అభిమానం చూస్తుంటే చాలా సంతోషంగా ఉంది. కుటుంబం నుంచి నాకు చక్కటి ప్రోత్సాహం ఉంది. మా మామ నన్ను క్రికెట్ ఆడించేవారు. నేను ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్‌లో శిక్షణ పొందాను. ఇది మొదటి అడుగు మాత్రమే.. ముందు చాలా ఉంది. ప్రధాని మోదీని కలిసినప్పుడు భవిష్యత్ కార్యాచరణపై సలహాలిచ్చారఅని అన్నారు.

## హైదరాబాద్ అభివృద్ధికి ఆ ఇద్దరే అడ్డంకి

కొత్తది నిర్మించారు. పేద ప్రజలకు ఆ సచివాలయం వల్ల ఏమైనా ఉపయోగం ఉందా? కొత్త ఉద్యోగాలు ఏమైనా వచ్చాయా? అంటూ ప్రశ్నించారు. ప్రతిపక్షాలు, మీడియా ప్రతినిధులపై నిఘా పెట్టేందుకు కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేశారు. ఎవరికీ అనుమతి లేని విలాసవంతమైన భవనాలు మాత్రమే నిర్మించారు. రైతు కోసమని కట్టిన కాళేశ్వరం మాత్రం మూడేళ్లకే కూలింది. పదేళ్లలో మెట్రో రైలును కొత్తగా కిలోమీటరు కూడా పొడిగించలేదు. మంజూరైన పాతబస్తీ మెట్రోను కూడా పక్కకు పెట్టారు. మెట్రో నిర్మించిన ఎల్ అండ్‌టీ నష్టాలకు కూడా భారత రాష్ట్ర సమితే కారణం అని సిఎం అన్నారు. 2047 నాటికి స్వాతంత్య్రం వచ్చి వందేళ్లు కావస్తోంది. భవిష్యత్ ప్రణాళికలు ఎలా ఉండాలో విజన్ డాక్యుమెంట్ తయారు చేస్తున్నాం. మెట్రో విస్తరణకు రూ.43వేల కోట్లతో ప్రణాళికలు కేంద్రానికి ఇచ్చాం. ఆనాడు హైదరాబాద్ అభివృద్ధి కోసం కొట్లాడిన శశిధర్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డిని హైదరాబాద్ బ్రదర్స్ అనే వాళ్లు. నేడు హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకుంటున్న కిషన్‌రెడ్డి, కేటీఆర్‌ను బ్యాడ్ బ్రదర్స్ అంటున్నారు. వీరిద్దరూ కలిసి మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన, రీజినల్ రింగ్ రోడ్డు, ఫ్యూచర్‌సిటీని అడ్డుకుంటున్నారు. గోదావరి జలాలు 20 టీఎంసీలు హైదరాబాద్ నగరానికి తేవాలని ప్రయత్నిస్తుంటే అడ్డుకుంటున్నారు. హైదరాబాద్‌లో నిర్మించాలనుకున్న ఫ్లైఓవర్లు, అండర్ పాస్‌లు, ఎలివేటెడ్ కారిడార్లకు అడ్డంకులు సృష్టిస్తున్నారు. 30 ఏళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్న కంటోన్మెంట్ నుంచి శామీర్‌పేట, మేడ్చల్‌కు ఎలివేటెడ్ కారిడార్లకు అప్రూవల్ తెచ్చి రూ.5వేల కోట్లతో పనులు ప్రారంభించాం. ఉత్తర తెలంగాణ మొత్తం ఈ రెండు ఎలివేటెడ్ కారిడార్లపైనే ఆధారపడి ఉంది. పదేళ్లు అధికారంలో ఉన్న భారత రాష్ట్ర సమితి.. వాటి అనుమతులకు ప్రయత్నం చేయలేదని అన్నారు. వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాల నిర్మాణానికి అనుమతులు తీసుకొచ్చాం. అదనంగా కొత్తగూడెం, రామగుండం ఎయిర్‌పోర్టులకు ప్రయత్నాలు చేస్తున్నాం అని రేవంత్‌రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటి 6 నెలలు పార్లమెంట్ ఎన్నికలతో గడిచిపోయాయి. ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలో పనిచేసింది ఏడాదిన్నర మాత్రమే. ఏడాదిన్నరలోనే రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకొచ్చాం. రూ.లక్ష కోట్ల ఆదాయం వచ్చే ఓఆర్‌ఆర్‌ను కేవలం రూ.7వేల కోట్లకు భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం అమ్ముకుంది. దీపావళి రోజు కూడా ఇళ్లలో డ్రగ్స్‌తో పట్టుబడిన వారిని ఏమనాలన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీకి డిపాజిట్ రాదని...రాసిపెట్టుకోవాలని సీఎం రేవంత్ అన్నారు. బీజేపీ ఓడితే..హిందువులంతా బీజేపీకి వ్యతిరేకంగా ఉన్నారని ఒప్పుకుంటారా.. బండి సంజయ్ దీనిని రెఫరెండంగా భావిస్తారా అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ లో బీజేపీ గెలవాలని కిషన్ రెడ్డికే లేదన్నారు. బీఆర్ఎస్ ను ఓడించండి..బీజేపీ డిపాజిట్ గల్లంతు చేయాలని పిలుపునిచ్చారు రేవంత్. ఏ ఎన్నికనైనా తాను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటానన్నారు రేవంత్.. పార్టీ అభ్యర్థి ఉన్న చోట తాను పోటీలో ఉన్నట్లే ఫీలవుతా... కేసీఆర్ లా ఫామ్ హౌస్ లో పడుకోవాలా? అని ప్రశ్నించారు. ప్రతీ ఎన్నిక తమ ప్రభుత్వ పనితీరుకు పరీక్షేనన్నారు. అండగా ఉంటే పదేళ్లలో అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తానన్నారు. సర్వేల గురించి తాను మాట్లాడనన్నారు రేవంత్..డబ్బులిచ్చి సర్వేలు చేయించుకుంటున్నారని ఆరోపించారు. కిషన్ రెడ్డి..కేసీఆర్,కేటీఆర్ లకు లొంగిపోయారని విమర్శించారు. హైదరాబాద్ లో చెప్పుకోదగ్గ ప్రాజెక్టులు ఏమైనా ఉన్నాయంటే..అవి కాంగ్రెస్ తెచ్చినవేనన్నారు. హైదరాబాద్ ప్రజలు 2004 నుంచి 2014, 2014 నుంచి 2024 వరకు జరిగిన అభివృద్ధిని పోల్చి చూడాలన్నారు.కేసీఆర్ హైదరాబాద్ కు తెచ్చిన గొప్ప వరాలు..గంజాయి..డ్రగ్స్ అని విమర్శించారు. కేటీఆర్ హైదరాబాద్ ను డ్రగ్స్ కు అడ్డాగా మార్చారని ధ్వజమెత్తారు.

## వందేమాతరంతో ఆత్మవిశ్వాసం

నిర్ణయించింది. ఈ గేయాన్ని నవంబరు 7, 1875న బంకించంద్ర ఛటర్జీ రచించారు. ఈ గేయం.. తొలిసారి ఛటర్జీ రాసిన 'ఆనంద్ మఠ్' నవలలో ప్రచురితమైంది. వందేమాతరం గేయం ఒక స్వప్నం, ఒక సంకల్పం, ఒక మంత్రం అని ఈ సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. అది దేశమాత ఆరాధన, సాధన అని పేర్కొన్నారు. ఈ గేయం మనందరినీ పురాణ ఇతిహాసాల్లోకి తీసుకెళ్తుందని చెప్పారు. ఈ సామూహిక గేయాలాపన అద్భుత అనుభవం. ఒకే లయ, స్వరం, భావంతో గేయాలాపన హృదయాన్ని స్పందింపజేస్తుందని ప్రధాని అన్నారు. వందేమాతరం 150 ఏళ్ల స్మారకోత్సవాలు నిర్వహించుకుంటున్నామని, ఇవి దేశ ప్రజలకు ప్రేరణనిస్తాయని మోదీ అన్నారు. వందేమాతరం స్మారక స్టాంపు, నాణెం విడుదల చేశాం. ప్రతి గీతానికి ఒక మూలభావం, సందేశం ఉంటుంది. మన వందేమాతరం మూలభావం భారత్, మా భారతి అని పేర్కొన్నారు. ఇది దేశానికి ఒక ప్రార్థన లాంటిదన్నారు.. ఇది మనల్ని చరిత్రలోకి తీసుకెళుతుంది. ఇది మన భవిష్యత్తుకు ధైర్యాన్ని ఇస్తుంది. భారతీయులు సాధించలేని సంకల్పం లేదు. సాధించలేని లక్ష్యం లేదని మోదీ పేర్కొన్నారు. నవంబర్ 7 అనేది ఒక చారిత్రాత్మక రోజు అని.. వందేమాతరం ఆవిర్భవించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఘనంగా వేడుకలు జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం కోట్లాది మంది భారతీయుల్లో కొత్త శక్తిని ఉత్పత్తి చేస్తుందని చెప్పారు. వందేమాతరం 150వ వార్షికోత్సవం సందర్భంగా ప్రతి పౌరుడికి శుభాకాంక్షలు తెలిపారు. ఇక 1950లో భారతదేశం గణతంత్ర దేశంగా ఆవిర్భవించిన సందర్భంగా ఈ వందేమాతరం గేయాన్ని జాతీయ గేయంగా గుర్తించారు. ఇదిలా ఉంటే కేంద్ర ప్రభుత్వం ఈ 2025 సంవత్సరాన్ని 150 ఏళ్ల 'వందే మాతరం'గా పరిగణించింది.

## వీరు ఆదర్శ ఆటగాళ్లు ఎలా అవుతారు?

యాప్‌లకు బ్రాండ్ అంబాసిడర్లుగా ఉంటూ వీరు ఎలాంటి సందేశం ఇవ్వాలనుకున్నారని మండిపడ్డారు. ప్రేక్షకుల అభిమానాన్ని సొమ్ము చేసుకునే వీళ్లు ఆదర్శ ఆటగాళ్లు ఎలా అవుతారని ప్రశ్నించారు. బెట్టింగ్ మహమ్మారికి ఎందరో యువకులు బలవుతున్నారు. వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. వేల మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. సమాజాన్ని ఛిద్రం చేస్తోన్న బెట్టింగ్ భూతాన్ని ప్రచారం చేసిన వీరు వీటన్నింటికీ బాధ్యులు కారా అని అన్నారు. సమాజ మేలు కోసం, యువత ఉన్నత స్థానాలకు చేరుకోవడానికి నాలుగు మంచి మాటలు చెప్పండి. అంతే కానీ మిమ్మల్ని అభిమానించే వాళ్లను తప్పుదోవ పట్టించి.. వారి ప్రాణాలను తీయకండి అని ఎక్స్‌లో సజ్జనార్ పోస్టు పెట్టారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో క్వాంటమ్ కంప్యూటింగ్

అమరావతి,నవంబర్ 7 : ప్రముఖ దిగ్గజ సంస్థ మైక్రోసాఫ్ట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో క్వాంటమ్ కంప్యూటింగ్ స్థాపనకు శ్రీకారం చుట్టింది. ఏకంగా రూ.1,772.08 కోట్ల విలువైన పెట్టుబడులు పెట్టేందుకు ప్రతిపాదించింది. ఇందులో భాగంగా అమరావతి క్వాంటమ్ వ్యాలీలో 1,200 క్యూబిట్ సామర్థ్యమున్న (50 లాజికల్ క్యూబిట్స్) భారీ క్వాంటమ్ కంప్యూటర్‌ను ఏర్పాటు చేయనుంది. క్వాంటం వ్యాలీ భవనానికి ఆనుకుని 4 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ప్రత్యేక భవనంలో మైక్రోసాఫ్ట్ ఈ సౌకర్యాన్ని ఏర్పాటు చేయనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి, ఈ భవనానికి క్యాపిటల్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ 50 ఎకరాలు కేటాయించింది. ప్రభుత్వ ప్రకటన మేరకు క్వాంటం వ్యాలీ టెక్ పార్క్ జనవరి 1, 2026 నాటికి కార్యకలాపాలకు సిద్ధంగా ఉంటుంది. ఇది దేశీయ, విదేశీ క్లయింట్‌లకు సేవలందించడానికి దశలవారీగా 90,000 చదరపు అడుగుల అంతర్నిర్మిత ప్రాంతంలో సూపర్ కంప్యూటర్‌లను ఉంచనుంది. 133 క్యూబిట్ సామర్థ్యంతో క్వాంటమ్ కంప్యూటర్ ఏర్పాటుకు ఇప్పటికే ఐబీఎం సంస్థ ప్రభుత్వంతో ఒప్పందాన్ని కుదుర్చుకుంది.'అమరావతి క్వాంటం వ్యాలీ డిక్లరేషన్'ను కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రూపొందించింది. ఇది జనవరి 1, 2029 నాటికి ఈ రంగంలో 1 బిలియన్ డాలర్ల పెట్టుబడులను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. క్వాంటం టెక్నాలజీలను అభివృద్ధి చేయడం, సిలికాన్ వ్యాలీ తరహాలో శక్తివంతమైన ఆవిష్కరణ పర్యావరణ వ్యవస్థను సృష్టించడంపై దృష్టి సారించడానికి అమరావతిని దేశంలోని మొట్టమొదటి క్వాంటం వ్యాలీగా మార్చడం ఈ ప్రకటన లక్ష్యం. మరోవైపు క్వాంటమ్ వ్యాలీలో పెట్టుబడులు పెట్టేందుకు మరిన్ని సంస్థలు ఆసక్తి చూపుతున్నాయి.

# ప్రైవేట్ విద్యాసంస్థల తాట తీస్తా

హైదరాబాద్,నవంబరు7 : ప్రైవేటు విద్యాసంస్థల నిర్వాహకులు తమాషా చేస్తే తాటతీస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటే ఊరుకునేది లేదని వార్నింగ్ ఇచ్చారు. విద్య అనేది సేవ.. వ్యాపారం కాదని స్పష్టం చేశారు. ప్రైవేట్ విద్యాసంస్థలు సేవ చేయడం లేదు.. వ్యాపారం చేస్తున్నాయని సీరియస్ అయ్యారు. శుక్రవారం గాంధీభవన్ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. విద్యార్థులకు నష్టం కలిగిస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఫీజు రీయంబర్స్ మెంట్‌పై ప్రైవేటు విద్యాసంస్థలు బ్లాక్‌మెయిల్ చేస్తున్నాయని ధ్వజమెత్తారు. కాలేజీలను బంద్ చేయించిన వారితో చర్చలు ఎలా ఉంటాయని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఫీజురీయంబర్స్‌మెంట్‌పై ప్రైవేటు విద్యాసంస్థలు ఇటీవల బంద్‌కు పిలుపునిచ్చాయి. ప్రభుత్వం వెంటనే ఫీజురీయంబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశాయి. లేకపోతే నిరవధిక ఆందోళన చేపడతామని హెచ్చరించాయి. తెలంగాణ ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడంతో విద్యాసంస్థలను కొనసాగించడం చాలా కష్టంతో కూడుకున్నదని ప్రైవేటు విద్యాసంస్థలు వెల్లడించాయి. ఈ నేపథ్యంలోనే ప్రైవేటు విద్యాసంస్థలపై సీఎం రేవంత్‌రెడ్డి సీరియస్ అయినట్లు తెలుస్తోంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని కోరుతూ తెలంగాణలో ఉన్నత విద్యాసంస్థలు చేపట్టిన బంద్‌పై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. విడతల వారీగా బకాయిలు చెల్లిస్తామన్నారు. మా హయాంలోని బకాయిలు ముందు చెల్లిస్తాం గతంలో ఉన్న బకాయిలపై చర్చిస్తామని అన్నారు. అయితే బందులతో విద్యార్థుల జీవితాలతో ఆటలు ఆడొద్దన్నారు. ఇలా చేయడం విద్యార్థులపై ప్రభావం చూపదా అని అన్నారు. బకాయిలు ఇవాళ కాకపోతే రేపు వసూలవుతాయి. కాలేజీలు బంద్ పెడితే విద్యార్థులు కోల్పోయిన సమయం తిరిగి వస్తుందా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధులకు ఇబ్బంది లేదు. అన్ని వర్గాలను సమన్వయం చేసుకుంటూ వెళ్లాలి. రాష్ట్రానికి నెలకు రూ.18వేల కోట్ల ఆదాయం వస్తోంది. జీతాలు, వడ్డీలు, ఇతర ఖర్చులు పోనూ మిగిలేది రూ.5వేల కోట్లే. ఈ ఆదాయంతో రాష్ట్రాన్ని ఎలా నడపాలో చెప్పండి. ప్రభుత్వాన్ని బ్లాక్ మెయిల్ చేస్తున్నారా? కాలేజీలను బంద్ చేయించినవారితో చర్చించేదేముంది? ఏ కాలేజీ ఎంత డొనేషన్ వసూలు చేస్తుందో నాకు తెలుసు. కాలేజీలో నిబంధనలు పాటించకపోతే ఎలా? ఇష్టానుసారం ఫీజులు పెంచుకుంటూ పోతే ఎలా? విద్య వ్యాపారం కాదు.. విద్యను సేవగా భావించాలి. రాజకీయ నేతలు అండగా ఉన్నారని విద్యార్థులతో ఆడుకోవద్దు. అడ్డగోలుగా ఫీజులు పెంచుకుని వచ్చి రీయింబర్స్‌మెంట్ అడుగుతున్నారు. కాలేజీలకు అనుమతుల విషయంలో ఎన్నో అక్రమాలు ఉన్నాయి. కాలేజీల యజమానులు ప్రభుత్వాన్నే బ్లాక్ మెయిల్ చేస్తారా? బీసీ నేత ఆర్.కృష్ణయ్య కూడా అమాయకంగా వాళ్ల ఉచ్చులో పడ్డారు. ఆర్.కృష్ణయ్య, మందకృష్ణ ముందుకొస్తే వాళ్ల చేతికే చిట్టా ఇస్తా. నాలుగు నెలలు ప్రభుత్వాన్ని మీరే నడపండని సీఎం అన్నారు.

# ప్రధాని మోదీ గొప్ప వ్యక్తి, నా మిత్రుడు

సందర్శించే అవకాశం ఉందని ట్రంప్ ప్రకటించారు. వైట్‌హౌస్‌లో ట్రంప్ విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా భారత్‌తో వాణిజ్య చర్చలపై విలేకరులు ప్రశ్నలు అడిగారు. ఈ క్రమంలో మోదీతో తన చర్చలు అద్భుతంగా సాగుతున్నాయని ట్రంప్ సమాధానం చెప్పారు. ప్రధాని మోదీ రష్యా నుంచి ఇంధన కొనుగోలును చాలా వరకు ఆపేశారు. ఆయన నాకు మిత్రుడు, మేము మాట్లాడుతుంటాం. మోదీ గొప్ప వ్యక్తి. ఆయన నాకు మిత్రుడు, ఆయన నన్ను అక్కడికి రావాలని ఆహ్వానించారు. నేను తప్పకుండా వెళతాను. పర్యటనను ఖరారు చేస్తామని అన్నారు. తాను భారత్‌కు వెళతానని ట్రంప్ చెప్పిన నేపథ్యంలో వచ్చే ఏడాది వెళ్లే అవకాశం ఉందా? అని విలేకరులు అడిగారు. దీనికి ట్రంప్ బదిలిస్తూ ' అవును, వచ్చే ఏడాది ఉండొచ్చు' అని సమాధానం చెప్పారు. వాస్తవానికి భారత్?లో జరగాల్సిన క్వాడ్ మీటింగ్‌కు ట్రంప్ రావాల్సి ఉంది. అయితే ట్రంప్ ఇకపై క్వాడ్ సమ్మిట్ కోసం భారత్‌కి రాకపోవచ్చని అన్నారు. ఈ ఏడాది ఆగస్టులో ఒక వ్యాసంలో పేర్కొంది. భారత్‌తో వాణిజ్య సుంకాల (టారిఫ్) వివాదాల నేపథ్యంలో ఆ ప్రయాణాన్ని వాయిదా వేసినట్లు ఆ రిపోర్ట్ తెలియజేసింది. అయితే ట్రంప్ తాజాగా చేసిన వ్యాఖ్యలు రెండు దేశాల మధ్య సంబంధాలు మళ్లీ సానుకూల దిశలో సాగుతున్నాయనే సంకేతంగా భావించవచ్చు. ప్రస్తుతం భారత్ – అమెరికా మధ్య వాణిజ్య చర్చలు కీలక దశలో ఉన్నాయి. ఈ క్రమంలో ట్రంప్ నుంచి ఇలాంటి కామెంట్స్ రావడం ప్రాధాన్యత సంతరించుకొన్నది. రష్యా చమురును భారత్ కొనుగోలు చేస్తున్న నేపథ్యంలో అమెరికా అదనంగా 25 శాతం సుంకాలని విధించిన విషయం తెలిసిందే. ఉక్రెయిన్‌తో యుద్ధం నేపథ్యంలో రష్యాను ఆర్థికంగా ఒంటరి చేయాలని భారత్‌పై ట్రంప్ అదనపు సుంకాలను విధించారు. అయితే, తాజాగా భారత్ రష్యా నుంచి ఇంధన కొనుగోళ్లను తగ్గించుకోవాలని నిర్ణయించినట్లు ఇటీవల ట్రంప్ స్వయంగా ప్రకటించారు. అంతేకాకుండా, ఆగిపోయిన వాణిజ్య చర్చలు కూడా ఫలప్రదంగా సాగుతున్నట్లు వెల్లడించారు. దీపావళి రోజు కూడా మోదీకి కాల్ చేసి ట్రంప్ శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు రష్యా చమురు కొనుగోలు, వాణిజ్యంపై చర్చించినట్లు ట్రంప్ మరోసారి పునరుద్ఘాటించారు. వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ కూడా దీనిపై క్లారిటీ ఇచ్చారు. అధ్యక్షుడు ట్రంప్ భారత్–అమెరికా సంబంధాలపై సానుకూలంగా ఉన్నారని, వైట్‌హౌస్‌లో జరిగిన దీపావళి వేడుకల సందర్భంగా ప్రధాని మోదీతో నేరుగా మాట్లాడారని ధృవీకరించారు.

# సిఎం రేవంత్‌వి బ్లాక్ మెయిల్ రాజకీయాలు

హైదరాబాద్,నవంబరు7 : బ్లాక్ మెయిల్ చేసి జూబ్లీహిల్స్‌లో ఓట్లు వేయించుకోవాలని సిఎం రేవంత్ చూస్తున్నారని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేయకుంటే.. రేషన్ కార్డులు ఆగిపోతాయంటున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి అయ్య జాగీరా? రేవంత్ ఇంట్లో నుంచి ఇస్తున్నారా అంటూ ఫైర్ అయ్యారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిలర్ అంటూ కామెంట్స్ చేశారు. చెప్పుకోవడానికి ఏమీ లేకనే.. జూబ్లీహిల్స్‌లో రేవంత్ బ్లాక్ మెయిల్ చేస్తున్నారని అన్నారు. ఓటమి భయంతో రేవంత్ రెడ్డి వ్యక్తిగత కామెంట్స్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్లాక్ మెయిలర్‌కు జూబ్లీహిల్స్ ప్రజలు బుద్ధి చెప్పాలని ఆయన కోరారు.కంటోన్మెంట్‌లో ఆరు వేల డబుల్ బెడ్రూం ఇళ్ళు ఎక్కడ అని ప్రశ్నించారు. ప్రజలను మభ్యపెట్టి కంటోన్మెంట్‌లో గెలిచారన్నారు. రెండేళ్ళుగా అజహారుద్దీన్‌కు మంత్రి పదవి ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. బీఆర్ఎస్ ఒత్తిడితోనే ముస్లింలకు మంత్రి పదవి.. ఎన్టీఆర్, పీజేఆర్ విగ్రహాల హామీలు అంటూ వ్యాఖ్యలు చేశారు. సినీ యాక్టర్స్‌ను జైల్లో పెట్టిన రేవంత్.. సినీ కార్మికులకు ఒంగి ఒంగి దండాలు పెదుతున్నారంటూ ఎద్దేవా చేశారు. 2023లో పీజేఆర్ కొడుకుకు ఎందుకు టికెట్ ఇవ్వలేదని అడిగారు. కాంగ్రెస్ అరాచకం, మంత్రి పదవి ఇవ్వకపోవటంతోనే పీజేఆర్ చనిపోయారంటూ సంచలన కామెంట్స్ చేశారు. జూబ్లీహిల్స్ ప్రజల తీర్పుతో రాష్ట్ర భవిష్యత్‌కు దశ దిశ ఏర్పడుతుందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఏ ఒక్క వర్గం కూడా సంతృప్తిగా లేదని అన్నారు. నాలుగు కోట్ల ప్రజలు కాదు.. నలుగురు బ్రదర్స్ మాత్రమే హ్యాపీగా ఉన్నారంటూ కామెంట్స్ చేశారు. గ్యారంటీలు ఎగ్గొట్టిన అరాచక ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అంటూ విరుచుకుపడ్డారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలిస్తే.. మూడేళ్ళ పాటు నరకయాతన అనుభవించాల్సి ఉంటుందని తెలిపారు. వికాసానికి.. విధ్వంసానికి మధ్య జరుగుతున్న ఎన్నికల్లో ఏది కావాలో ప్రజలు తేల్చుకోవాలన్నారు. రేవంత్ అంటేనే బ్లాక్ మెయిలర్ అంటూ వ్యాఖ్యలు చేశారు. సమాచార హక్కు చట్టాన్ని ఉపయోగించి పారిశ్రామికవేత్తలను బెదిరించిన చరిత్ర రేవంత్ ది అని విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ అడుగుతోన్న కళాశాలను రేవంత్ బ్లాక్ మెయిల్ చేస్తున్నారని ఆరోపించారు. వైఎస్ ప్రారంభించిన ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాలను కేసీఆర్ కొనసాగించారని గుర్తుచేశారు. హైడ్రా విషయంలో డిప్యూటీ సీఎం భట్టి, సీఎం బ్లాక్ మెయిల్ చేస్తున్నారంటూ హరీష్ రావు మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతలు మర్రి జనార్ధన్ రెడ్డి, రవీందర్ రావు ఇంటిపై దాడులను మాజీ మంత్రి ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ నాయకులను బెదిరిస్తోందన్నారు. కాంగ్రెస్ అరాచకాలపై 20 ఫిర్యాదులు చేసినా పోలీసులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. హోంమంత్రిగా, విద్యామంత్రిగా, మున్సిపల్ మంత్రిగా.. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి అట్టర్ ఎ–లాప్ అంటూ వ్యాఖ్యలు చేశారు.

# సంపాదకీయం

## స్వాతంత్రోద్యమంలో ప్రేరణ మంత్రం వందేమాతరం!

ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాల్లో వందేమాతరం తరవాత భారతదేశం నా మాతృభూమి..అంటూ ప్రతిజ్ఞ చేయించేవారు. వందేమాతరం చదివిన తరవాతనే పాఠశాల తరగతి గదులు ప్రారంభం అయ్యేవి. ఆనాటి నిబద్దత ఇప్పుడు ప్రైవేట్ స్కూళ్లు వచ్చాక కనుమరుగయ్యింది. జగనణమన కూడా మనదేశ ఆత్మగా నిలిచింది. ఈ రెండు గీతాలకు భారతదేశంలో విడదీయరాని సంబంధం ఏర్పడింది. దేశాన్ని ఏకతాటిపై నడిపించిన వందేమాతరం గీతానికి 150 వత్సరాలు. నిత్యనూతనంగా ఇప్పటికీ వందేమాతరం మార్మోగు తోంది. దేశాన్ని కట్టిపడేసే ప్రార్ధనాగీతంగా ఇది ఎంతో ప్రాచుర్యం కలిగించింది. స్వాతంత్ర్య ఉద్యమ శ్లోకంగా నిలిచి నేటికీ జాతీయ గీతంగా భాసిల్లుతోంది. వందేమాతర గీతం తరవాతనే దేశవ్యాప్తంగా ఉత్తేజితం మొదలయ్యింది. బ్రిటిష్ వారిని పారదోలేందుకు ఇది ఎంతగానో తోడ్పడింది. ప్రజలను ఏకం చేయడంలో వందేమాతర గీతం నిప్పుకణికలా మండింది. ఎక్కడిక్కడ వందేమాతరం గీతాలాపనతో ప్రజలు ఉద్యమంలో దుమికారు. అందుకే ఆనాటి బ్రిటిష్ పాలకులు వందేమాతర గీతం పాడిన వారిపై దమనకాండకు తెగించారు. 1875లో కార్తిక శుక్ల నవమి, జగద్ధాత్రి పూజనాడు బంకించంద్ర ఛటర్జీ కలం నుంచి జాలువారిన వందేమాతర గీతం...స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రేరణగా నిలిచింది. భారతదేశ పురాతన సాంస్కృతిక మూలాలు ఈ గీతరచనకు ప్రేరణనిచ్చాయి. సర్వ మంగళ మాంగళ్యే శివే... అంటూ సాగే దేవీమాత స్తోత్రం వందేమాతరం గీతానికి ప్రేరణగా భావిస్తారు. అందుకే కొందరు దీనిని పాడడానికి ఇప్పటికీ ఇష్టపడరు. ఇది మనదేశ దౌరభాగ్యంగా చూడాలి. మతం ముసుగులో కొందరు దీనిని తృణీకరించినా అది ప్రజల నరనరాల్లో జీర్ణించుకుపోయిన ఉత్తేజిత గీతంగా నిలిచింది. భారతదేశ చరిత్రలో మహోద్యమాలకు కళలూ పాటలూ అంతరాత్మగా నిలిచిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. అంతెందుకు తెలంగాణ ఉద్యమంలో పాటే పరవళ్లు తొక్కపోతే ఉద్యమమే లేదు. జాతి భావోద్వేగాలను వెన్నుతట్టి స్వాతంత్ర్య కాంక్ష అనే సమష్టి కార్యాచరణ కు పురిగొల్పడంలో వందే మాతరం గీతం కీలకభూమిక పోసించింది. అందుకే భారత స్వాతంత్ర్య పోరాటంలో అత్యంత ప్రత్యేకమైనదిగా వందేమాతరం గీతం నిలిచింది. ఈ అమర గీతం వెలువడి 150 సంవత్సరాలైనందున ఏడాదిపాటు దేశమంతటా ఉత్సవాలు నిర్వహించాలని కేంద్రం నిశ్చయించింది. స్వాతంత్ర్య ఉద్యమానికి జవజీవాలు అందించడమే కాదు, సాంస్కృతిక జాతీయవాదానికి బీజం వేసింది. భారతదేశమంటే మట్టి కాదనీ... కర్తవ్యం, అంకితభావాలతో పునీతమైన పుణ్యతీర్థమనీ ప్రబోధించింది. మహర్షి అరవిందుడు వర్ణించినట్లు– బంకించంద్రుడు ఆధునిక భారత రుషి. ఆయన పదాలు జాతి ఆత్మను మళ్లీ మేల్కొలిపాయి. నిదురిస్తున్న జాతి తన ఆత్మబలాన్ని కనుగొనేలా జాగృతం చేయడంలో వందేమాతరం గీతం ప్రముఖ భూమిక పోషించదనడంలో సందేహం లేదు. బ్రిటిష్ పాలకుల ఇనుప ఉక్కు నంకెళ్ల కింద నలిగిపోతున్న తరుణంలో బంకించంద్ర ఛటర్జీ రచించిన వందేమాతరం జాతికి ప్రభాత గీతమైంది. మన సంస్కృతి, నాగరికతల పట్ల గర్వాభిమానాలను రేకెత్తించే గానమైంది. అణువణువునా మాతృభూమిపై భక్తి, అనురక్తి ఉట్టిపడేలా మేల్కొలిపే రణనినాద గీతమైంది. వందేమాతరం భాషా ప్రాంతీయ భేదాలకు అతీతంగా కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు జాతిని జాగృతం చేసింది. బ్రిటిష్ వలస పాలకులపై ధిక్కార ప్రకటనగా ప్రజలు యావద్దేశంలో వందేమాతరం అంటూ నినదించారు. 1905లో బెంగాల్ విభజనపై నిరసన వెల్లువెత్తినప్పుడు వందేమాతరం అంతటా మార్మోగింది. దాంతో బ్రిటిష్ పాలకులు ఆ పాటను నిషేధించారు. కానీ, 1906 ఏప్రిల్ 14న బారిసాల్‌లో వేలమంది ఉద్యమకారులు ఆ నిషేధాన్ని ధిక్కరించి వందేమాతరం అంటూ ఘోషించారు. లాఠీ దెబ్బలకు రక్తమోడుతున్నా లెక్కచేయకుండా స్త్రీపురుషులు అలా ఘోషిస్తూనే ఉన్నారు. 1946లో తిరుగుబాటు చేసిన రాయల్ ఇండియన్ నేవీలోని భారతీయ నావికులు వందేమాతరం అంటూ నినదిస్తూ బ్రిటిష్ యుద్ధనౌకలపై జాతీయ పతాకను ఆవిష్కరించారు. మొద్దునిద్రలో ఉన్నవారినైనా మేల్కొలిపే మంత్రశక్తి వందేమాతరానికి ఉందని మహాత్మాగాంధీ పేర్కొన్నారు. ఇన్నేళ్లయినా వన్నె తగ్గకుండా మనజీవితాల్లో అది పెనవేసుకుపోయింది. భారతజాతిని కలసి ఉంచే గీతంగా నిలిచింది. స్వాతంత్ర్య ఉ ద్యమంలో వెలిగిన ఈగీతాజ్యోతి ఇంకా జ్వాజ్వల్యమానంగా వెలుగుతోంది. ఇప్పుడు ఏడాది ఉత్సవాల్లో భాగంగా వందేమాతరం పూర్తిరూపంలో ప్రతిధ్వనిస్తూ యువత మనసుల్లో సాంస్కృతిక జాతీయవాదాన్ని నింపుతుందనడంలో సందేహం లేదు. వందేమాతరం కేవలం గత వైభవ స్మరణం కారాదు. మనజాతిని మేల్కొలిపే ఉజ్వల భవిష్యత్తుకు ప్రేరణగానూ తీసుకోవాలి. భారత ఆత్మను ఆవహించుకునే గీతంగా చూడాలి. ఘనమైన భారతదేశ సంస్కృతీ నాగరికతలపై మనకున్న అభిమానాలకు నిదర్శనమైన ఆ గీతస్ఫూర్తిని ఆచరణలోకి తీసుకురావడం మనందరి బాధ్యత. వందేమాతరం పారతంత్ర భారతదేశానికి తొలి మేల్కొలుపు. మొక్కవోని దీక్షను చాటిన స్వేచ్ఛా గీతమది. భారతదేశపు ఆత్మ నుంచి జనించిన ఈ గీతం అజరామజరంగా నిలుస్తుంది. తరతరాలకు ఉత్తేజమిస్తుంది. భారతీయత అనే కోణం నుంచి మన చరిత్ర, సంస్కృతి, విలువలు, సంప్రదాయాలను వీక్షించి... నిరంతరం స్ఫూర్తి పొంది. సదా కార్యాచరణలో నిమగ్నం కావాలని ప్రబోధించే దివ్య గానంగా వందేమాతరం నిరంతర స్మరణ కావాలి. పాలకులు దీన్ని ప్రేరణగా తీసుకుని భారత పునరుజ్జీవానికి అంకితం కావాలి. కేవలం గీతాలాపనతో సరిపుచ్చక భారత ఉజ్వల భవిష్యత్‌కు ప్రేరణగా తీసుకోవాలి. దేశంముందు వందనం చేయడంతో పాటు, సంకల్ప సిద్ది కోసం వందేమాతరం గీతాన్ని ఆలపించాలి.

## సామూహిక వందేమాతర గీతాలాపన
### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్





ములుగు నవంబర్ 07 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): శుక్రవారం: కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు లతో కలసి ఉదయం 10.00 గంటలకు "వందే మాతరం" గీతాన్ని సామూహికంగా ఆలపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని మరింతగా పెంపొందించేందుకు, భారతదేశ చరిత్రలో వందే మాతరం గీతానికి గల ప్రాధాన్యతను చాటి చెప్పేందుకు వీలుగా చేపడుతున్న వందేమాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, కలెక్టరేట్ ఆవరణం లోని కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాల్లో కెల్లా అన్నదానం మిన్న







మధిర,నవంబర్ 7 (విజన్ ఆంధ్ర): మధిర శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవ్యాలయంలో బి"ప్రతి శుక్రవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం"బిలో భాగంగా ఈరోజు శుక్రవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవ్యాలయంలో అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేయడం జరిగినది. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు రంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్ని దానాలలో కెల్లా అన్నదానం మిన్న అని,అన్నం పరబ్రహ్మ స్వరూపమని ప్రతి ఒక్కరూ పుట్టిన రోజు, పెళ్లిరోజుల సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని,అన్నదాతలను ప్రోత్సహించాలని కోరారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవ్యాలయంలో ప్రతి శుక్రవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల దేవాలయ కమిటీని అభినందించారు. అన్నదానకార్యక్రమానికి ఊటుకూరు వేణుగోపాలరావు, ధర్మపత్ని స్వరాజ్యలక్ష్మి , దొడ్డ వెంకట నారాయణ , ధర్మపత్ని పద్మావతి , కుమారుడు హర్ష వైభవ్, కుమార్తె బృందావైభవి, మన్నేపల్లి వీర వరప్రసాద్ జ్ఞాపకార్థం ధర్మపత్ని రత్నకుమారి కుమారుడు మన్నేపల్లి శరత్ కుమార్, తుమ్మలపూడి వినయ్ కుమార్ జ్ఞాపకార్థం సందర్భంగా తుమ్మలపూడి కృష్ణమూర్తిగారు, ధర్మపత్ని అచ్యుత కుమారి, తుమ్మలపూడి నవీన్ కుమార్ , దళపతి రజిని గార్ల ఆర్థిక సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించబడినది. కార్యక్రమంలో పల్లపోతు ప్రసాదరావు, కపిలవాయి జగన్మోహన్ రావు,చారు గుండ్ల నరసింహమూర్తి, మిరియాల వెంకటరమణ గుప్తా,కాజా చక్రధర్ రావు,కొల్లా శ్రీనివాసరావు,బవిరిశెట్టి సాంబశివరావు,పల్ల పోతు గోపాల కృష్ణమూర్తి , నేరెళ్ల శ్రీనివాసరావు, వేముల నవీన్ కుమార్, కోనా శ్రీనివాస రావు, జల్లా రాధాకృష్ణమూర్తి,కొత్త మాసు రామారావు, పెరుమాళ్ళ వెంకట సత్యనారాయణ, దోకుపర్తి జగన్మోహిని తదితరులు పాల్గొన్నారు. అన్న దానానికి సహకరించిన దాతలను దేవ్యాలయం కమిటీ సత్కరించడం జరిగినది.

## వందే మాతరం" జాతీయ గీతం 150 సంవత్సరాల వేడుకలను ఘనంగా నిర్వహించిన నిర్మల్ జిల్లా పోలీస్

### జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల నేతృత్వంలో "వందే మాతరం" 150 సంవత్సరాల వేడుకలు

### జాతీయ గౌరవానికి ప్రతీక "వందే మాతరం" 150వ వార్షికోత్సవం- జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల ఐపీఎస్



నిర్మల్ నవంబర్ 7( విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి ): దేశభక్తి, ఐక్యత, జాతీయ గౌరవానికి ప్రతీకగా నిలిచిన "వందే మాతరం" జాతీయ గీతం 150 సంవత్సరాల వేడుకలను పురస్కరించుకుని, నిర్మల్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో "వందే మాతరం" జాతీయ గీతం 150 సంవత్సరాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ నేతృత్వంలో జిల్లా పోలీసు అధికారులు, కార్యాలయ సిబ్బంది అంతా కలిసి సమిష్టిగా "వందే మాతరం" గీతాన్ని రెండు స్తోత్రాలతో కూడిన ప్రామాణిక రూపంలో సమూహ గానంగా ఆలపించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...

"వందే మాతరం" గీతం మన స్వాతంత్ర్య పోరాటానికి ప్రేరణగా నిలిచిందని, ఈ గీతం భారత మాత పట్ల ఉన్న భక్తి, త్యాగం, మరియు దేశాభిమానానికి ప్రతీక అని తెలిపారు. ఈ వేడుకలు ప్రతి భారతీయునిలో దేశభక్తిని, ఐక్యతను, జాతీయ గౌరవాన్ని మరింత బలపరుస్తాయని అన్నారు.జాతీయ గీతం పట్ల గౌరవభావాన్ని పెంపొందించాలని, దేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.

ఈ వేడుకలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు, ఇన్స్పెక్టర్లు, ఆర్ ఐ లు,ఎస్ఐలు, ఆర్ ఎస్ ఐ లు పోలీసు సిబ్బంది, డి పి ఓ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జాకారంలో జోరుగా కొనసాగుతున్న జోనల్ లెవెల్ ఆటలు



ములుగు నవంబర్ 07 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): శుక్రవారం జాకారం సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఉదయం 10 గంటలకు క్రీడాకారులందరూ ఉపాధ్యాయ బృందం వందేమాతర గీతాన్ని దాదాపు 1100 మంది పాడారు. కబడ్డీ అండర్ 19 విభాగంలో జాకారం ప్రథమ స్థానం , అండర్ 14 చెస్ విభాగంలో జైపూర్ ప్రథమ , కాసిపేట రెండో స్థానం అండర్ 17 జైపూర్ ప్రథమ , కోట పల్లి రెండవ స్థానం అథ్లెటిక్స్ విభాగంలో 100 మీటర్స్ సాయిచరణ్ బెల్లంపల్లి ప్రథమ , కార్తీక్ సిర్పూర్ ద్వితీయ స్థానంబీ అండర్ 17 రంజిత్ ఏటూరు నాగారం మొదటి , సాయికుమార్ ఆసిఫాబాద్ రెండో స్థానంబీ లక్ష్మణ్ కాసిపేట మూడవ స్థానం : అండర్ 19 సాత్విక్ మంతనీ మొదటి , నటేష్ మంచిర్యాల్ రెండవ , గౌతం ఆసిఫాబాద్ మూడవ స్థానాలు గెలుచుకున్నారు. 400 మీటర్స్ కార్తీక్ సిర్పూర్ మధు కాస్పేట్ రాజు జాకారం ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు గెలుపొందారు. లాంగ్ జంపులో అండర్ 14 మధు కాసిపేట మొదటి స్థానం, కార్తీక్ సిర్పూర్ ద్వితీయ స్థానం, రాజు తృతీయ స్థానం, చరణ్ కాసిపేట రామ్ చరణ్ పెద్దపెల్లి తృతీయ స్థానాలు గెలిచారు. అండర్ 19 మొదటి స్థానం సాత్విక్ జైపూర్‌బీ ద్వితీయ స్థానం సాయికిరణ్ ఆసిఫాబాద్ గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో ఘనంగా సామూహిక వందేమాతరం గేయాలాపన వేడుక
### పాల్గొన్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అధికారులు

నిర్మల్ నవంబర్ 7(విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి ): శుక్రవారం ఉదయం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జాతీయ గేయం వందేమాతరం రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, సామూహిక వందేమాతరం ఆలాపన కార్యక్రమం నిర్వహించారు. మొదటగా కలెక్టర్, అధికారులు వందేమాతరం గేయాన్ని ఆలపించారు.అనంతరం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, భారత స్వాతంత్ర సంగ్రామంలో వందేమాతరం గేయం ఎంతోమంది సమరయోధుల్లో స్వాతంత్ర్య ఉద్యమ కాంక్షను రగిలించడంలో కీలక భూమిక పోషించిందని అన్నారు. బంకించంద్ర చటర్జీ, 1875 నవంబర్ 07 న జాతీయ గేయం 'వందేమాతరం' రచించడం జరిగిందని వివరించారు. జాతీయ గేయం, జాతీయ గీతం భారతదేశ సమైక్యత, దేశభక్తిని పెంపొందించడంలో నేటికీ కీలక భూమిక పోషిస్తున్నాయని వివరించారు. ఈరోజు వందేమాతరం ఆలాపన కార్యక్రమం దేశవ్యాప్తంగా నిర్వహించడం ఎంతో గర్వించదగ్గ విషయమని చెప్పారు. ప్రజలంతా దేశభక్తి, దేశంపై గౌరవం కలిగి ఉండాలని అన్నారు. జాతీయ గేయం స్ఫూర్తితో అధికారులంతా ఉన్నత భావాలను కలిగియుండి, దేశాభివృద్ధిలో నిరంతరం తోడ్పాటును అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా వందేమాతరం చారిత్రాత్మక ప్రాముఖ్యతపై అందరికీ అవగాహన కలుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారందరికీ కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. వందేమాతరం గేయ ఆలాపన కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ పటేల్ ఆశయాలను సాధించడం మన అందరి బాధ్యత
### సిద్దిపేటలో సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి వేడుకలు



మెదక్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి నవంబర్ 8: దేశ సమైక్యత కోసం పోరాడిన సర్దార్ పటేల్ ఆశయాలను సాధించడం మన అందరి బాధ్యత అని మేరా యువ భారత్ – మై భారత్' ఉమ్మడి మెదక్ జిల్లా యువజన అధికారి ఎం. రంజిత్ రెడ్డి, జిల్లా యువజన, క్రీడల అధికారి వెంకట నర్సయ్యలు పేర్కొన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ కార్యాలయంలో మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూదేశ సమైక్యతా స్ఫూర్తికి ప్రతీక అయిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో 'మేరా యువ భారత్ – మై భారత్' ఉమ్మడి మెదక్ జిల్లా యువజన అధికారి ఎం.రంజిత్ రెడ్డి, జిల్లా యువజన మరియు క్రీడల అధికారి వెంకట నర్సయ్య, జిల్లా కార్యక్రమ అధికారి కిరణ్ కుమార్, జిల్లా కోఆర్డినేటర్లు డా. మహేష్ పర్శరాములు, సురేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హైమావతి 'సర్దార్ ఏ150 యూనిటీ మార్చ్' పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఉక్కుమనిషి స్ఫూర్తిని చాటుతూ దేశ సమైక్యత కోసం పోరాడిన సర్దార్ పటేల్ ఆశయాలను సాధించడం మన అందరి బాధ్యత అని అధికారులు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆయన 150వ జయంతిని అధికారికంగా నిర్వహించాలనే కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. 'ఏక్ భారత్ – ఆత్మనిర్భర్ భారత్' పేరిట ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నామని చెప్పారు. ఈ కార్యక్రమాల భాగంగా అక్టోబర్ 31 నుంచి నవంబర్ 25 వరకు సిద్దిపేట జిల్లాలో పలు ఏక్తా యాత్రలు, సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయి. అక్టోబర్ 31న సర్దార్ పటేల్ విగ్రహాలకు నివాళులు అర్పించి, ముస్తాబాద్ చౌరస్తా నుండి విక్టరీ చౌరస్తా దాకా, అక్కడి నుండి కోమటి చెరువు ఓపెన్ ఆడిటోరియం వరకు ఏక్తా మార్చ్నిర్వహించనున్నారు. దేశవ్యాప్తంగా ప్రతి జిల్లా కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ ఏక్తా మార్చ్‌లు జరుగుతాయని అధికారులు తెలిపారు. అదేవిధంగా స్కూళ్లు, కాలేజీలు, విద్యాసంస్థల్లో సర్దార్ పటేల్ జీవిత విశేషాలపై వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించనున్నారు. యువతలో డ్రగ్స్ రహిత భారత్, ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాలపై ప్రతిజ్ఞలు చేయించి చైతన్యాన్ని నింపనున్నారు. ప్రజల్లో దేశభక్తి, సమైక్యతా భావాలు పెంపొందించేలా నాటకాలు, సాంస్కృతిక ప్రదర్శనలు కూడా చేపడతామని తెలిపారు. ప్రతిభావంతులకు సర్టిఫికేట్లు కూడా అందజేయనున్నారు. యువత పటేల్ స్ఫూర్తిని ఆచరిస్తూ, దేశ సమైక్యత కోసం తమ వంతు కృషి చేయాలని, సిద్దిపేటలో జరగబోయే 'మేరా యువ భారత్ ఏక్తా ర్యాలీ'లో ఎక్కువ సంఖ్యలో పాల్గొనాలని అధికారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వలుస సుభాష్, అధికం రాజు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకు ముగ్గురు కొత్త ఎంపిఓలు కేటాయింపు

**ఏటూరునాగారం పి వినయ్.**
**ఎస్.ఎస్ తాడ్వాయి జి.మహేందర్.**
**వెంకటాపురం జి.జమ్మిలాల్.**
**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**




ములుగు నవంబర్ 07 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): శుక్రవారం: గ్రూపు 2 ద్వారా నియమితులై ములుగు జిల్లా కు కేటాయించ బడిన ముగ్గురు ఎంపిఓలు కలెక్టర్ దివాకర టి.ఎస్. కు కలెక్టర్ ఛాంబర్లో మర్యాద పూర్వకంగా కలసి పూల మొక్కలను అందించారు. విధుల్లో చేరిన ముగ్గురు ఎంపిఓ లకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అభినందిస్తూ, ప్రజలకు సేవలందించే క్రమంలో సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రూప్ 2 ద్వారా నియామకం పొందడం అభినందనీయమని అన్నారు. విధుల నిర్వహణలో ప్రజల మన్ననలు పొందాలని బాధ్యతలను సమర్థవంతంగా నిబద్ధతతో నిర్వహించాలని సూచించారు.

## కొత్త బస్టాండ్ ప్రాంగణంలో న్యాయ విజ్ఞాన సదస్సు




ములుగు నవంబర్ 07 (విజన్ ఆంధ్ర ప్రతినిధి):జాతీయ, రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థల ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ సేవా దినోత్సవం (లీగల్ సర్వీసెస్ డే )ని పురస్కరించుకొని ములుగు జిల్లా కేంద్రం లోని కొత్త బస్టాండ్ లో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిది గా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ పాల్గొని మాట్లాడుతూ,సమాజంలో బలహీన వర్గాలకు ఉచిత , సమర్థవంతమైన, చట్టపరమైన సేవల గురించి తెలిపారు. డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్ మాట్లాడుతూ,ప్రతి ఒక్కరికి చట్టాలపై అవగాహన కలిగివుండాలని,ఉచిత న్యాయ సహాయం పొందేవారు టోల్ ఫ్రీ నెంబర్ 15100 కి కాల్ చెయ్యాలని , ఉచిత న్యాయం ఎలా పొందాలో వివరించారు.ఈ కార్యక్రమంలో ఏ డి సి కంట్రోలర్ కె. సురేందర్, ప్రయాణికులు పాల్గొన్నారు.

## సీఐటీయూ మండల కన్వీనర్ గా మల్లూరు ఎన్నిక



సత్తుపల్లి ఆర్ సి,సినవంబర్ 07(విజన్ ఆంధ్ర) : వేంసూరు మండల నూతన కన్వీనింగ్ కమిటీను 19 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర కమిటి సభ్యులు చలమాల విఠల్ రావు మీడియాకు ప్రకటన విడుదల చేశారు. నూతన కన్వీనర్‌గా తిరిగి మల్లూరు చంద్రశేఖర్,కో కన్వీనర్లుగా షేక్ ఇబ్రహీం, వరకా సుశీలలను ఎన్నుకున్నారు. కన్వీనింగ్ కమిటి సభ్యులుగా జీవమ్మ, స్వాతి,శేషయ్య,పద్మ,బిట్ర మధుసూదన్ రావు,కొంగల పుల్లమ్మ,పింగళి కృష్ణవేణి, షేక్ గౌసుద్దీన్,దంకర శ్రీను, సాధు శరత్ బాబు,బొందల యాకోబు,పరసా అప్పారావు,సుగుణరావు,బింగి వేణు,షేక్ భాజీ,కిస్టా కొండయ్య లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఎన్నికైన కన్వీనర్ మల్లూరు మాట్లాడుతూ సమస్యలతో సతమతమవుతున్న కార్మికులకు అండగా ఉంటూ కార్మిక పోరాటాలకు కమిటీ సహకారంతో పదును పెడతానని సీఐటీయూ ఖ్యాతిని పెంపొందిస్తానని తెలిపారు.

## కలెక్టరేట్ లో "వందేమాతరం" గేయాలాపన



ఉమ్మడి కరీంనగర్ బ్యూరో నవంబర్ 07 (విజన్ ఆంధ్ర): స్వాతంత్ర ఉద్యమంలో ప్రజల్లో స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయానికి 150 యేండ్లు పూర్తయింది. ఈ సందర్బంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల్లో శుక్రవారం ఉదయం సామూహికంగా వందేమాతరం గేయాలాపన చేయాలన్న ప్రభుత్వ ఉత్తర్వు మేరకు కరీంనగర్ కలెక్టరేట్లో వందేమాతరం గేయాన్ని ఉద్యోగులు ఆలపించారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మి కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్వో వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 50 శాతం రిజర్వేషన్లతో 'లోకల్ ఫైట్'.. వచ్చే నెలలోనే ముహూర్తం!



హైదరాబాద్ బ్యూరో చీఫ్, నవంబర్ 7 (విజన్ ఆంధ్ర ) : వచ్చే నెలలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తున్నది. ఇందుకనుగుణంగా కసరత్తును వేగవంతం చేసింది. ఇందులో భాగంగానే ఈ నెల 12న కేబినెట్సమావేశం ఏర్పాటు చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో హైకోర్టు సూచించిన విధంగా 50 శాతం రిజర్వేషన్‌లతో ఎన్నికలకు వెళ్లాలని మంత్రివర్గ భేటీలో అధికారికంగా నిర్ణయం తీసుకోనున్నట్టు సమాచారం. రిజర్వేషన్లు 50 శాతానికి మించొద్దని ఇప్పటికే హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. దీనిని సవాల్ చేస్తూ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లినా లాభం లేకుండా పోయింది. హైకోర్టులోనే తేల్చుకోవాలని సర్వోన్నత న్యాయస్థానం చెప్పడంతో ప్రభుత్వానికి మరో మార్గం లేకుండా పోయింది. దీంతో 50 శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలు నిర్వహించాల్సిన అనివార్య పరిస్థితి నెలకొన్నది.

ఎన్నికల సంఘంపై పిటిషన్ : రిజర్వేషన్ల విషయంలో న్యాయస్థానం ఆదేశాలను రాష్ట్ర ఎన్నికల సంఘం పాటించడం లేదంటూ హైకోర్టులో పిటిషన్దాఖలైంది. కానీ, అంతకు ముందే ప్రభుత్వానికి ఎన్నికల సంఘం లేఖ రాసింది. కోర్టు సూచించిన విధంగా తమకు రిజర్వేషన్ల జాబితా అందించాలని అందులో పేర్కొంది. కానీ, ప్రభుత్వం ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. దీంతో సర్కారు డెసిషన్ కోసం ఎన్నికల కమిషన్ ఎదురు చూస్తున్నది.

నెలాఖరులోగా ఎన్నికల షెడ్యూల్..!

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ ముగియగానే 12న కేబినెట్సమావేశాన్ని ఏర్పాటు చేశారు. పాత విధానంలో (50 శాతం రిజర్వేషన్లతో) ఎన్నికలు నిర్వహించాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకోబోతున్నదని అధికార వర్గాల ద్వారా తెలిసింది. కేబినెట్తీర్మానం అనంతరం పంచాయతీరాజ్ శాఖ రిజర్వేషన్లను మరోసారి కలెక్టర్ ద్వారా ఖరారు చేయనున్నది. అనంతరం ఆ జాబితా ఎన్నికల సంఘానికి అందిస్తారు. ఈ ప్రక్రియ వీలైనంత త్వరగా పూర్తి చేసి ఈ నెలాఖరులోగా ఎలక్షన్ షెడ్యూల్ విడుదలయ్యేలా కసరత్తు జరుగుతున్నది. ఎన్నికలు నిర్వహించేందుకు ఇప్పటికే ఎలక్షన్ కమిషన్ సిద్ధంగా ఉన్నందునా.. రిజర్వేషన్లు ఖరారు చేస్తే వెంటనే షెడ్యూల్ విడుదల చేసే అవకాశం ఉంది.

దీంతో వచ్చే నెలలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచ్ఎన్నికలు జరుగుతాయని ప్రభుత్వం ప్రాథమికంగా అంచనాకు వచ్చింది. ఇంకా స్థానిక సంస్థల ఎన్నికలు ఆలస్యం చేయడం సరికాదనే ఉద్దేశంతో ఉన్నట్టు సమాచారం. పార్టీ కేడర్ నుంచి ఒత్తిడి, కేంద్రం నుంచి నిధులు ఇలా అనేక విషయాలతో ఎన్నికలు ముడిపడి ఉన్నాయని మెజార్టీ మంత్రులు, ముఖ్యనాయకులు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలోనే నేడు జరగాల్సిన కేబినెట్ భేటీని 12వ తేదీకి వాయిదా వేసినట్టు సమాచారం. చట్టప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధ్యం కాకుంటే పార్టీ పరంగా అమలు చేస్తామని ఇప్పటికే కాంగ్రెస్ ప్రకటించింది.

## ఉల్లాస్ శిక్షణా కార్యక్రమంలో అమ్మకు అక్షరమాల



ములుగు నవంబర్ 07 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): ములుగు మండలంలోని నవభారతి మండల సమైక్య కార్యాలయంలో శుక్రవారం ఉల్లాస్ కార్యక్రమాలపై శిక్షణ నిర్వహించి గ్రామ సంఘం ప్రతినిధులకు ఉల్లాస్ కార్యక్రమాలపై శిక్షణ ఇచ్చారు. ముఖ్యంగా మహిళలు అందరూ సంపూర్ణ అక్షరాస్యత సాధించే విధంగా కృషి చేయాలని, 100% అక్షరాస్యత సాధించాలని ,అక్షరాస్యతతోనే మహిళలు ఆర్థికంగా ఎదుగుతారన్నారు. గ్రామస్థాయిలో మహిళలకు వాలంటీర్ల ద్వారా విద్యను జరుగుతుందని ఒక పిడి డి ఆర్ డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో పి డి ఆర్ డి శ్రీనివాస్ రావు , ఏపిడి ఉల్లాస్ జిల్లా కోఆర్డినేటర్ కృష్ణ బాబు , వేణుగోపాల్ డిపిఎం భవాని , ఎంఈఓ తిరుపతి ,ఏపిఎం శ్రీనివాస్, సీసీలు, ఉల్లాస్ సిఆర్పిలు, గ్రామ సంఘం ప్రతినిధులు వివోఏలు పాల్గొన్నారు.


## తెలంగాణ ప్రభుత్వానికి కాంట్రాక్టర్లు, బిల్డర్లు అల్టిమేటం జారీ





హైదరాబాద్ బ్యూరో చీఫ్, నవంబర్ 7( విజన్ ఆంధ్ర ): పెండింగ్‌లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలని, లేదంటే డిసెంబర్ 1 నుండి అన్ని పనులు నిలిపివేస్తామని హెచ్చరిక. తెలంగాణ ప్రభుత్వం గత రెండేళ్లుగా కాంట్రాక్టర్లకు రూ.18 వేల కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉందన్న బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా(బీఐఏ) కాంట్రాక్టర్లు, బిల్డర్లు తమ ఆస్తులను తాకట్టు పెట్టి, అధిక వడ్డీకి రుణాలు తెచ్చి నిర్మాణ పనులు చేస్తున్నారని, వారిని ఈ ప్రభుత్వం రోడ్డున పడేస్తుందని అసహనం వ్యక్తం చేసిన బిల్డర్స్ అసోసియేషన్ సభ్యులు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ బిల్లులు చెల్లించకపోతే, డిసెంబర్ 1వ తేదీ నుండి అన్ని ప్రభుత్వ శాఖల్లో జరుగుతున్న నిర్మాణ పనులను ఆపేస్తామని హెచ్చరించిన బీఐఏ..

## పంచాయతీరాజ్ అధికారులతో సమీక్ష సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ హైమావతి



ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో నవంబర్ 8: శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో జిల్లా పంచాయతీ రాజ్ శాఖ ఇంజనీరింగ్ చేపడుతున్న కార్యకలాపాలపై పంచాయతీ రాజ్ ఇంజనీర్ శాఖ ఈఈ, డిఈ, ఏఈ అందరితో జిల్లా కలెక్టర్ కె హైమావతి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్మాట్లాడుతూ... జిల్లాలో పంచాయతీ రాజ్ ఇంజనీర్ శాఖ వారి ఆధ్వర్యంలో చేపడుతున్న ఏంజీఎన్ఆర్ఈజీఎస్ కింద మండలాల వారిగా అంగన్వాడి భవనాలు, గ్రామపంచాయతీ భవనాలు, ఎస్డిఎఫ్ మరియు పిఎంజిఎస్ వై కింద చేపడుతున్న వైకుంఠదమలు, సి సి రోడ్డులు, పి ఎచ్ సి, సబ్ సెంటర్, మహిళ సమాఖ్య భవనాలు, మినీ ఫంక్షన్ హాల్, డ్రైనేజీ ఇతర నిర్మాణాలు, 15 వ ఆర్థిక కమిషన్ గ్రాంట్ కింద పిఎచ్ సి, సబ్ సెంటర్ నిర్మాణాల మరియు మేజర్ మైనర్ రిపేర్ల పనులు యుద్ధ ప్రాతిపదకన పూర్తి చెయ్యాలని అధికారులను ఆదేశించారు. మాస్టర్ జెనరేట్ చేసి ఫిబ్రవరి లోపు అన్ని నిర్మాణం లో గల భవన నిర్మాణాలు పూర్తి చెయ్యాలి. ఆయా భవనాలకు స్థలం కొరత గల మండలాల్లో స్థల అన్వేషణ కొరకు ఆయా మండల తహసిల్దార్లను సంప్రదించాలని తెలిపారు. ఆయా స్థాయిలో పనులు పూర్తి కాగానే ఎఫ్ టి ఓ జెనరేట్ చెయ్యాలని తెలిపారు. కాంట్రాక్టర్ లు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ఎక్కువ కాలం ఉండే విదంగా నిర్మించేలా పర్యవేక్షణ, చేసి సూచనలు చెయ్యాలని ఆదేశించారు. ఈ సమావేశం లో ఈఈ శ్రీనివాస్, డిఈచిరంజీవులు, డిఅర్డిఓ జయదేవ్ ఆర్య, డి డబ్ల్యు ఓ శారద తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ సమైక్యతకు స్ఫూర్తి వందేమాతర గేయం

ఖమ్మం నవంబర్ 7 (విజన్ ఆంధ్ర): భారతీయ సమైక్యతకు , జాతీయ స్ఫూర్తి కి , స్వాతంత్ర్యపోరాటయోధులకు దీపదారిగా బంకించంద్ర చటర్జీ రాసిన భారత్ జాతీయ గేయం వందేమాతరం శుక్రవారం నాటికి 150. సంవత్సరాలు పూర్తి చేసుకోవడం భారతీయులందరికీ చారిత్రక ప్రేరణగా నిలిచినదని ఎస్.ఆర్.బి.జి.ఎన్.ఆర్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఏ.ఎల్.ఎన్ . శాస్త్రి అన్నారు. కళాశాల ఎన్.సి.సి.క్యాడెట్స్, ఎన్.ఎస్.ఎస్ వాలింటర్లు నిర్వహించిన వందేమాతరం-స్ఫూర్తిశిఖరం ప్రత్యేక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వందేమాతర గేయాన్ని చటర్జీ 1875 నవంబర్ 7న రాశారని, ఇదొక చారిత్రక సందర్భంగ నిలిచిందన్నారు. ఆనంద్ మఠ్ నవల నుంచి ఈ గేయాన్ని స్వీకరించారని తెలిపారు. కార్యక్రమంలో ఎన్.సి.సి ఆఫీసర్ డా.ఓంకార్, ఎన్.ఎస్.ఎస్.ఆఫీసర్ డా.ఎం.పిచ్చయ్య, అధ్యాపకులు డా.లక్ష్మణరావు డా.డి.శ్రీనివాస్, డా.వేణుమాధవ్,అజిత్,వీరన్న తదితరులు పాల్గొన్నారు

## పొన్నం సారయ్య ముదిరాజ్ చిత్రపటానికి ఘన నివాళులు

### పులి దేవేందర్ ముదిరాజ్ మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు

### అచ్చునూరి కిషన్ ముదిరాజ్ మెపా ములుగు జిల్లా అధ్యక్షుడు



ములుగు నవంబర్ 07 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): ఇటీవల మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు ముదిరాజ్ కు పితృవియోగం కలుగగా వారి స్వగ్రామమైన రాజపల్లె లోని వారి నివాసానికి శుక్రవారం వెళ్లి పొన్నం సారయ్య ముదిరాజ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి వారి కుమారులైన పొన్నం రాజు కృష్ణ ముదిరాజ్‌ల కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా మెపా రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ కష్టం వచ్చిన కుటుంబాలకు మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ) ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, రాజు, కృష్ణ కుటుంబానికి భరోసా నిచ్చారు.

మెపా ములుగు జిల్లా అధ్యక్షుడు అచ్చునూరి కిషన్ ముదిరాజ్ మాట్లాడుతూ.....

పొన్నం సారయ్య ముదిరాజ్ మృతి చాలా బాధాకరం, సారయ్య ఎక్కడ ఉన్న అతని ఆత్మ శాంతిచాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతుడిని కోరుకుంటూ, ఆపదలో ఉన్న ముదిరాజ్ కుటుంబాలకు మెపా అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెపా ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు భూమ నరేష్ , చొప్పరి రాజేందర్ ముదిరాజ్ లు పాల్గొన్నారు.

## అందర్నీ ఏకం చేయడంలో ముఖ్యపాత్ర వహించింది వందేమాతరం జిల్లా కలెక్టర్



ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో నవంబర్ 8: భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో దేశంలోని అన్ని వర్గాలు, అన్ని ప్రాంతాల ప్రజలను ఏకం చేయడంలో ముఖ్య పాత్ర పోషించింది వందేమాతరం గీతం అని జిల్లా కలెక్టర్ కె.హైమావతి అన్నారు. ప్రభుత్వ పిలుపు మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో వందేమాతర గీతం సామూహిక ఆలాపన కార్యక్రమాన్ని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బ్రిటిష్ వారు భారతదేశంలోని ప్రజలను కులాలు, మతాలు, ప్రాంతాలవారీగా విభజించి పాలిస్తున్న సమయంలో 150 సంవత్సరాల క్రితం దేశంలోని కవులందరూ ప్రజలను ఏకం చేసే అనేక ప్రయత్నాలను చేశారు. దానిలో భాగంగా బంకించంద్ర చటర్జీ బెంగాలీలో ఆనందమట్ గ్రంథంలో వందేమాతరం గీతాన్ని రచించడం జరిగిందని అన్నారు. మనము భూమిని మాతతో పోలుస్తాము కాబట్టి భారత్ దేశాన్ని కూడా మాతగా భావిస్తూ వందేమాతరం గీతాన్ని దేశ ప్రజలను ఐక్యం చేయడానికి రచించారని అన్నారు. వందేమాతర గీతం ఆనాడు స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులందరినీ ఏకం చేసి ఉత్తరం నుంచి దక్షిణం వరకు, తూర్పు ఉండి పశ్చిమ వరకు దేశాన్ని సమైక్యం చేయడానికి ఎంత దూరం పడిందని, బెంగాల్ విభజన సమయంలో జరిగిన వందేమాతరం ఉద్యమంతో పాటు స్వాతంత్ర ఉద్యమంలోని క్విట్ ఇండియా, దండి యాత్ర తదితర అన్ని ఉద్యమాలలో ఒక ముఖ్య నినాదం గా వందేమాతరం నిలిచిందని అన్నారు. మతాలు, భాషలు, ప్రాంతాలు వేరైనా మనమందరం భారతీయులం అనే భావాన్ని మనందరిలో కలుగజేస్తూ స్ఫూర్తి నింపిన వందేమాతరం గీత ఔన్నత్యాన్ని, దేశ గౌరవాన్ని కాపాడుతూ దాన్ని రచించిన బంకించంద్ర చటర్జీనీ స్మరిస్తూ భవిష్యత్తు తరాలు వందేమాతరం గీతం గొప్ప తనాన్ని ఎప్పటికీ స్మరించేలా అందరం కృషి చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్, జిల్లా రెవెన్యూ అధికారి నాగరాజమ్మ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ మరియు వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఒకరి తర్వాత మరొకరు కనుమరుగుతున్న సమాజంలో ఒక ఆశాజీవులు

ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో నవంబర్ 8: పుట్టిన వాడు గిట్టక తప్పదు అన్న చందంగా భూమ్మీద జన్మించిన ప్రతి వ్యక్తి ఒక్కొక్కరుగా మనకు శాశ్వత వీడ్కోలు పలుకుతూ ఒక తరం కనుమరుగవుతోంది. అన్నం తినేముందు ఇతరుల ఆకలిని గుర్తించిన తరం. ఇరుకు ఇళ్లల్లో గొప్ప ప్రేమతో బ్రతికిన తరం. బాధ్యతల్ని ఎరిగిన తరం. 'నేను' అనకుండా 'మనం' అంటూ బతికిన తరం. డిగ్రీలు లేకున్నా, జీవితాన్ని చదివిన తరం. గడియారం లేకున్నా, సమయాన్ని సద్వినియోగం చేసుకున్న తరం. ఇంటర్నెట్ చూడకుండా జ్ఞానాన్ని నింపుకున్న తరం. కాలిక్యులేటర్ లేకున్నా లెక్కలు చేయగలిగిన తరం. మొబైల్ ఫోన్ లు లేకున్నా స్నేహ సంభాషణలకు లోటు లేని తరం. TVలు లేకున్నా వినోదంగా కాలం గడిపిన తరం. GPS లు లేకున్నా గమ్యం ఖచ్చితంగా చేరగలిగిన తరం. సాంకేతికత లేకున్నా సుఖసంతోషాలతో బతికిన తరం. ACలు, కూలర్లు లేకున్నాఆరుబయట హాయిగా నిద్రించిన తరం. మినరల్ వాటర్ కు బదులు చెరువు/బావి నీళ్లు తాగి ఆరోగ్యంగా బతికిన తరం. పిజ్జాలు, బర్గర్లు కాకుండా పీచు మిఠాయిలు, పేలాలు తిని ఆనందంగా బ్రతికిన తరం. రాత్రిళ్ళు ఇంటి అరుగులపై హాయిగా కబుర్లు చెప్పుకుంటూ ఆనందంగా బ్రతికిన తరం. ఆరో ఏడు వచ్చే వరకు పిల్లల బాల్యాన్ని ఆటపాటలతో నింపిన తరం. ఆ తర్వాత పైసా ఫీజు లేని సర్కారు బడుల్లో తెలుగు మీడియంలో పిల్లలను చదివించి - అటు తెలుగు లోనూ, ఇటు ఇంగ్లీష్ లోనూ పండితులు అయ్యేలా పిల్లలను తీర్చిదిద్దిన తరం. కిలోమీటర్ల దూరాన్ని సైతం అవలీలగా నడవగలిగిన తరం. క్రమశిక్షణ తప్పిన పిల్లవాడికి స్కూల్ లో టీచర్ నాలుగు దెబ్బలు వడ్డిస్తే - వాడికి మరో పది దెబ్బలు ఇంట్లో వడ్డించిన తరం. వీధి నాటకాలను, తోలు బొమ్మలాటలను, బుర్రకథలను ఆస్వాదించిన తరం. సెన్సార్ అవసరం లేనిసందేశాత్మకనలుపు-తెలుపుసినిమాలుచూసినతరం. ఇంటిముంగిటిని ముగ్గులతోఅలంకరించిన తరం. పనిమనుషులతో, యోగాలతో, జిమ్ లతో పని లేకుండా, బండెడు చాకిరీ చేసుకుంటూ, చెమటను చిందించి వందేళ్లు బతికిన తరం. బంధాలకు, బంధుత్వాలకు విలువనిచ్చిన తరం. ఆస్తులకన్నా,ఆప్యాయతలకు, అనుబంధాలకు ప్రాముఖ్యతనిచ్చిన తరం. ఉమ్మడికుటుంబాలుగా ఆనందంగా జీవించిన తరం. భేదాభిప్రాయాలున్నా అందర్నీ కలుపుకుని వెళ్ళగలిగిన తరం. వ్యాపారంలో కల్తీకి చోటివ్వని తరం. ఇతరుల మేలు కోరుకున్న తరం. నీతి నిజాయితీలతో మోసాలు చెయ్యకుండా బతికిన తరం. రాళ్లు తిన్నా అరిగించుకోగలిగిన తరం. కార్పొరేట్ హాస్పిటల్స్ లేకున్నా ఆరోగ్యంగా జీవించిన తరం. హార్ట్ ఎటాక్, క్యాన్సర్ ల గురించి తెలియని తరం. బీపీలు, షుగర్ లను దరిచేరనీయని తరం. లాంతర్లతో జీవితంలో వెలుగులు నింపుకున్న తరం. కష్టాల్ని ధైర్యంగా ఎదుర్కొన్న తరం. ఎంత ఉన్నా ఇంకా ఇంకా కావాలనే దురాశ లేకుండా ఆనందంగా జీవించిన తరం. ఆడంబరాలకు దూరంగా ఉన్న తరం. పోస్ట్ కార్డులపై సంభాషణలు జరిపిన తరం. త్యాగాలతో పిల్లల భవిష్యత్ కు పునాదులు వేసిన తరం. కులమతాలకు అతీతంగా సోదరభావంతో బతికిన తరం. అలాంటి తరంలోని అపురూపమైన వ్యక్తులు నేడు ఒక్కొక్కరుగా మనల్నివిడిచివెళ్లిపోతున్నారు. వారిని కోల్పోతుంటే సర్వం కోల్పోతున్నట్టుగా అనిపిస్తుంది. వెళ్లిపోతున్న ఆ తరం వాళ్ల నుండి ఈ తరం ఏమీ నేర్చుకోకపోతే - భవిష్యత్తు అంధకారమే!

## సామూహిక వందేమాతరం గీతాలాపనలో పాల్గొన్న ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డా. శ్రీజ



ఖమ్మం బ్యూరో నవంబర్-07( ( విజన్ ఆంధ్ర ): శుక్రవారం వందేమాతరం గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సామూహిక వందేమాతరం గీతాలాపన కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డా. పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ,లి స్వాతంత్ర ఉద్యమంలో కోట్ల మంది భారతీయులకు స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయానికి నేటీతో 150 ఏళ్లు పూర్తయ్యాయని తెలిపారు. వందేమాతరం గేయంలోని ప్రతి పదం దేశభక్తి భావనతో నిండి, భారతదేశం ఒకటే అని గర్వంగా చెబుతుందని అన్నారు. ఈ గీతం మన దేశ ఐక్యత, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని, ప్రతి ఒక్కరూ ఈ భావనను మనసులో నిలుపుకోవాలని తెలిపారు. వందేమాతరం గేయం ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని పెంపొందిస్తుందని, దేశ చరిత్రలో ఈ గేయం విశేష ప్రాధాన్యత కలిగి ఉందని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలో సామూహికంగా వందేమాతరం గేయాన్ని ఆలపిస్తున్నట్లు ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో సత్తా చాటిన పాండవుల గమన్ సత్య



ఖమ్మం బ్యూరో, నవంబర్ 7 ( విజన్ ఆంధ్ర ): ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి, రాష్ట్ర స్థాయి అండర్ 14 ఫుట్ బాల్ జట్టుకు భద్రాచలం కు చెందిన స్వర్గీయ పాండవుల పెరుమాళ్ళు మాస్టర్ మనవడు పాండవుల గమన్ సత్య ఎంపిక కాబడి, వికారాబాద్ లో జరిగిన SGF రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలో ఉమ్మడి ఖమ్మం జిల్లా తరుపున పాల్గొని విశేష ప్రతిభ కనబరిచి విజయం సాధించి, తృతీయ స్థానంలో నిలిచిన గమన్ సత్య భద్రాచల వాసులకు సుపరిచితులయిన పాండవుల పెరు మాళ్ళు మాస్టర్ మనవడు.. పాండవుల మాధవరావు, విజయలక్ష్మి దంపతుల కుమారుడు. ఈ క్రీడా పోటీల్లో జిల్లాలోని 400 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ ఎంపిక శిబిరంలో క్రీడాకారుడు గమన్ సత్య అత్యున్నత ప్రతిభ ప్రదర్శించి ఎంపిక కావడం విశేషం. 400 మంది క్రీడాకారులలో 18 మందిని ఫైనల్ జట్టుకు ఎంపిక చేశారు. ఈ 18 మంది జాబితాలో భద్రాచల ప్రాంతవాసులైన ఇద్దరిలో ఒకడు పాండవుల గమన్ ఎంపికవ్వడం విశేషం.

## ట్రైబల్ యూనివర్సిటీలో ఘనంగా వందేమాతరం గేయాలాపన



ములుగు నవంబర్ 07 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): సమ్మక్క సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ములుగు నందు వందేమాతరం గేయ రచన 150 సంవత్సరాల పూర్తి సందర్భంగా విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఘనంగా వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, బోధనేతలు, బోధేతర సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, సామూహికంగా వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ, 1875 నవంబర్ 7వ తేదీన బంకిమ్ చంద్ర చటర్జీ రచించిన వందేమాతరం గేయం భారత స్వాతంత్ర్య ఉద్యమంలో దేశ ప్రజలందరినీ ఏకం చేయడమే కాకుండా, వారి హృదయాలలో దేశభక్తి జ్యోతిని రగిలించిందని పేర్కొన్నారు. ఈ గీతం ప్రేరణతో అనేకమంది నాయకులు స్వాతంత్ర్య సమరంలో చురుకుగా పాల్గొన్నారని వారు గుర్తుచేశారు. ఇంకా నేటికీ ఈ గీతం విద్యార్థులలో దేశభక్తి, జాతీయ చైతన్యాన్ని పెంపొందించడంలో కీలక భూమిక పోషిస్తోందని అధ్యాపకులు అన్నారు. అనంతరం, దేశ ప్రధానమంత్రి ఈ సందర్భంగా దేశ ప్రజలను ఉద్దేశించి చేసిన ప్రసంగాన్ని విశ్వవిద్యాలయ విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది టీవీ ద్వారా వీక్షించారు.

## శ్రీ చైతన్య స్కూల్‌లో సామూహిక జాతీయ గీతాలాపన




ఖమ్మం ఆర్.సి నవంబర్ 7(విజన్ ఆంధ్ర): శ్రీ చైతన్య స్కూల్, మామిల్ల గూడెం బ్రాంచ్‌లో జాతీయ గీతం వందేమాతరానికి 150 సంవత్స రాలు పూర్తయిన సందర్భంగా వందే మాతరం జాతీయ గేయాన్ని సామూహికంగా ఆలపించే కార్యక్ర మాన్ని ఘనంగా నిర్వహించారు. భారత స్వాతంత్ర్య సమర యోధులలో దేశభక్తిని నింపిన వందే మాతరం గీత ప్రాముఖ్యతను తెలియజేస్తూ విద్యార్థులు దేశభక్తి గీతాలు, ప్రసంగాలతో కార్యక్రమాన్ని అలరించారు. బంకిమ్ చంద్ర చటర్జీ రచించిన వందే మాతరం పాట చారిత్రక ప్రాముఖ్యతను ఉపాధ్యాయులు వివరించగా, విద్యార్థులు దేశభక్తి, ఐక్యత, త్యాగం వంటి విలువలను ఆచరించాలనే సందేశం అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ , డైరెక్టర్ శ్రీ విద్య , ఏజీఎం చేతన్ , ప్రిన్సిపాల్ నీరజ , హై స్కూల్ డీన్ ఉమా,అకాడమిక్ కోఆర్డినేటర్ కృష్ణారావు,ప్రైమరీ ఇన్‌చార్జ్ రేణుక , ప్రీ-ప్రైమరీ ఇన్‌చార్జ్ గీత, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# తొలి తెలంగాణ ఉద్యమ నిర్మాత-అనంతులమదన్మోహన్

## ఉద్యమకారులను పట్టించుకోని ప్రభుత్వాలు

ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో నవంబర్ 8:తెలంగాణ రాష్ట్రంలో మొట్ట మొదటిసారిగా కొండపాక గ్రామంలో జన్మించినమదన్ మోహన్ ప్రస్తుత సిద్దిపేట జిల్లా , గజ్వేల్నియోజకవర్గములోని మండల కేంద్రమైన కొండపాక గ్రామానికి చెందిన అనంతుల మదన్ మోహన్ 1932 నవంబర్ 16న వరంగల్ లోని మైలారం లో తన అమ్మమ్మ గారింట్లో జన్మించిండు.వీరు మున్నూరు కాపు కులానికి చెందినవారు. మదన్ మోహన్ గారి తండ్రి ఐన చక్రపాణి గారు నిజాం కాలములో కరీంనగర్ జిల్లాలో నాయబ్తహసిల్దార్ గా (డిప్యూటీఎమ్మార్వో) పని చేసేవాడు. కొండపాకలో ప్రాథమిక విద్యా బ్యాసాన్నిపూర్తి చేసిన మదన్ మోహన్ ,హైస్కూల్ , మెట్రిక్యులేషన్ చదువుని వరంగల్ లో మరియు హైదరాబాదులోని నిజాం కాలేజిలో డిగ్రీ చేసి ఉస్మానియాయూనివర్సిటిలో ఎల్.ఎల్.బీ. ని పూర్తీ చేసిండు. 1955 నుండి 1969 ప్రత్యేక తెలంగాణా ఉద్యమం మొదలయ్యేసరికి జనగాం మరియు వరంగల్ లో మరియు హైకోర్ట్ లో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తూ సమకాలీన రాజకీయాలను పరిశీలిస్తూ , అధ్యయనము చేస్తుండే వాడు. 1956 నవంబర్ ఒకటిన హైదారాబాద్ రాష్ట్రాన్ని ఆంధ్ర రాష్ట్రములో కలుపగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడింది. నెహ్రూ గారి మాటల్లో ఒక అమాయక అమ్మాయికి ఒక తుంటరి అబ్బాయికి జరిగిన ఇష్టము లేని పెళ్లి అది. రాష్ట్రము ఏర్పడిన రోజు మొదలు తెలంగాణ ప్రాంతముతో చేసుకున్నా ఒప్పందాలు తుంగలో తొక్కపడి తెలంగాణ ప్రాంతం దోపిడీకి గురవడం మొదలయింది. తెలంగాణ ప్రజలు నిరసన తెలియజేయడం మొదల్పెట్టింౘ్రు. 1968 జూలై 10 న తెలంగాణ రక్షణాలదినంగా పాటించింౘ్రు. ఖమ్మం జిల్లా పాల్వంచ థర్మల్ పవర్ స్టేషనులో ఉద్యోగాల్లో ఎక్కువ మంది ఆంధ్రోల్లనే తీసుకోవడముతోఇల్లందుకు చెందిన కొలిశెట్టి రామదాసు ఈవిషయాలను అందరికీ వెలువరించిండు. దీనికి ఫలితంగా రామదాసుపై అక్రమ కేసులు పెట్టిహింసించింది ప్రభుత్వం. 1969 జనవరి 9 న రవీంద్రనాథ్ అనే విద్యార్థి ఖమ్మములోని గాంధీ చౌక్ వద్ద నిరసన నిరాహార దీక్ష మొదల్పెట్టిండు.జనవరి 13 నఉస్మానియా యూనివర్సిటీ తెలంగాణ విధ్యార్థుల ఐక్య కార్యాచరణ సమితి (జేఏసీ ) ఏర్పడింది. మెడికల్ విద్యార్థి ఐన మల్లిఖార్జున్ (తర్వాత కాలములో పీసీసీ ప్రెసిడెంట్ గా పని చేసిండు.) విద్యార్థి జేఏసీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయిండు. ఉద్యమము ఊపందుకుంది. విధ్యార్థులు ఉద్యోగులుఉద్యమములోకి వచ్చింౘ్రు. తెలంగాణా ప్రజల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం మేధావులు ,యువకులు, సామాజిక కార్యకర్తల కలయికతో బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఫిబ్రవరి 28న తెలంగాణ ప్రజా సమితి (టీపీఎస్) ఏర్పడింది. యువకుడు, విద్యావంతుడు ,మేధావి , న్యాయవాది ఐన అనంతుల మదన్ మోహన్ తెలంగాణా ప్రజా సమితికి వ్యవస్థాపక అధ్యక్షుడైనడు. అప్పటి శాసన సభ్యుడైన టీ.పురుషోత్తమరావు టీపీఎస్ కి మొదట మద్దతిచ్చిండు. మార్చ్ 8 మరియు 9 తేదీలలో హైదరాబాదులోని రెడ్డి హాస్టలులో టీపీఎస్ సమావేశము జరిగింది. ఈ సమావేశానికి శ్రీమతి సదాలక్ష్మి అధ్యక్షత వహించింది. ఏప్రిల్ 11 లోపు తెలంగాణ రాష్ట్రాన్నివ్వాలని కేంద్రాన్ని కోరింది. ఏప్రిల్ 5 న సికింద్రాబాదులో రాష్ట్ర సమైక్యతని కోరుకుంటూనే తెలంగాణకి రక్షణాలు ఇవ్వాలని బహిరంగ సభ నడిపిన కమ్యూనిస్టులకి తెలంగాణ వాదులకి (టీపీఎస్) మధ్య గొడవ జరిగింది. లాఠీచార్జీ జరిగింది. మదన్ మోహన్ మల్లిఖార్జున్ లని పీడీ యాక్ట్ కింద అరెస్ట్ చేసింౘ్రు.తెలంగాణవాదుల అరెస్ట్ లకి నిరసనగా ఏప్రిల్ 11న హైదారాబాద్‌లో సామూహిక సత్యాగ్రహం జరిగింది. ఈసత్యాగ్రహములో పాల్గొన్నందుకు తెలంగాణ శాసన సభ్యులైన అచ్యుత రెడ్డి ,అంజయ్య , మాణిక్ రావు, హాషీము లని కాంగ్రెస్ పార్టీ బహిష్కరించింది. కొండా లక్ష్మన్ బాపూజీ తన మంత్రి పదవికి రాజీనామా చేసి ఉద్యమంలో దూకిండు. తెలంగాణ లొల్లిడిల్లీ కి చేరింది. ఇందిరాగాంధీ మర్రి చెన్నారెడ్డి ,నూకలరాంచంద్రారెడ్డి , కొండా లక్ష్మణ్ బాపూజీ జువ్వాడి చొక్కారావు తదితర ప్రధాన నాయకులతో సమావేశం ఏర్పాటు చేసింది.అరెస్ట్ ఐన తెలంగాణవాదులు ఇప్పటికీ జైలులోనే ఉన్నారు. ఇందిరా గాంధీ కాంగ్రెస్ నాయకులతో చర్చించి 1969 ఏప్రిల్ 12 న అష్టసూత్ర పథకం ప్రకటించింది. ఇది తెలంగాణవాదులని సంతృప్తిపరుచలేదు. ఈ చర్చలలో పాల్గొన్న నాయకులు తమ అసంతృప్తినితెలియజేసింౘ్రు. తెలంగాణలో నిరసనలు కొనసాగినయి. ఇందిరాగాంధి తెలంగాణ ప్రజా



ఎ. మదన్ మోహన్

సమితి (టీపీఎస్ ) నాయకులతో చర్చలకి ఆహ్వానించింది. వాళ్ళు చర్చలకు ఇష్టపడలేదు. తిరస్కరించింౘ్రు. గత ఏడాది 1968 ఏప్రిల్ 26న చెన్నారెడ్డి శాసన సభ సభ్యుడిగా ఎన్నిక చెల్లదని ,ఆరేండ్ల పాటుఈఎన్నికలలో పాల్గొనరాదని హైకోర్ట్ తీర్పు ఇచ్చింది. ఇప్పటికి ఉద్యమానికి దూరంగా ఉన్న మర్రి చెన్నారెడ్డి ఏప్రిల్ 21 న ప్రత్యేక తెలంగాణని సమర్థిస్తూ ప్రకటన చేసిండు. తెలంగాణ ప్రజా సమితి ఉద్యమ సంస్థ గా , ఉద్యమ దిక్సూచిగా పేరు పొందింది. మదన్ మోహన్ అధ్యక్షుడుగా ఉద్యమం సమర్థవంతంగా నడుస్తుంది. చెన్నారెడ్డి ఉద్యమపగ్గాలందుకోవాలనే ఒక వర్గం భావించింది. ఉద్యమం భవిష్యత్తులో మరింత ఉధృతమయ్యే పరిస్థితి ఉంది కాబట్టి భవిష్యత్తులో ప్రధాని ఇందిరాగాంధి ఇతర కేంద్ర మంత్రులతో మాట్లాడే స్థాయి మదన్ మోహన్ కి లేదని కొంత మంది ప్రచారం మొదలుపెట్టింౘ్రు. రెడ్డి సామాజిక వర్గ నాయకుడే ఉద్యమాన్నిసమర్థవంతంగా నడుపగలడని ప్రచారం చేసింౘ్రు. ఐనా గాని చెన్నారెడ్డికి నాయకత్వం అప్పచెప్పాల్సిన అవసరమేమి లేదని , మదన్ మోహన్ సమర్థుడు, విధ్యాధికుడు, న్యాయవాది అందరితో నిష్పక్షపాతంగా మెదులుకుంటాడని కమిటీ సభ్యులు వాదించింౘ్రు. కానీ చెన్నారెడ్డి అనుచరులు చెన్నారెడ్డినివ్యతిరేకించేవారి నోరు మూయించి అనుకూల వాతావరణము కల్పించింౘ్రు. మొత్తానికి కుట్ర ఫలితంగా మదన్ మోహన్ టీపీఎస్ పగ్గాలు వదులుకున్నడు. 1969 మే 22 న చెన్నారెడ్డి తెలంగాణ ప్రజా సమితి (టీపీఎస్) అధ్యక్షుడైండు.అప్పటి వరకు తెలంగాణవాదానికి దూరంగా ఉన్న మొదటి నుండి విశాలాంధ్ర వ్యతిరేకి అయిన చెన్నారెడ్డి మామ కే.వీ. రంగారెడ్డి కూడా ప్రత్యేక తెలంగాణ వాదానికి మద్దతు ఇస్తున్నట్లు ప్రకటన చేసిండు. ఉద్యమం తీవ్రమైంది. చెన్నారెడ్డి నాయకత్వంలో అన్ని జిల్లాల్లోకి పాకింది. 1969 మే 25 న నాగర్ కర్నూల్ లో ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి తెలంగాణ వాదులని రెచ్చకొట్టే తీరు మాట్లాడిన మాటలకు నిరసన తెలిపినందుకు జరిగిన కాల్పుల్లో ముగ్గురు చనిపోయింౘ్రు. ఉద్యోగులు నిరసనలకు దిగింౘ్రు. ఎన్. జీ.వోస్ నాయకుడు ఆమోస్ ని ఉద్యోగం నుండి డిస్మిస్ చేసింది ప్రభుత్వం. తెలంగాణ అంతటా ఎక్కడి కక్కడ నిరసనలు కాల్పులు. తెలంగాణ మొత్తం అగ్నిగుండం అయ్యింది. దాదాపు వివిధ సంఘటనల్లో కలిపి 369 మంది కాల్పులకి గురై చనిపోయింౘ్రు .అనేక సంఘటనలు , కేంద్ర ప్రభుత్వముతో చర్చలు, సమాహారాల తర్వాత పరిస్థితిని అదుపులో ఉంచేందుకు ఉద్యమాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు వెంటనే విధ్యార్థులుతరగతులకుహాజరు కావాలని తెలంగాణ ప్రజా సమితి తరపున చెన్నారెడ్డి విద్యార్థి నాయకుల తరపున మల్లిఖార్జున్ ప్రకటన చేసింౘ్రు. 1970 లో సిద్దిపేట ఎమ్మెల్యే బీవీ రాజు రాజ్యసభ సభ్యుడిగాఎన్నికవడముతో సిద్దిపేట మరియు ఖైరతాబాద్శాసనసభ్యుడుగురుమూర్తిచనిపోవడముతో ఖైరతాబాద్ స్థానాలు ఖాళీ అయినయి. తెలంగాణ ప్రజా సమితి సంస్థ తరపున ఇండిపెండెంట్ గా తెలంగాణ వాదముతో సిద్దిపేట నుండి మదన్ మోహన్ 20 వేల మెజారిటీతో మరియు ఖైరతాబాద్ నుండి నాగం కృష్ణారావు 15 వేల మెజారిటీతో గెలిచింౘ్రు. ఈ గెలుపు టీపీఎస్ కి ప్రత్యేక తెలంగాణ కోసము రాజకీయంగా చట్ట సభల్లో సీట్లు సాదించి ప్రత్యేక రాష్ట్రం సాదించ గలమనే నమ్మకము కలిగించింది. 1971 లోక్ సభ మధ్యంతర ఎన్నికలని దృష్టిలో పెట్టుకుని చెన్నారెడ్డి తెలంగాణ ప్రజా సమితిని రాజకీయ పార్టీగామార్చిండు.ఆరెండ్లవరకితనపైనిషేధంఉండడముతో , ఎలాంటి పదవులు రావు కాబట్టి చెన్నారెడ్డి ఎలాగైనా పట్టుదలతో ఉద్యమాన్ని ముందుకుతీసుకెళ్లాలనుకున్నాడు. 1971 లోక్ సభ మధ్యంతర ఎన్నికలలో తెలంగాణ ప్రజా సమితి 11 లోక్ సభ స్థానాలకు గాను 10 గెల్చుకుంది. తొమ్మిది నెలలల్లో కాంగ్రెస్‌లో టీపీఎస్ విలీనమయింది. చెన్నారెడ్డికి అవకాశము లేకపోవడముతో బ్రహ్మానందరెడ్డిని దించేసి పీవీ నర్సింగారావుని ముఖ్యమంత్రిని చేసింౘ్రు.

మదన్ మోహన్ 1971 నుండి 1985 పద్నాలుగేళ్లు వరుసగా సిద్దిపేట నుండి గెలుస్తూ ఆరోగ్య శాఖ , మైన్స్ అండ్ జియాలజీ , న్యాయ శాఖ, వాణిజ్యా శాఖ,సాంకేతిక విద్యా శాఖ మరియు రెవెన్యూ మంత్రిత్వ శాఖలని పీ.వీ. నరసింహా రావు, చెన్నా రెడ్డి , భవనంవెంకట్రామ్ ,టీ. అంజయ్యమరియుకోట్లవిజయభాస్కర్ రెడ్డీల కాలములో నిర్వహించిండు. ఆయన ఉన్నత సాంకేతిక విద్యా శాఖ మంత్రిగా ఉన్న కాలములో జే ఎన్ టీ యూ (Javaharlal Nehru Technical University) హైదరాబాద్లో స్థాపించబడింది.వ్యక్తిగతంగా వేలాది మందికి ఉద్యోగాలు ఇప్పించిండు. ఆయన ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్న కాలములోనే ప్రైమరీ హెల్త్ సెంటరులు (PHC) లు ఏర్పడినయి. ఆ తర్వాత రెవెన్యూ మినిస్టర్ గా కొద్ది కాలం పని చేసిండు. దాదాపు పది నుండి పన్నెండు వేల మందిని ఆయన వివిధ శాఖల్లో ఉద్యోగస్తులుగా నియమించినట్లు సిద్ధిపేట ప్రాంత వాసులు చెప్పుకుంటారు.అతను సిగరెట్ డబ్బాలపై రాసిస్తే అనేక మంది ఉద్యోగాల్లో చేరిపోయింౘ్రు అని ఒక మాట గా ఈ ప్రాంతములో ఒక నానుడి. సిద్ధిపేట ప్రాంతములో 220 పవర్ హౌస్ సబ్ స్టేషన్ని ,టీవీ రిలే స్టేషన్ ని , నెహ్రూ యువ కేంద్రాలని , మిల్క్ చిల్లీ సెంటర్‌ని , ఇందిరా మహిళా డిగ్రీ కాలేజి ఏర్పాటు లాంటి పనులు ఈ ప్రాంతీయులు ఇప్పటికి గుర్తు చేసుకుంటారు. కొండాపూర్ లో పీ హెచ్ సీ కి తన తండ్రి స్మారకంగా రెండెకరాల భూమిని ఇచ్చిండు.కాని కనీసం శిలాఫలకముపై కూడా ఆ ప్రస్తావనలేదు.విజయభాస్కర్ రెడ్డి వద్ద మంత్రి వర్గములో ఆరోగ్యా శాఖ మంత్రిగా పని చేసినప్పుడు మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ఆయన వద్ద డిప్యూటి మంత్రిగా పని చేసింౘ్రు.

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి శ్రీ కలవకుంట్ల చంద్రశేఖర్రావు రాజకీయాల్లోకి తీసుకొచ్చింది , కేసీఆర్ రాజకీయ గురువు మదన్ మోహన్ మదన్ మోహన్ రగిలించిన జ్వాలనే గురువు చూపిన తొవ్వే తర్వాత కాలంలో కేసీఆర్ కి మార్గం అయింది. 1982 లో మాజీ ముఖ్య మంత్రి ఎన్టీఆర్ నాయకత్వములో తెలుగు దేశం పార్టీ స్థాపించబడిన సందర్భములో ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తన రాజకీయ జీవితములో మొదటిసారి టీడీపీ తరపున తన రాజకీయ గురువైన మదన్ మోహన్ పై పోటీ చేసి కేవలము 730 ఓట్ల తేడాతో ఓడిపోయిండు.ఈ ఎన్నికలలోనే ఇందిరా గాంధి సిద్ధిపేట సభలో మదన్ మోహన్ నాకు స్వయానా కొడుకు లాంటి వాడని చెప్పింది. 1983 ఆంధ్రప్రదేశ్ లోటీడీపీఎన్టీఆర్సారథ్యములో అధికారములోకి వచ్చిన సందర్భములో కాంగ్రెస్ పార్టీ తరపున మదన్ మోహన్ గారు శాసన సభలో ప్రతిపక్ష నాయకుడిగా , వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు ఉప నాయకుడిగా పని చేసింౘ్రు. 1984 లో జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో హన్మకొండ నుండి పోటీ చేస్తానని కోరినప్పటికీ అధిష్టానముటికెటివ్వ లేదు.1985 లో తెలుగు దేశం పార్టీలో నాదెండ్ల భాస్కర్ రావు సంక్షోభం జరిగి తిరిగి మధ్యంతర ఎన్నికలు రావడముతో ఆయన శిష్యుడైనప్రస్తుత తెలంగాణా ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి చేతిలోనే ఓడిపోయిండు. ఆ తర్వాత 1989 మరియు 1994లలోఓడిపోయినప్పటికి 1989 లో కాంగ్రెస్ అధికారములోకి రావడముతో 1990 లో APIDC (Andhra Pradesh Industrial Development Corporation- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి సంస్థ ) చైర్మన్ గా పని చేసిండు.1989లో పీసీసీ (Pradesh Congress Committee) జనరల్ సెక్రెటరీగా ఏఐసీసీ ( All India Congress Committee ) లైఫ్ మెంబర్‌గా (శాశ్వత ఆహ్వానితుడిగా) నియామకం అయిండు. 1994 లో చివరిసారిగా శాసన సభ కి చివరిసారిగా పోటి చేసిండు. 1998 లో కాంగ్రెస్ పార్టీ మహారాష్ట్ర స్టేట్ ఇంచార్జి గా చేసిండు. కేసీఆర్ , నంది యెల్లయ్య , దామోదరరజనర్సింహా ,ఎమ్మెల్సీ ఫారూక్ హుస్సైన్ తదితరులు మదన్ మోహన్ గారి శిష్యులు రాజకీయ రంగములో. మరో విషయం, మదన్ మోహన్ అక్క ఐన శీలోత్రి దేవి కుమారులే , మేనల్లుడులే వరంగల్ మాజీ ఎమ్మెల్యే లు దాస్యం ప్రణయ్ భాస్కర్ అతని తమ్ముడు వినయ్ భాస్కర్ లు. 1996 లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాశన సభలో తెలంగాణ కి జరుగుతున్నా అన్యాయాలని ప్రశ్నిస్తూ ప్రణయ్ భాస్కర్ మాట్లాడినందుకు అప్పటి స్పీకర్ యనమాల రామకృష్ణుడు శాసన సభలో వెనుకబడిన ప్రాంతం అనే పదం మాత్రమే వాడాలని తెలంగాణ అనే పదం ఉచ్చరించుటకు వీలు లేదని రూలింగ్ ఇవ్వడముతో నిరసనగా అప్పటికప్పుడే ప్రణయ్ భాస్కర్ తన శాసన సభ సభ్యత్వానికి రాజీనామా చేసిండు. ఐతే దురదృష్టవశాత్తు ఆ తర్వాత కొద్ది రోజులకే గుండె పోటుతో మరణించిండు. తను బ్రతికే ఉంటే తన మేనమామ నడిపిన ప్రత్యేక తెలంగాణ ఉద్యమ పోరాటాన్ని తిరిగి మొదలు పెట్టేవాడేమో. ఐతే తన మామ , అన్న ఆశయాల కోసము దాస్యము వినయ్ భాస్కర్ 2004లో తన మామ మదన్ మోహన్ స్పూర్తితో కాళోజీ ,ప్రణయ్ భాస్కర్‌ల ఫోటోలతో ప్రత్యేక తెలంగాణ అజెండాగా స్వతంత్రంగా పోటీ చేసి ఓడిపోయిండు.తిరిగి 2009లో టీఆర్ఎస్ నుండి 2009, 2014,2018 లో ప్రస్తుతం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యేగా గెలిచిండు. . మదన్ మోహన్ గారి సోదరుడు అనంతల శ్యాం మోహన్ ప్రస్తుతం తెలంగాణా కాంగ్రెస్ పార్టీ ఇంటలెక్చువల్స్ సెల్ చైర్మన్ గా కొనసాగుతుండు. రాజకీయాలలో ఉన్నత విలువలు పాటించిన మదన్ మోహన్ గారు నవంబర్ 1, 2004 న హైదారాబాద్లోమరణించిండు.అతని పార్థివ దేహాన్ని గాంధీ భవన్ లో ప్రజల సందర్శనార్థం ఉంచింౘ్రు. అధికారిక లాంఛనాలతోఅంత్యక్రియలు హైదరాబాద్ లో పంజాగుట్ట లో జరిగాయి. అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్ . రాజశేఖర్ రెడ్డితో సహా కేంద్ర రాష్ట్ర మహామహులు మదన్ మోహన్ అంత్యక్రియలకు హాజరయింౘ్రు. అప్పటి సిద్దిపేట ఎమ్మెల్యే , రాష్ట్ర యువజన సర్వీసుల శాఖా మంత్రి మరియు ప్రస్తుత రాష్ట్ర ఇరిగేషన్ శాఖామాత్యులు హరీష్ రావు గారు దగ్గరుండి అంత్యక్రియలను పర్యవేక్షించిండు. ఆయన చితాభస్మాన్ని అప్పటి ఎంపీ సర్వే సత్యనారాయణ గారు, మదన్ మోహన్ రాజకీయసహచరులు ,శిష్యులు కుటుంబ సభ్యులు సిద్దిపేట కి తీసుకవచ్చింౘ్రు. సిద్దిపేట ప్రాంత ప్రజలు మదన్ మోహన్ గారికి ఘనంగా నివాళులర్పించింౘ్రు. సంతాపసూచకంగా ఒక రోజు బంధ్ పాటించింౘ్రు. హరీష్ రావు గారు అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారితో మాట్లాడి ట్యాంక్ బాండ్ పై మదన్ మోహన్ గారి విగ్రహం ఏర్పాటు అయ్యేలా కృషి చేస్తానని మరియు సిద్దిపేటలో విగ్రహము ఏర్పాటు చేస్తానని చెప్పిండు. అది ఆ పార్టీ అధికారంలో ఉన్న పదేండ్లలో కార్యరూపము తీసుకోలేదు. సిద్దిపేట మున్సిపాలిటీ లో దాదాపు ఒక ముప్పై పైగా విగ్రహాలు ఉంటాయి. మదన్ మోహన్ గారిది లేదు. 2008 లో మదన్ మోహన్ గారి స్వగ్రామమైన కొండపాక లో అప్పటి ముఖ్యమంత్రి యై ఎస్ రాజశేఖర్ రెడ్డి గారు మదన్ మోహన్ గారి విగ్రహాన్ని ఆవిష్కరించిండు. 1969 ప్రత్యేక తెలాంగాణ పోరాటం 369 మంది యువకులు ప్రాణాలు కోల్పోయి మిగిలిన వారు భారత దేశ రాజకీయాలనే శాసించే స్థాయికి ఎదిగేలా పునాదినిచ్చిన ఒక మహోజ్వల పోరాటం. అదొక భవిష్యత్తు కొనసాగింపుకి, ఫలితానికి భూమికనే కానీ అదొక ద్రోహపు లేదా విస్మృత చరిత్ర కాదు. ఆ చరిత్రని నేడు మనము విపులంగా చదువుకోవాలి. లేకుంటే భారత స్వాతంత్ర పోరాటములో ' గద్దర్ ఉద్యమం ' లాగానే మనకి తెలియకుండా పోతుంది. ఈ ప్రభుత్వం ఐనా మదన్ మోహన్ గారి కృషిని గుర్తించి వచ్చే నవంబర్ 16 అతని జయంతిని ఘనంగా జరిపించాలని ఆశిస్తూ ...,

దేవులపల్లి ఎల్లయ్య ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి 98 48 999143

# వందేమాతరం దేశభక్తి స్ఫూర్తికి నిదర్శనం

**జిల్లా ఎస్ పి అశోక్ కుమార్**
**జిల్లా పోలీస్ కార్యాలయంలో**
**"వందేమాతరం" గేయా ఆలాపన**

జగిత్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 7 ( విజన్ ఆంధ్ర ) : అఖండ భారతావనికి స్వాతంత్ర్య కాంక్షను కలిగించిన జాతీయ గేయం వందేమాతరానికి నేటితో 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో వందేమాతరం సామూహిక గేయా ఆలాపన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా ఎస్ పి అశోక్ కుమార్, పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొని వందేమాతర గేయాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఎస్ పి మాట్లాడుతూ "వందేమాతరం" మన జాతీయ స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రేరణగా నిలిచిన



శక్తివంతమైన గేయమని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు ఈ గేయం ద్వారా ప్రజల్లో జాతీయ స్ఫూర్తిని కలిగించారని ,ప్రతి భారతీయుడు ఈ గీతం యొక్క చరిత్రను తెలుసుకొని గౌరవంతో గానం చేయాలి అన్నారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్ బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్ , రిజర్వ్ ఇన్స్పెక్టర్లు సైదులు, వేణు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# ఊపిరి తీసుకునే కొత్త జీవితం లంగ్ ట్రాన్స్‌ప్లాంట్ ద్వారా ఆశాకిరణం

**డాక్టర్.వడ్డేపల్లి.చేతన్ రావు,కన్సల్టెంట్ ట్రాన్స్‌ప్లాంట్ పల్మనాలజిస్ట్,**
**డాక్టర్. మంజునాథ్ బలే, రోబోటిక్ & మినిమల్లీ ఇన్వాసివ్ థొరాసిక్ సర్జన్.**



హన్మకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 7 (విజన్ఆంధ్ర ): మందులతో నియంత్రించలేని తీవ్రమైన ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడుతున్న రోగులకు లంగ్ ట్రాన్స్‌ప్లాంట్ జీవం తిరిగి ఇచ్చే వైద్య పద్ధతి. ఇందులో దెబ్బతిన్న ఊపిరితిత్తులను బ్రెయిన్‌డెడ్ దాతల ఆరోగ్యకరమైన ఊపిరితిత్తులతో మార్చి రోగులు తిరిగి స్వేచ్ఛగా శ్వాసించగలుగుతారు. డాక్టర్ వడ్డేపల్లి,చేతన్ రావుకన్సల్టెంట్ ట్రాన్స్‌ప్లాంట్ పల్మనాలజిస్ట్ యశోద ఆసుపత్రి అన్నారు. శుక్రవారం హనంకొండ బాలసముద్రం యశోద హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ భారతదేశంలో ఈ రంగంలో ఇటీవల సంవత్సరాల్లో గణనీయమైన పురోగతి సాధించబడింది. హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రులు దేశంలోనే ప్రముఖ లంగ్ ట్రాన్స్‌ప్లాంట్ కేంద్రంగా ఎదిగాయి. ఇక్కడ పల్మనరీ ఫైబ్రోసిస్, కఫ్త, బ్రాంకిక్టాసిస్, పోస్ట్-కోవిడ్ లంగ్ డ్యామేజ్ వంటి సంక్లిష్ట వ్యాధులకు విజయవంతమైన ట్రాన్స్‌ప్లాంట్లు నిర్వహించబడ్డాయి. ఇందులో ఒక చారిత్రాత్మక ఘట్టంగా, యశోద ఆసుపత్రులు భారతదేశంలో మొదటిసారిగా పారాక్వాట్ వల్ల జరిగిన ఊపిరితిత్తుల ఫైబ్రోసిస్‌కి విజయవంతమైన లంగ్ ట్రాన్స్‌ప్లాంట్ చేశారు. మరో విశేష ఘట్టంగా, 12 సంవత్సరాల వయస్సు గల బాలుడు పారాక్వాట్ కారణంగా ఊపిరితిత్తుల నష్టం పొందిన తర్వాత ప్రపంచంలోనే అత్యంత పిన్న వయస్కుడిగా విజయవంతంగా లంగ్ ట్రాన్స్‌ప్లాంట్ పొందాడు.ట్రాన్స్‌ప్లాంట్ తర్వాత సంరక్షణ చాలా ముఖ్యం ఇన్ఫెక్షన్ నియంత్రణ, క్రమం తప్పని ఫాలోఅప్‌లు, పునరావాసం మానసిక ప్రోత్సాహం దీర్ఘకాల ఫలితాలకు కీలకం. చాలా మంది రోగులు ఇప్పుడు సాధారణ జీవితానికి తిరిగి వచ్చి విద్య, ఉద్యోగం, కుటుంబ జీవితాన్ని ఆనందంగా కొనసాగిస్తున్నారు.అయితే ఈ అద్భుతాల వెనుక అవయవదానం అత్యంత ముఖ్యమైనది. ఒక్క దాత ఎనిమిది ప్రాణాలను రక్షించగలడు. ప్రతి ఒక్కరూ అవయవదానం చేయాలనే సంకల్పం తీసుకుంటే మరెంతోమందికి జీవనావకాశం లభిస్తుందనీ అన్నారు.ఈ కార్యక్రమం భలే మంజునాథ్ సర్జన యశోద హాస్పిటల్ హైటెక్ సిటీ, హాస్పిటల్ సిబ్బంది సాయి వెంకట మద్దు, విజయ్, పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల తనిఖీ



జగిత్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 7 ( విజన్ ఆంధ్ర ) : జగిత్యాల జిల్లా మల్యాల మండలం రామన్నపేట పోతారం రాజారం గ్రామాల్లో ప్యాడి సెంటర్లలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం రోజున అదనపు కలెక్టర్ బి.ఎస్ లత పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో తూకపు యంత్రాలు తేమయంత్రాలు ప్యాడి క్లీనర్స్ టార్ఫలెన్లు సరిపోయినన్ని అందుబాటులో ఉండే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు ఆదేశించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సదుపాయాలను సమకూర్చాలని సూచించారు. వరి ధాన్యం కేంద్రంలో నిర్వాహకులు వివరాలు మద్దతు ధర టోల్ ఫ్రీ నెంబర్ వివరాలు స్పష్టంగా కనిపించేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు. రైతులు వారి ధాన్యము కొనుగోలు కేంద్రాలకు తీసుకురాగానే రసీదులు జారీ చేయడంతో పాటు వారి బ్యాంకు వివరాలను సక్రమంగా నమోదు చేసి పంట రుసుము సకాలంలో రైతులు ఖాతాలో జమ అయ్యేలా చూడాలని సూచించారు అన్ని రకాల రిజిస్టర్లు పకడ్బందీగా నిర్వహించాలని పేర్కొన్నారు. రైతులతో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం పంటకు మద్దతు ధర ఏ గ్రేడ్ రకానికి 2389 బి గ్రేడ్ రకానికి 2369 కల్పిస్తుందని రైతులు వరి ధాన్యము ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకే ఇవ్వాలని తెలిపారు. ధాన్యాన్ని శుభ్రపరిచి తగిన తేమ శాతం కలిగిన తర్వాత మాత్రమే తూకానికి ఇవ్వాలన్నారు. వరి కొనుగోలు ప్రక్రియలు రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా టోల్ ఫ్రీ నంబర్ 18004258187 ను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ జితేందర్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వందే మాతరానికి 150 సంవత్సరాలు

## - జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో వందేమాతరం గీతాలాపన!

నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 7( విజన్ ఆంధ్ర) : వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం నారాయణపేట జిల్లా ఎస్పీ కార్యాలయంతో పాటు అన్ని పోలీస్



స్టేషన్లలో ఉదయం 10:00 గంటలకు వందేమాతరం గీతాన్ని గౌరవప్రదంగా ఆలపించడం జరిగింది. ఈ సందర్భంగా సీఐ శివ శంకర్, ఆర్ఐ నరసింహ ల ఆధ్వర్యంలో ఎస్పీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొని దేశభక్తి భావాలతో వందేమాతరం గీతాన్ని పాడారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ... వందేమాతరం మన జాతీయ గౌరవానికి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలకు ప్రతీక. ఈ గీతం దేశభక్తిని మళ్లీ మళ్లీ గుర్తు చేస్తుంది" అన్నారు. అదే తరహాలో అన్ని పోలీస్ స్టేషన్లలో కూడా అధికారులు, సిబ్బంది ఉదయం 10:00 గంటలకు గీతాన్ని ఆలపించి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై లు అందే వెంకటేశ్వర్లు, నరేష్ పురుషోత్తం, శివ శంకర్ మద్దయ్య, శిరీష,గాయత్రి, పోలీసు సిబంది తదితరులు పాల్గొన్నారు.

# పేట కలెక్టరేట్ లో “వందేమాతరం” సామూహిక గీతాలాపన

## భారతీయ జనతా పార్టీ ఇందిరానగర్ కార్యాలయంలో సామూహిక వందేమాతరం ఆలాపన కార్యక్రమం



నిర్మల్ నవంబర్ 7 (విజన్ ఆంధ్రా జిల్లా ప్రతినిధి): వందేమాతర గీతాలాపన 150 సంవత్సరాలు పురస్కరించుకున్న సందర్భంగా నరేంద్ర మోడీ మేరకు నిర్మల్ జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంలో వందేమాతరం గీత అలాపనం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బిజెపి అదిలాబాద్ పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్న గారి భూమయ్య గారు మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమకారుల్లో పోరాట స్ఫూర్తిని రగిలించిన గీతం వందేమాతరం అని తెలిపారు, ఈ కార్యక్రమంలో బిజెపి నిర్మల్ జిల్లా మాజీ అధ్యక్షులు అంజు కుమార్ రెడ్డి గారు. నిర్మల్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సామ రాజేశ్వర్ రెడ్డి,నిర్మల్ అసెంబ్లీ కన్వీనర్ శ్రీ గాదె విలాస్. జిల్లా కోశాధికారి అల్లం భాస్కర్, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దశరథ్ పోశెట్టి. బిజెపి నిర్మల్ జిల్లా మాజీ కార్యదర్శి కోరిపల్లి శ్రావణ్ రెడ్డి.బిజెపి మహిళా మోర్చా నిర్మల్ జిల్లా అధ్యక్షులు రజిని వైద్య. బిజెపి నిర్మల్ జిల్లా నాయకులు రావుల రాము గారు. లింబాద్రి, రాజేందర్, ద్యాగ ప్రకాష్. పంతికే ప్రకాష్ లు పాల్గొన్నారు

## అరుణాచలం తిరుపతి బయలుదేరిన నిర్మల్ బస్సు..



నిర్మల్ నవంబర్ 7( విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి ): ఆర్టీసీ నిర్మల్ డిపో నుండి ఈ రోజు అరుణాచలం తిరుపతి ప్రత్యేక బస్సు బయలుదేరిందని డిపోమేనేజర్ కే పండరి తెలిపారు. ఈ బస్సు ఈ రోజు ఒంటి గం!!కు నిర్మల్ నుండి బయలుదేరి మరుసటి రోజు ఉ!! కానిపాకం చేరుకుంటుందని కాణిపాకంలో వరసిద్ధి వినాయకుణ్ణి దర్శించుకొని వెళ్లూరు లోని గోల్డెన్ టెంపుల్ దర్శించుకొని అరుణాచలం సాయంత్రం చేరుకుంటుందని, స్వామి వారి దర్శనం గిరిప్రదక్షిణ ముగించుకొని రాత్రి అక్కడే ఉంటామని తెల్లవారు తిరుపతి వెళ్లి ఎస్.ఎస్.డి. టికెట్లు పొంది దిగువ తిరుపతిలో గల గోవిందా రాజులు,పద్మావతమ్మను దర్శించుకొని వారు ఇచ్చిన టైం కు తిరుమల వెళ్లి స్వామివారిని దర్శుకొని మంగళవారం నిర్మల్ చేరుకుంటుందని ఆయన తెలిపారు. అరుణాచలం ఈ డిపో నుండి వెళ్లడం 6 వ సారి అని ప్రయాణికుల కోరిక మేరకు అయోధ్య, శబరిమలై, రామేశ్వరం ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రయాణికులు ఆర్టీసీ ని ఆదరించాలని ఆయన కోరారు.

## ఆర్టీసీ బస్సుకు తప్పిన మరో ఘోర రోడ్డు ప్రమాదం



హైదరాబాద్ బ్యూరో చీఫ్, నవంబర్ 7 (విజన్ ఆంధ్ర ): వరస రోడ్డు ప్రమాదాలు ఆందోళనకు గురిచేస్తున్నా యి ఇప్పటికే చేవెళ్ల బస్సు, టిప్పర్, ప్రమాదం మిగిల్చిన విషాదం మరవక ముందే మరికొందరు డ్రైవర్లు నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తూ ప్రయాణికులను భయాందో ళనకు గురి చేస్తున్నారు.

ఈ నేపథ్యంలోనే రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగంలో శుక్రవారం ఉదయం మరో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. హైదరాబాద్ - బెంగుళూరు జాతీయ రహదారి పై ఆరాంఘర్ కూడలి వద్ద ఆర్టీసీ బస్సును అదుపు తప్పి డిసిఎం వ్యాన్ ఢీకొట్టింది. ఒక్కసారిగా జరిగిన ప్రమాదంతో బస్సులోని ప్రయాణీకులు హహాకా రాలు చేశారు. స్థానికుల కథనం ప్రకారం. షాద్ నగర్ డిపోకు చెందిన టిఎస్07యుఎం-0713 నంబరు గల బస్సు శుక్రవారం ఉదయం ప్రయాణీకులతో ఆరాంఘర్ కు వచ్చింది.

ఆరాంఘర్ ఆగిన బస్సు ను ట్రాఫిక్ సిగ్నల్ వద్ద గ్రీన్ పడడంతో డ్రైవర్ ముందుకు నడిపాడు. అదే సమయంలో వెనుక వైపు నుంచి వేగంగా దూసుకువచ్చిన కెఎ29సి- 2138 నంబరు గల డిసిఎం లారీ అదుపు తప్పి బస్సును ఢీకొట్టింది. బస్సు వేగంగా లేకపోవడంతో పెద్ద ప్రమాదమే తప్పింది.

## జిల్లాలోని చిత్తడి నేలలను గుర్తించి సమగ్ర నివేదిక అందజేయాలి

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 07, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో స్థానిక కలెక్టర్ క్యాంపు ఆఫీస్ లో చిత్తడి నేలల సర్వే, సరిహద్దుల గుర్తింపు అంశంపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇప్పటి వరకు జిల్లాలో 160 చిత్తడి నేల ప్రాంతాలు గుర్తించినట్లు తెలిపారు. ప్రాధాన్యత క్రమంలో బోథ్, బజార్ హత్నూర్, తాంసీ, తలమడుగు, ఇచ్చోడ మండలాల్లోని చిత్తడి నేలలను గుర్తించి, సర్వేతో పాటు గ్రామసభలు నిర్వహించి సమగ్ర నివేదిక సమర్పించాలని సూచించారు. సర్వే, గ్రామసభల షెడ్యూల్‌ను కమిటీ సభ్యులకు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ నెల 25లోగా సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నోటిఫికేషన్ ప్రక్రియ పూర్తిచేసి నివేదికను సమర్పించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి ప్రశాంత్ బాజీ రావు పాటిల్, ఆర్డీఓ స్రవంతి, డీఆర్డీఓ రవీందర్ రాథోడ్, జిల్లా పంచాయతీ అధికారి రమేష్, మున్సిపల్ కమిషనర్ రాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పవిత్ర గీతం వందే మాతరం!

### జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్




నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 7 (విజన్ ఆంధ్ర) : వందేమాతరం గీతం భారతీయులందరికీ గర్వకారణం అని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. ఈ గీతాన్ని మొదటిసారి ఆలపించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం పిలుపుమేరకు శుక్రవారం కలెక్టరేట్ ఆవరణలో జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వర్, శ్రీను, డిప్యూటీ కలెక్టర్లు, కలెక్టరేట్ అధికారులు, ఉద్యోగులు, పాఠశాల విద్యార్థులతో కలసి ఉదయం 10.00 గంటలకు “వందే మాతరం” గీతాన్ని సామూహికంగా ఆలపించారు. అనంతరం కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ.. భారతీయులందరూ ఒకటేనని ఐక్యతను చాటుతూ స్వాతంత్రోద్యమ స్ఫూర్తిని రగిలించిన వందేమాతరం గీతం గొప్పదనాన్ని మరోసారి నేటితరానికి కూడా తెలియజేసేలా కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఈ గీతాలాపనకు పిలుపునిచ్చిందన్నారు. వందేమాతర గీతం విశిష్టతను అందరూ తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ గీతం స్వాతంత్రోద్యమ సమయంలో ప్రజల్లో శక్తిని నింపిందని అన్నారు. ఆత్మగౌరవాన్ని కాపాడుకుంటూ కోట్లాది మందిని ఏకతాటిపైకి తీసుకొచ్చిందన్నారు. నాటి స్ఫూర్తిని నేటి తరానికి తెలియజేసేలా ఏడాది పాటు ప్రత్యేక ఉత్సవ కార్యక్రమాలను దేశవ్యాప్తంగా నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం పిలుపునిచ్చినట్లు చెప్పారు. ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని మరింతగా పెంపొందించేందుకు, భారతదేశ చరిత్రలో వందే మాతరం గీతానికి గల ప్రాధాన్యతను చాటి చెప్పేందుకు వీలుగా చేపడుతున్న వందేమాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలలో చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్లు శ్రీరామ్ ప్రణీత్, ఫణి కుమార్, ఆర్డీఓ రామచంద్రనాయక్, ఏవో శ్రీధర్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ లోని అన్ని విభాగాల అధికారులు,ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వందేమాతరం గేయం జాతీయ సమైక్యత, ఆత్మగౌరవాన్ని పెంపొందించింది,....

### జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్...



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర) నవంబర్ 07 : జాతీయ గుర్తింపు భావన, ఆంగ్లేయుల పాలనపై ప్రతిఘటన పెరుగుతున్న ఆ కాలంలో వందేమాతరం గీతం, మాతృభూమిని బలం, శ్రేయస్సు, దైవత్వానికి ప్రతీకగా మార్చిందని, జాతీయ సమైక్యత, ఆత్మగౌరవాన్ని పెంపొందించి దేశభక్తికి శాశ్వత చిహ్నంగా మారిందని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. 1875 నవంబర్ 7న బంకించంద్ర చటర్జీ రచించిన వందేమాతరం గేయానికి 150 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం 10 గంటలకు నాగర్ కర్నూల్ కలెక్టరేట్ ఐడిఓసి ప్రధాన సమావేశ మందిరంలో నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధ్యక్షతన అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం అన్ని శాఖల అధికారులు సిబ్బందితో కలిసి సామూహికంగా వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ జాతీయ గీతం 'వందేమాతరానికి' 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక ఉత్సవాలు జరుగుతాయని తెలిపారు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చి ఇప్పటికీ జాతీయ గౌరవాన్ని, ఐక్యతను పెంపొందిస్తున్న వందేమాతర గీతం 150 సంవత్సరాల వేడుకలు 2025 నవంబర్ 7నుంచి 2026నవంబర్ 7వరకు ఏడాది పొడవునా దేశ వ్యాప్తంగా జరగనున్నాయని కలెక్టర్ తెలిపారు. ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని మరింతగా పెంపొందించేందుకు, భారతదేశ చరిత్రలో వందే మాతరం గీతానికి గల ప్రాధాన్యతను చాటి చెప్పేందుకు వీలుగా చేపడుతున్న వందేమాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా చేపట్టడం జరిగిందని కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా అధికారులు, కలెక్టరేట్ కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల మేధాశక్తి ఒక ప్రయోగశాల, నిరంతర అభ్యాసమే విజయానికి మార్గం


**నైపుణ్యంతో మరింత బలం, శ్రద్ధ, క్రమశిక్షణతో లక్ష్యసాధన.**
**భయం, అలసటను అధికమించండి.**
**శాతవాహన యూనివర్సిటీలో రెండో స్నాతకోత్సవంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్, ఛాన్స్ లర్ జిష్ణు దేవ్ వర్మ.**



ఉమ్మడి కరీంనగర్ బ్యూరో నవంబర్ 07 (విజన్ ఆంధ్ర): నిరంతర అభ్యాసంతోనే విజయం , సాధ్యమవుతుందని, శ్రద్ధ, క్రమశిక్షణతో లక్ష్యాన్ని చేరుకోవాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మ విద్యార్థులకు పిలుపునిచ్చారు. శాతవాహన యూనివర్సిటీ రెండవ స్నాతకోత్సవానికి తెలంగాణ గవర్నర్, ఛాన్సలర్ జిష్ణుదేవ్ వర్మ హాజరయ్యారు. 25 మందికి పీహెచ్డీ పట్టాలతో పాటు 2018 నుంచి 2023 వరకు ప్రతిభ కనబరిచిన 161 మంది విద్యార్థులకు బంగారు పతకాలు గవర్నర్ అందజేశారు. ఈ సందర్భంగా గవర్నర్ విష్ణుదేవ్ వర్మ విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం విద్యార్థులను విజయం దిశగా తీసుకెళుతుందని అన్నారు. విద్యార్థుల మేధాశక్తియే వారి ప్రయోగశాలగా అభివర్ణించారు. విద్యార్థుల ఆలోచనలు, శ్రమ, సృజనాత్మకత వారిని సమాజంలో ముందుకు తీసుకెళ్తాయని తెలిపారు. అవకాశం, సమానత్వం సృజనాత్మకతతో ఎదగాలని ఆకాంక్షించారు. విశ్వవిద్యాలయానికి విద్యా రంగాల్లో , విద్యా ప్రమాణాలు నెలకొల్పాలని తెలిపారు. శాతవాహన విశ్వవిద్యాలయానికి న్యాక్, ఎన్ఐఆర్ ఎఫ్ ర్యాంకింగ్ దిశగా అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలి అని అన్నారు విద్యారంగం బోర్డు, చాక్ పీస్ లకే మాత్రమే పరిమితం కావద్దు అని అన్నారు

ప్రస్తుతం విద్యా రంగం సాంకేతికతతో ముందుకు సాగుతుంది అని అన్నారు. డిజిటల్ లెర్నింగ్ భౌగోళిక అవరోధాలను అవకాశాల మధ్య వ్యత్యాసాలను చెరిపివేసిందని తెలిపారు. ప్రతీ విద్యార్థి నైపుణ్యం, నిరంతర అభ్యాసాలె విజయానికి దోహదం చేస్తాయని అన్నారు. ప్రపంచ విజ్ఞానాన్ని ఆహ్వానించాలని, ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను అందిపుచుకోవాలి అని వివరించారు. తెలంగాణ మట్టి పరిమళాన్ని మరువవద్దని పిలుపునిచ్చారు. అందరూ సమానంగా జీవించే సమాజమే నిజమైన అభివృద్ధి అని తెలిపారు. ప్రతిభ ఎక్కడైనా వికసిస్తుందని,భయాన్ని, అలసటను అధికమించి ముందుకు సాగాలని అన్నారు. కృషితో ప్రతీ విద్యార్థి అభివృద్ధి సాధ్యమే అని అన్నారు. విద్యార్థి దశ నుండే సేవా మార్గాన్నిఅనుసరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సిలర్ జె.బి. రావు, శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సిలర్ యు.ఉమేష్ కుమార్, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, తదితరులు పాల్గొన్నారు.

## 604 బస్సులపై కేసులు.. 102 బస్సులు సీజ్! దడదడలాడిస్తున్న RTOలు




హైదరాబాద్ బ్యూరో చీఫ్, నవంబర్ 7(విజన్ ఆంధ్ర): కర్నూలు ఘటన తర్వాత కర్ణాటక ప్రభుత్వం ప్రైవేట్ బస్సు భద్రతపై కఠిన చర్యలు తీసుకుంది. 12 బృందాలతో విస్తృత తనిఖీలు నిర్వహించి, అత్యవసర నిష్క్రమణ, అగ్నిమాపక యంత్రం వంటి భద్రతా లక్షణాలను పరిశీలించారు. 4,452 బస్సులను తనిఖీ చేసి, 604పై కేసులు నమోదు చేయగా, 102 బస్సులు సీజ్ అయ్యాయి. అక్టోబర్ 24న హైదరాబాద్ నుండి బెంగళూరు వస్తున్న ఒక ప్రైవేట్ కంపెనీకి చెందిన ఏసీ స్లీపర్ బస్సులో మంటలు చెలరేగి 19 మంది ప్రయాణికులు సజీవ దహనమైన విషయం తెలిసిందే. దీంతో కర్ణాటక ప్రభుత్వం కఠిన చర్యలకు సిద్ధమైంది. భద్రతా చర్యలు పాటించని అన్ని ప్రైవేట్ బస్సులను తనిఖీ చేసి నివేదిక సమర్పించాలని ఆ రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్‌కు కఠినమైన ఆదేశాలు జారీ చేశారు. అదనపు రవాణా కమిషనర్ నేతృత్వంలో బెంగళూరు నగరం, గ్రామీణ ప్రాంతాల్లో సైతం బస్సులను తనిఖీ చేయడానికి మొత్తం 12 బృందాలను ఏర్పాటు చేశారు. ఎమర్జెన్సీ ఎగ్జిట్ సిస్టమ్, అగ్నిమాపక యంత్రం, ప్రథమ చికిత్స వస్తు సామగ్రి, ప్రయాణీకుల వాహనాల్లో అక్రమంగా రవాణా చేస్తున్న వస్తువులు వంటి ప్రయాణీకుల భద్రతా లక్షణాలను లక్ష్యంగా చేసుకుని ఈతనిఖీ జరిగింది. రవాణాశాఖ అధికారులు అక్టోబర్ 24 నుండి నవంబర్ 5 వరకు 13 రోజులుగా భారీ ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. బెంగళూరు, నగర పరిసర ప్రాంతాలతో సహా 13 RTO ల నుండి ఈ ఆపరేషన్ జరుగుతోంది. 4,452 ప్రైవేట్ బస్సులను తనిఖీ చేసి 604 బస్సులపై కేసులు నమోదు చేశారు. 102 బస్సులను సీజ్ చేశారు. ఈ బస్సుల నుండి పన్ను, జరిమానా రూపంలో రూ.1,09,91,284 జరిమానా వసూలు చేశారు. మొత్తం మీద కర్నూలు ఘటనతో అప్రమత్తమైన రవాణా శాఖ అధికారులు భారీ ఆపరేషన్ నిర్వహించి, భద్రతా చర్యలు పాటించని బస్సు యజమానులను తగిన విధంగా శిక్షించారు. ప్రైవేట్ బస్సు యజమానులు కూడా మేల్కొంటారో లేదో చూడాలి.

## చెన్న-విజయవాడ వందేభారత్ పొడిగింపు : నరసాపురం వరకు పొడిగించిన రైల్వేశాఖ

విజయవాడ,నవంబరు7 :ఏపీ వాసులకు గుడ్‌న్యూస్.. త్వరలోనే నరసాపురం రైల్వే స్టేషన్‌కు వందే భారత్ రైలు రానుంది. చెన్నై సెంట్రల్ - విజయవాడ మధ్య నడుస్తున్న వందేభారత్ రైలును నరసాపురం వరకు పొడిగిస్తూ రైల్వే బోర్డు నిర్ణయం తీసుకుంది. త్వరలోనే ఈ సర్వీసు ప్రారంభం కానుంది. ప్రస్తుతం చెన్నై సెంట్రల్‌లో ఉద యం 5.30 గంటలకు బయల్దేరే వందేభారత్ రైలే.. రేణిగుంట, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, తెనాలి స్టేషన్ల మీదుగా విజయవాడకు 12.10 చేరుకుం టుంది. అయితే పొడిగించిన సర్వీసు11.45 గంటలకే విజయవాడ చేరుకుం టుంది. అక్కడి నుంచి 11.50 గంటలకు బయల్దేరి మధ్యాహ్నం 12.25 గంటలకు గుడివాడ, మధ్యాహ్నం 1.30 గంటలకు భీమవరం , మధ్యాహ్నం 2.10 గంటలకు నరసాపురం చేరుకుంటుంది. ఇక నరసాపురం నుంచి మధ్యాహ్నం 2.50 గంటలకు బయల్దేరి 3.20 గంటలకు భీమవరం, మధ్యాహ్నం 4.10 గంటలకు గుడివాడ, 4.50 గంటలకు విజయవాడ చేరుకుంటుంది.

## ఒక వ్యక్తి ఎదిగితే, కుటుంబం, సమాజం, దేశం ఎదుగుతుంది

### తుంబూరు దయాకర్ రెడ్డి



ఖమ్మం నవంబర్7 ( విజన్ ఆంధ్ర ): డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సిద్ధాంతాలు, విలువలు, స్వప్నాలు ప్రేరణగా ఇన్స్పైర్ అండ్ ఇగ్నైట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం దానవాయిగూడెంలోని బాలికల గురుకులంలో వ్యక్తిత్వ వికాస శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఒక వ్యక్తి ఎదిగితేనే ఒక కుటుంబం ఎదుగుతుంది.. కుటుంబం ఎదిగితేనే సమాజం, దేశం ఎదుగుతుంది.” అని దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. పిల్లల్లో ఉన్న భయం, సందేహాలను తొలగించి, స్పష్టమైన లక్ష్యం, పట్టుదల, ఆత్మవిశ్వాసం అనే మూడు మంత్రములు జీవిత విజయానికి పునాది అని సూచించారు. కష్టాలు వచ్చినప్పుడల్లా తలవంచి వెనక్కి తగ్గడం కాకుండా, మేల్కొని ముందుకు సాగాలని ప్రేరణనిచ్చారు. కర్తవ్యబాధ్యత, క్రమశిక్షణ, తల్లిదండ్రుల ప్రేమ-త్యాగాల గొప్పతనంపై తీసుకున్న పలువురు వక్తల ఉపన్యాసాలు విద్యార్థినిలను కదిలించాయి. కొంతమంది విద్యార్థినిలు తమ తల్లిదండ్రుల గురించి మాట్లాడేటప్పుడు భావోద్వేగానికి లోనయ్యారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్ దుర్గ, అధ్యాపక బృందం, డైరెక్టర్లు దాసరి రంజిత్, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## వందే మాతరం 150 ఏళ్ల వేడుకలు - గ్రీన్‌వుడ్ హై స్కూల్ నివేదిక



హన్మకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 7 ( విజన్ ఆంధ్ర ): వందే మాతరం 150 సంవత్సరాల సంబరాల సందర్భంగా గ్రీన్‌వుడ్ హై స్కూల్‌లో ఉదయం 10 గంటలకు ప్రత్యేక అసెంబ్లీ నిర్వహించబడింది. విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు దేశభక్తి భావంతో వందే మాతరం గీతాన్ని ఏకకంఠంతో ఆలపించారు. అనంతరం విద్యార్థులు వందే మాతరం గీతం ప్రాముఖ్యతపై ప్రేరణాత్మక ప్రసంగాలు అందించారు. వైస్ ప్రిన్సిపల్ శ్రీ కె. శ్రీకాంత్ గారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ వందే మాతరం గీతం మన దేశ స్వాతంత్ర్య పోరాటంలో కలిగించిన ప్రేరణను గుర్తుచేశారు. దేశం పట్ల గౌరవం, ఐక్యత మరియు బాధ్యతతో మనమంతా ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమం దేశభక్తి నినాదాలతో ముగిసింది.

## గ్రహణం వీడాలి.. కేసీఆర్ రావాలి: కేటీఆర్



హైదరాబాద్ బ్యూరో చీఫ్, నవంబర్ 7( విజన్ ఆంధ్ర ): రాష్ట్రానికి, హైదరాబాద్‌కు కాంగ్రెస్ పాలన గ్రహణంలా పట్టిందన్న కేటీఆర్. తమ పదేళ్ల పాలనలో హైదరాబాద్ అభివృద్ధి అప్రతిహతంగా సాగిందని వెల్లడి రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో నగరం కీర్తి మసకబారిందని విమర్శ

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. రాష్ట్రానికి, ప్రత్యేకంగా హైదరాబాద్ నగరానికి పట్టిన గ్రహణం వీడాలంటే మళ్లీ కేసీఆర్ పాలన రావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ మేరకు ఈరోజు తన ఎక్స్ ఖాతాలో ఓ ఆసక్తికర పోస్ట్ చేశారు. 2014 నుంచి 2023 వరకు కేసీఆర్ నాయకత్వంలో హైదరాబాద్ అభివృద్ధి అప్రతిహతంగా కొనసాగిందని కేటీఆర్ గుర్తుచేశారు. ఆ పదేళ్లలో ఐటీ, ఫార్మా సహా అన్ని రంగాలు వేగంగా అభివృద్ధి చెందాయని తెలిపారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వెల్లువెత్తాయని, శాంతిభద్రతల పరిరక్షణ నుంచి పర్యావరణ పరిరక్షణ వరకు ప్రతీ అంశంలోనూ తమ ప్రభుత్వం అద్భుతంగా పనిచేసిందని పేర్కొన్నారు. ఆ అభివృద్ధి ఫలాలు నగరంలోని ప్రతి పౌరుడికీ అందాయని, హైదరాబాద్ కీర్తిని ప్రపంచవ్యాప్తంగా నిలబెట్టామని ఆయన కొనియాడారు.


## వందేమాతరం రచన 150వ వార్షికోత్సవం - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 7 (విజన్ ఆంధ్ర): భారత జాతీయ గీతం వందేమాతరం,రచన 150 వ వార్షికోత్సవం సందర్భంగా వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశం హాలు నందు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆధ్వర్యంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, పాఠశాల విద్యార్థులతో కలిసి సామూహిక వందేమాతరం గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్,సుధీర్, డిప్యూటీ కలెక్టర్ చంద్ర కిరణ్,డి ఆర్ ఓ మంగ్లీ లాల్ , కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వందేమాతరం@ 150 ఏండ్లు

## కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్), లేదా సీపీఐ(ఎం), నవంబర్ 7, 1964న స్థాపించబడింది




హైదరాబాద్ బ్యూరో చీఫ్, నవంబర్ 7 (విజన్ ఆంధ్ర ): సైద్ధాంతిక విభేదాల కారణంగా అసలు కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (CPI) లో చీలిక నుండి ఈ పార్టీ ఉద్భవించింది. 1964 అక్టోబర్ 31 నుండి నవంబర్ 7 వరకు కలకత్తాలో జరిగిన CPI యొక్క ఏడవ కాంగ్రెస్‌లో ఈ పార్టీ స్థాపన జరిగింది.పశ్చిమ బెంగాల్‌లో 34 సంవత్సరాల సీపీఐ(ఎం) నేతృత్వంలోని లెఫ్ట్ ఫ్రంట్ పాలన ప్రపంచంలోనే అత్యంత ఎక్కువ కాలం ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన కమ్యూనిస్ట్ నేతృత్వంలోని ప్రభుత్వం. 2004 జాతీయ ఎన్నికల్లో పార్లమెంటులో మూడవ అతిపెద్ద పార్టీగా ఆవిర్భవించింది. జ్యోతి బసు (జననం జ్యోతిరింద్ర బసు లేదా జ్యోతి బోసెబీ 8 జూలై 1914 – 17 జనవరి 2010) ఒక భారతీయ మార్క్సిస్ట్ సిద్ధాంతకర్త, కమ్యూనిస్ట్ కార్యకర్త మరియు రాజకీయవేత్త. భారతదేశంలో కమ్యూనిస్ట్ ఉద్యమానికి అత్యంత ప్రముఖ నాయకులలో ఆయన ఒకరు. 1977 నుండి 2000 వరకు పశ్చిమ బెంగాల్ కు 6వ మరియు ఎక్కువ కాలం ముఖ్యమంత్రిగా పనిచేశారు.

## ఘనంగా వందేమాతరం వేడుకలు



కల్లూరు,సెప్టెంబర్ 07(విజన్ ఆంధ్ర): నగర పాలక సంస్థలో జాతీయ గీతం వందేమాతరం 150 ఏళ్ల పూర్తి అయిన సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ మేనేజర్ శ్రీ నాగేశ్వరరావు మాట్లాడుతూ వందేమాతరం భారతదేశ స్వాతంత్ర్య సమరయోధులకు ప్రేరణను, ఐక్యతను కలిగించిన గీతం,1875లో బంకిమ్ చంద్ర చంద్రచటర్జీ రచించిన వందేమాతరం పాట మొదట ఆనందమఠ్ నవలలో చోటు దక్కించుకుంది. దేశాన్ని స్వాతంత్ర్య దిశగా నడిపించే ఉద్యమానికి ఈ గీతం ఎనలేని ప్రాధాన్యతను పొందింది. భారత జాతీయ గీతంగా దీనికి ప్రాముఖ్యత లభించడమేకాక, సమాజంలో మన, దేశభక్తి భావాలను రగిలించేలా చేసింది, అని తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ కార్యాలయం ఉన్నతాధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, పౌరులు ఐక్యతగా కలసి వందేమాతరం గీతాన్ని ఆలపించారు. మన మనుషుల అందరికీ దేశభక్తి, ఐక్యత విలువలు తెలియజేసే ఈ గీతాన్ని ప్రతిరోజూ తలుచుకోవాలి, అని మేనేజర్ శ్రీ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్స్, బిల్ కలెక్టర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కరాటే పోటీల బ్రోచర్ ఆవిష్కరించిన కరాటే లెజెండ్,ప్రముఖ సినీహీరో సుమన్ తల్వార్



జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 7 ( విజన్ ఆంధ్ర ) : పవన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో డిసెంబర్ 7న జగిత్యాల పట్టణంలోని పొన్నాల గార్డెన్ లో నిర్వహించనున్న 2 వ రాష్ట్ర స్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ – 2025 పోటీల బ్రోచర్ ను కరీంనగర్ లోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో ప్రముఖ సినీ హీరో & కరాటే లెజెండ్ సుమన్ తల్వార్ చేతుల మీదుగా ఆవిష్కరించారని స్పోర్ట్స్ కరాటే జగిత్యాల జిల్లా అధ్యక్షులు మర్రిపెల్లి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమం లో టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ అరుముల్ల పవన్,జగిత్యాల కరాటే ఛైర్మెన్ మర్రిపెల్లి లింగయ్య , సీనియర్ కరాటే మాస్టర్ తిరుమల నరేష్ , కో ఆర్గనైజర్ కాంబ్లె గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్ లక్ష్యాలతో ముందుకు సాగండి - అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో సూచన

### జేఎన్టీయూహెచ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా 2025 ఫ్రెషర్స్ డే



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 07(విజన్ ఆంధ్ర): జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, మహబూబాబాద్‌లో ఫ్రెషర్స్ డే "ఆరంభ 2025" శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ. బలరాం నాయక్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల కోసం వివిధ సాహిత్య, సాంస్కృతిక, క్రీడా పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)లెనిన్ వత్సల్ టోప్పో పాల్గొన్నారు. ఆయన ఎన్ఐటీ దుర్గాపూర్, వెస్ట్ బెంగాల్‌లో మెకానికల్ ఇంజనీరింగ్‌లో పట్టభద్రులై, సివిల్ సర్వీసెస్ 2020లో అఖిల భారత స్థాయిలో అత్యుత్తమ ర్యాంక్ సాధించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, లెనిన్ వత్సల్ టోప్పో, "జేఎన్టీయూ యొక్క ' మోటో గేట్ వే ఆఫ్ ఎక్సలెన్స్' కి అనుగుణంగా ప్రతి విద్యార్థి తమ విద్యలో నాణ్యత సాధించి, ఉన్నత విద్య మరియు ఉద్యోగ అవకాశాలపట్ల స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగాలి. సివిల్ సర్వీసెస్ వంటి పోటీ పరీక్షలకు సమయపూర్వక ప్రణాళికతో సిద్ధం కావాలి," అని సూచించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి పాల్గొని విద్యార్థులకు ర్యాగింగ్, సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, నాన్-టీచింగ్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, పాత్రికేయులు పాల్గొన్నారు.

---

హైదరాబాద్ బ్యూరో చీఫ్, నవంబర్ 7 (విజన్ ఆంధ్ర ): భరతజాతి బానిసత్వ విముక్తి గీతంగా విశేషాధరణ పొందిన "వందేమాతరం" గేయానికి నేటితో 150 ఏండ్లు నిండాయి. నాడు బానిస సంకెళ్లలో చిక్కుకున్న మన దేశానికి ఈగీతం ఒక నూతన శ్వాస. ఈ నినాదమే ప్రజల్లో స్వాతంత్ర్య చైతన్యాన్ని మేల్కొలిపి, దేశమంతా ఒకే తాటిపై నడిపించింది. భారతదేశానికి స్వాతంత్ర్యం సంపాదించుకోవడానికి జరిగిన పోరాటం దాదాపు రెండు శతాబ్దాల పాటు సాగింది. ఈ సుదీర్ఘ స్వాతంత్ర్య సంగ్రామంలో ఎందరో పోరాటయోధులు తమ ధన, మాన, ప్రాణాలను తృణప్రాయంగా త్యాగం చేశారు. ఆ సమరంలో "వందేమాతరం" ఒక స్ఫూర్తి మంత్రంగా మారింది. ఇది కేవలం గీతం కాదు, మనోబలం, మాతృభూమి పట్ల ప్రేమ, ఆత్మవిశ్వాసాల కలయిక. నిరంకుశ బ్రిటీష్ పాలకులు స్వాతంత్ర్యం కోసం పోరాడినవారిపై ఉక్కుపాదం మోపుతూ, వారిని చిత్రహింసలకు గురిచేసేవారు.

తుపాకులతో కాల్చేటప్పుడు, ఉరిశిక్షలు అమలు చేస్తున్నప్పుడు అధికారులు, న్యాయమూర్తులు "చివరిగా చెప్పదలచుకున్నది ఏదైనా ఉందా?" అని మనవారిని అడిగితే వారు తల అడ్డంగా ఊపి చిరునవ్వుతో "వందేమాతరం" అని నినదించేవారు. అది వారి చివరిశ్వాస, కానీ, దేశానికి కొత్త ఊపిరి. ఉప్పు సత్యాగ్రహంలో సమయంలో.. బిహారీ బాలుడు బధునోనియా "వందేమాతరం" అంటూ నిర్భయంగా తిరుగుతుండగా బ్రిటీష్ పోలీసు అతన్ని ఉప్పు కొలిమిలో తోసేశాడు. ఆ బాలుడు ప్రాణాలు గాల్లో కలిసేవరకు "వందేమాతరం" అంటూ నినదించాడు. ఇలా పిల్లలు, పెద్దలు, యువత, మహిళలందరూ ఈ గేయం, నినాదంతో బ్రిటిష్ వారిపై పోరాటం చేశారు. కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు ఆ గీతం ప్రజల హృదయాలలో దావానలంలా వ్యాపించింది. బిపిన్ చంద్రపాల్ దీన్ని దేశానికి పరిచయం చేసి ప్రాచుర్యం కల్పించారు. ఈ గీతానికి ఆవిర్భావం వెనుక ఒక అవమానగాధ కూడా ఉంది. బంకిమ్ చంద్ర చటోపాధ్యాయ్ బ్రిటిష్ పాలనలో డిప్యూటీ మేజిస్ట్రేట్‌గా పనిచేస్తుండగా ఒక తెల్లతోలు అధికారి అతనిపై జాతి వివక్షతో దాడిచేశాడు. ఆ అవమానం ఆయన గుండెలో జ్వాలగా మారింది. తర్వాత బ్రిటిష్ పాలకులు God Save the King (గాడ్ సేవ్ ద కింగ్) గీతాన్ని భారత జాతీయగీతంగా ప్రకటించాలని చూస్తు న్నారని తెలిసి, బంకిమ్‌చంద్ర కలం నుంచి అక్షరాల మంటలు చిమ్మాయి. 1875 నవంబర్ 7న ఆయన రచించిన గీతమే భారతీయ గేయం. ఇది బంకించంద్ర చటర్జీ రచించిన "ఆనందమఠ్" అనే బెంగాలీ నవలలోనిది. స్వాతంత్రోద్యమ కాలంలో ఈ గీతాన్ని భారతీయులు "విప్లవ గీతం"గా గానం చేశారు. ఇది జనగణమనతో సమానమైన స్థాయి కలిగి ఉంటుంది. వందేమాతరం గీతం ప్రథమంగా 1896లో కోల్‌కత్తాలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో ఆలాపించబడింది. ఆ తర్వాత యావత్ భారత జాతి గుండెల నిండా చేరి ఉద్యమానికి పురి కొల్పింది. అయితే, భాషా మిశ్రమం గురించి కొన్ని విమర్శలు ఎదురయ్యాయి. అయినప్పటికీ బంకిమ్ చంద్ర తగ్గకపోగా "మీకు నచ్చితే పాడండి, లేకుంటే విసరేయండి, దీని విలువ ప్రపంచం గుర్తిస్తుంది" అని అన్నారు. తర్వాత రవీంద్రనాథ్ ఠాగూర్ ఈ గీతంలోని ఆధ్యాత్మికతను గుర్తించి దేశాన్ని మాతృ మూర్తిగా చూపించే విధానాన్ని ప్రజల ముందుకు తీసుకొ చ్చారు. 1886లో అనేక సభల్లో స్వయంగా ఆలపించారు.

బంకిమ్ చంద్ర మరణానంతరం ఈ గీతం అగ్నికణాలై ప్రజల్లో వ్యాపించింది. 1947 ఆగస్టు 15న మన స్వాతంత్ర్యం సిద్ధించిన రోజున పార్లమెంట్‌లో సంగీతకారుడు ఓం ప్రకాశ్ ఈగీతాన్ని ఆలపించారు. 1950లో రాజ్యాంగ పరిషత్తు "వందేమాతరం"ను 'జనగణమన"తో సమానహోదాలో గౌరవించాలని తీర్మానించింది. దూరదర్శన్‌లో ప్రతిరోజూ వినిపించే "వందేమాతరం"కు నేపథ్య సంగీతం లేకపోవటానికి దీనిలోని పదాల మాధుర్యం కారణమని చెబుతారు. బీబీసీ వరల్డ్ సర్వీస్ నిర్వహించిన అంతర్జాతీయ పోల్‌లో ప్రపంచ ప్రసిద్ధ జాతీయ గీతాలలో "వందేమాతరం" రెండవస్థానం దక్కించుకుంది. 1906లో పాథే ఫోన్స్ కంపెనీ రవీంద్రనాథ్ ఠాగూర్ గళంలో దీన్ని రికార్డు చేసింది. బ్రిటిష్ పోలీసులు ఆ రికార్డులను నాశనం చేశారు. అయితే ఒరిజినల్ కాపీ పారిస్‌లో దొరికింది. దీన్ని 1966లో ఇందిరాగాంధీ తిరిగి భారత్‌కు తెప్పించారు. ఈ గీతం భరతజాతి చైతన్యానికి నిత్యదీప్తి. భారత సంస్కృతిలో "అసతోమా సద్గమయ", "సత్యమేవ జయతే", "జననీ జన్మభూమిశ్చ", "మా ఫలేషు కథా రచనా" వంటి వాక్యాలతో పాటు ప్రపంచస్థాయి నో దై సెల్ఫ్..సోక్రటీస్ సూత్రం, పోరాడితే పోయేదేమీ లేదు, బానిస సంకెళ్లు తప్ప అనే మార్క్స్ నినాదం మానవ వికాసానికి మైలురాళ్లు అయినట్లే, "వందేమాతరం" కూడా ఆ కోవకు చెందిన మహోన్నత నినాదం. ఇది కేవలం స్వాతంత్ర్య చరిత్రలో ఒక పుట కాదు –భరత జాతి దాస్య శృంకణాల విముక్తి గీతం. బ్రిటిష్ వారిని సప్త సముద్రాలు దాటించి విప్లవ గీతం. భాషలు, మతాలు, కులాలు, ప్రాంతాల మధ్య ఉన్న భేదాలను చెరిపి దేశాన్ని ఒక్కతాటిపై నిలిపిన చైతన్యగీతం. వందేమాతరం జాగృతి గీతానికి సరిగ్గా నూట యాభై ఏండ్లు అవుతున్న సందర్భం గా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నవంబర్ 7, ఉదయం 10 గంటలకు "వందే మాతరం" గీతా లాపన చేయాలని యావత్ భారత ప్రజానికానికి పిలుపునిచ్చింది. నేటితరం, ఆనాటి త్యాగాల స్ఫూర్తిని గుర్తుచేసుకుంటూ భారత దేశ ప్రగతికి, అభివృద్ధికి పునరంకితం కావలసిన అవసరం ఉన్నది.

"వందేమాతరం!
సుజలాం..సుఫలాం.. మలయజశీతలాం..
సస్యశ్యామలాం..మాతరం! వందేమాతరం!
శుభ్రజ్యోత్స్నా పులకితయామినీం..
పుల్లకుసుమిత ద్రుమదళ శోభినీం,
సుహాసినీం సుమధురభాషిణీం..
సుఖదాం వరదాం మాతరం! వందేమాతరం!"

భావం: తల్లి! భారతమాత నీకు వందనం! తీయని జలాలతో, కమ్మని ఫలాలతో, చల్లని మలయా మారుతాలతో, పచ్చని పైర్లతో వెలసిల్లే, తల్లి నీకు వందనం!.పండు వెన్నెల రాత్రులలో విరబూసిన తరూలతలతో శోభిస్తూ, స్వచ్ఛమైన నవ్వులతో, మధుర మైన మాటలతో మాకు సుఖాలను కలిగిస్తూ వరాలనిచ్చే, తల్లీ నీకు వందనం!

## మృతుల కుటుంబాలకు పీఎస్ఆర్ ట్రస్ట్ చేయూత



ఖమ్మం బ్యూరో నవంబర్ 7 ( విజన్ ఆంధ్రా): తిరుమలాయపాలెం మండలంలోని 28 గ్రామాల్లో 60 కుటుంబాలకు ఆర్థికసాయం పంపిణీ ప్రతి కుటుంబానికి రూ. 10 వేలు చొప్పున అందజేత నిరుపేద, సామాన్య కుటుంబాలను ఆదుకోవడంలో ఎప్పుడూ ముందుండే పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్.. తిరుమలాయపాలెం మండలంలో మరోసారి తమ మానవత్వాన్ని చాటుకుంది. అక్టోబర్ 1వ తేదీ నుంచి 31వ తేదీ వరకు వివిధ కారణాల వల్ల మరణించిన వ్యక్తుల కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు ట్రస్ట్ తరపున శుక్రవారం సహాయక కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పర్యవేక్షణలో నడుస్తున్న పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఈ నెలలో మండలంలో మరణించిన ఒక్కో కుటుంబానికి రూ. 10,000 చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేసింది.

28 గ్రామాల్లో 60కుటుంబాలకు సాయం పంపిణీ

ఈ సహాయం పంపిణీ చేసిన గ్రామాల జాబితాలో వెదుళ్లచెర్వు, పిండిప్రోలు, తెట్టెలపాడు, దమ్మాయిగూడెం, జింకలగూడెం, గోల్ తండా, పాతర్లపాడు, తిప్పారెడ్డిగూడెం, జల్లేపల్లి, హైదర్ సాయిపేట, పడమటి తండా, చింతల తండా (చంద్రు తండా), మేడిదపల్లి, ఇస్లావత్ తండా, సుబ్లేడు, హస్నాబాద్, రఘునాధపాలెం, మంగలిబండ తండా, కాకరవాయి, ఏనుకుంట తండా, సోలీపురం, పైనంపల్లి, బచ్చోడు తండా, బచ్చోడు, బీరోలు, ఎర్రగడ్డ, కొక్కిరేణి, తిరుమలాయపాలెం గ్రామాలు ఉన్నాయి. మొత్తం 28గ్రామాల్లోని 60 కుటుంబాలకు ఈ ఆర్థిక సాయం అందింది.

కార్యక్రమంలో మండలంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మంత్రి పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మృతుల కుటుంబాలను ఆత్మీయంగా పలకరించి, వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కష్టకాలంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తమ ట్రస్ట్ ద్వారా అందిస్తున్న ఈ సహాయం పట్ల గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ వైద కళాశాలలో ర్యాగింగ్ జరిగినట్టు విద్యార్థుల నుండి జిల్లా యంత్రాంగానికి ఎలాంటి ఫిర్యాదు అందలేదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





నల్గొండ జిల్లా బ్యూరో నవంబర్ 7(విజన్ ఆంధ్ర): నల్గొండ ప్రభుత్వ వైద కళాశాలలో ర్యాగింగ్ జరిగినట్టు విద్యార్థుల నుండి జిల్లా యంత్రాంగానికి ఎలాంటి ఫిర్యాదు అందలేదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. అయినప్పటికీ ఈ విషయంపై జిల్లా యంత్రాంగం విద్యార్థులతో సుదీర్ఘంగా చర్చించినట్లు వెల్లడించారు. తమ చర్చల్లో సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులతో స్నేహపూర్వకమైన వాతావరణంలోనే మెలిగినట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు.నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాలలో ర్యాగింగ్ జరిగినట్లు మీడియాలో వచ్చిన వార్తలపై జిల్లా కలెక్టర్ శుక్రవారం స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్ , నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి లతో కలిసి ప్రభుత్వ వైద్య కళాశాలను సందర్శించారు.వైద్య కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ , హెచ్ ఓ డి లు,అధ్యాపక బృందం, విద్యార్థి సంఘాల నాయకులు, మెంటర్లు, విద్యార్థులతో ఆమె విడివిడిగా చర్చించారు.మీడియాలో వచ్చిన వార్తల దృష్ట్యా నిజంగా వైద్య కళాశాలలో జరిగిన సంఘటనలను వివరించాలని ఆమె విద్యార్థులను అడిగారు.తమను ఎవరు ర్యాగింగ్ చేయ లేదని, స్నేహపూర్వక వాతావరణంలోనే తాము ఉన్నామని విద్యార్థులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ ర్యాగింగ్ అంశాన్ని ప్రభుత్వం చాలా సీరియస్ గా తీసుకుంటున్నదని, ఎవరైతే ర్యాగింగ్ కు పాల్పడతారో వారు చట్టరీత్యా తప్పు చేసిన వారవుతారని, అలాంటి వారిపై క్రమశిక్షణ చర్యలు ఉంటాయని తెలిపారు. కళాశాలల్లో ర్యాగింగ్ జరగకుండా ప్రతి వైద్య కళాశాలకు మెంటర్లను ఏర్పాటు చేయడమే కాకుండా, ర్యాగింగ్ నిరోధక కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని , ఎక్కడైనా ర్యాగింగ్ కు పాల్పడినా, ర్యాగింగ్ రూల్స్ కు వ్యతిరేకంగా ప్రవర్తించినా వారిపై కఠిన చర్యలు ఉంటాయని, ఎలాంటి రికమండేషన్లు పనిచేయవని, విలువైన జీవితాన్ని విద్యార్థులు కోల్పోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఏవైనా సమస్య ఉంటే విద్యార్థులు తమ దృష్టికి తీసుకురావాలని, ర్యాగింగ్ వంటి వాటికి పాల్పడవద్దని సూచించారు .తల్లిదండ్రులు ఎంతో కష్టపడి విద్యార్థులను చదివిస్తారని, ఒక డాక్టర్ గా రాణించేందుకు ఎంతో కష్టపడి నీట్ రాయడంతో పాటు, 5 సంవత్సరాలు ఎంబిబిఎస్ విద్యను అభ్యసించాల్సి ఉంటుందని, సమాజంలో ఒక మంచి డాక్టర్ గా సేవలందించే విషయంపై వైద్య విద్యార్థులు దృష్టి సారించాలని, ముఖ్యంగా తల్లిదండ్రులను బాధపెట్టకుండా వారి గురించి ఆలోచించాలని ఆమె వారికి హితబోధ చేశారు. ర్యాగింగ్ వల్ల అందరికీ చెడ్డ పేరు వస్తుందన్నారు. ర్యాగింగ్ చేస్తే కళాశాల నుండి బహిష్కరణకు గురి కావడమే కాకుండా, క్రిమినల్ కేసులు నమోదవుతాయని, దీనివల్ల జీవితమే నాశనం అయిపోతుందని తెలిపారు. నల్గొండ వైద్య కళాశాలపై వచ్చిన ర్యాగింగ్ అంశం తీవ్రంగా పరిగణించి సీసీటీవీ ఫుటేజీలను సైతం పరిశీలించడం జరుగుతున్నదని ఆమె స్పష్టం చేశారు. ఇకపై వైద్య కళాశాలలో ఆకస్మికంగా విద్యార్థుల గదులను తనిఖీ చేయడం జరుగుతుందని, ఎవరైనా తప్పు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. అదే సమయంలో ఏవైనా సమస్యలు ఉంటే విద్యార్థులు జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకు రావాలని, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ లేదా నల్గొండ ఆర్డిఓ కు తెలియజేయాలని సూచిస్తూ వారి ఫోన్ నెంబర్లను విద్యార్థులకు తెలియజేశారు.స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్ , స్థానిక ఆర్డిఓ అశోక్ రెడ్డి ,కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సత్యనారాయణ, అధ్యాపక బృందం ఉన్నారు.


## పౌరులలో దేశభక్తి భావనను పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వందేమాతర జాతీయ గీతం సామూహికాలాపన కార్యక్రమాన్ని చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్గొండ జిల్లా బ్యూరో నవంబర్ 7(విజన్ ఆంధ్ర): శుక్రవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయావరణలో కలెక్టర్ కార్యాలయ సిబ్బందితోపాటు, వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో వందేమాతరం జాతీయ గీతాన్ని సామూహికంగా ఆలపించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బంకిం చంద్ర చటర్జీ వందేమాతర గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని వందేమాతర జాతీయ గీతాన్ని సామూహికంగా ఆలపించే కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ రోజు చారిత్రక దినమని , బాధ్యతగల పౌరులుగా ప్రతి ఒక్కరి మనసులలో నిలిచిపోతుందని అన్నారు. వందేమాతర గీతానికి మరోసారి దేశవ్యాప్తంగా ఒక గుర్తింపు రావడానికి ఇది మంచి అవకాశమని అన్నారు.వందేమాతర జాతీయగీతం కలెక్టర్ కార్యాలయం తో పాటు, జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ,సంస్థలు, విద్యా సంస్థల్లో పాడడం జరిగిందని తెలిపారు. జాతి, మత, కుల, ప్రాంతీయ భావన లేకుండా, దేశానికి మంచి గుర్తింపు వచ్చేలా వందేమాతర జాతీయ గీతం సామూహిక ఆలాపన ఉపయోగపడుతుందన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, నల్గొండ ఆర్డిఓ వై . అశోక్ రెడ్డి, కలెక్టర్ కార్యాలయ ఏ ఓ మోతిలాల్, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మహబూబాబాద్ జిల్లాలో ఘనంగా "వందేమాతరం" సామూహిక గీతాలాపన





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 07(విజన్ ఆంధ్ర): మహాకవి శ్రీ బంకిమ్ చంద్ర ఛటర్జీ రచించిన జాతీయ గీతం "వందేమాతరం" కు 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్, అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో (స్థానిక సంస్థలు), కె. అనిల్ కుమార్ (రెవెన్యూ) ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది కలిసి గీతాన్ని ఆలపించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి దక్షిణామూర్తి, హార్టికల్చర్ అధికారి మరియన్నా, బిసి, ఎస్సీ, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు శ్రీనివాసరావు, శ్రీనివాస్, డీఎం సివిల్ సప్లై కృష్ణవేణి, మైన్స్ ఏడి వెంకటరమణ, టీఎన్జీవోస్ జేఏసీ చైర్మన్ వడ్డబోయిన శ్రీనివాస్, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, మెప్మా విజయ, విజయ కుమారి, మురళి, ఆర్. శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, కొప్పు ప్రసాద్, సక్కుబాయి, కిషోర్ తదితర విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## వరంగల్ హనుమకొండ జిల్లాలలో కల్వకుంట్ల కవిత జాగృతి జనం బాట



హన్మకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 7 ( విజన్ ఆంధ్ర ): తెలంగాణ జాగృతి జనం బాట ద్వారా ఈనెల 8 9వ తేదీన వరంగల్ హన్మకొండ జిల్లా ల పర్యటనకు కవితా వస్తున్న సందర్భంగా ఈరోజు హన్మకొండ లో తెలంగాణ జాగృతి వరంగల్ హన్మకొండ జిల్లా జాగృతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పత్రిక సమావేశంలో తెలంగాణ జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ రూప్ సింగ్ మాట్లాడుతూ కాజీపేట మండలం టేకులగూడెం గ్రామంలో వరి పంట పరిశీలన చేస్తారు ఉనికి చర్ల ఎక్స్ రోడ్ దగ్గర జాగృతి జిల్లా శ్రేణులు కవితక్కకు బైక్ ర్యాలీ ద్వారా స్వాగతం తెలియజేస్తారు తరువాత సమ్మయ్య నగర్ వరద ముప్పు ప్రాంత బాధితులను సందర్శించి ఎంజిఎం హస్పత్రి సీకేఎం హాస్పత్రి ఎస్సార్ నగర్ లాంటి ప్రాంతాలను సందర్శిస్తారు అని అన్నారు. జాగృతి రాష్ట్రా అధికార ప్రతినిధి డా నలమాస శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ ఈ రాష్ట్రం లో ప్రధాన ప్రతిపక్ష పాత్ర జాగృతి పోషిస్తుందని రైతులను అన్ని వర్గాలను మోసం చేసిన ఈ ప్రభుత్వం ప్రజలను కన్నీళ్లు పెట్టిస్తుందని అన్నారు వారి గోడు వినటానికి కవిత అక్క జనం బాట చేపట్టారని అన్నారు.రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు మరిపల్లి మాధవి మాట్లాడుతూ మహిళా సాధికరిత ఇవాళ కేవలం కవితక్కకి సాధ్యమని అన్ని జిల్లాలలో మహిళల భద్రతకు పెద్దపీట వేసేలా కవితక్క వారి సంక్షేమం కోసం పాటుపడుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా అధ్యక్షులు పర్లపెల్లి శ్రీశైలం వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు మాకల రాణి మంజుల వంశీకృష్ణ సొల్తీ కిషోర్ జన్ను సంతోష్ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## సమి కార్స్ ఆఫీస్ ప్రారంభం

ఖమ్మం నవంబర్ 07 ( విజన్ ఆంధ్ర ): ఖమ్మం నగరంలోని కొత్త బస్టాండ్ దగ్గర ఉన్న సమీకృత రైతు బజార్ లో మహమ్మద్ సమీయుద్దీన్ ఆధ్వర్యంలో "సమీ కార్స్" ఆఫీస్ ను మక్కా మస్జిద్ కమిటీ సభ్యులు సయ్యద్ సలీమ్, ఉమర్, సదర్ సాహెబ్, ముఫతి తదితరులు పాల్గొని ప్రారంభించారు. సందర్భంగా ఈ సమి కార్స్ సంస్థ అభివృద్ధి చెందాలని, వినియోగదారులకు మంచి సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సమి కార్స్ అధినేత మహమ్మద్ సమీఉద్దీన్ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేసారు. కార్యక్రమం లో ఖమ్మం నగర కార్ బజార్ యూనియన్ నాయకులు రామేశ్వరరావు, రమేష్, ఉపేందర్, అంజి, వెంకన్న, నాగేందర్, , తూముల మురళీధర్, మంజీరా నరసింహారావు, సిటీ ట్రావెల్స్ ప్రభాకర్, అర్జెసి రమేష్, లింగయ్య, జహూర్, బస్సు ట్రావెల్స్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అండగా నిలిచిన తుమ్మల యుగంధర్

## నోట్ బుక్స్, బ్యాగులు పంపిణీ
## చిన్నారులతో సహపంక్తి భోజనం

ఖమ్మం బ్యూరో, నవంబర్ 7( విజన్ ఆంధ్ర): ఇటీవల అకాల వర్షాల ప్రభావంతో జలగం నగర్ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ ముంపునకు గురై విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భవనం నీటిలో మునిగిపోవడంతో పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని కలిసి స్కూల్‌ను సురక్షిత ప్రాంతానికి మార్చమని విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించిన మంత్రి పాఠశాలను అరెంపులలోని మహమ్మదీయ కాలేజీ వద్దకు తరలించారు. విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ తక్షణ చర్యలు తీసుకోవడంతో తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు, స్థానికుల మన్ననలు పొందింది. ఆ సందర్భంలో పాఠశాల మౌలిక సదుపాయాల మెరుగుదల అవసరాన్ని కూడా గుర్తించారు. ఆ అవసరాన్ని తీర్చడానికి ముందుకు వచ్చినవారు కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ తుమ్మల యుగంధర్. వరదల కారణంగా నష్టపోయిన విద్యార్థుల కోసం తన సొంత ఖర్చుతో నోట్ బుక్స్ అందజేశారు. ఆయన ఆప్యాయతకు కృతజ్ఞతగా పాఠశాల యాజమాన్యం యుగంధర్ ని పాఠశాలకు ఆహ్వానించింది. శుక్రవారం ఆయన పాఠశాలకు వెళ్లి విద్యార్థులను స్వయంగా పలకరించారు.



తుమ్మల యువసేన తరఫున 250 స్కూల్ బ్యాగ్స్‌ను విద్యార్థులకు అందజేశారు. ఒక్కొక్కరితో మాట్లాడి వారి పరిస్థితిని తెలుసుకున్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో మాట్లాడి విద్యా ప్రమాణాల పెంపుకు సూచనలు చేశారు. పాఠశాల వాతావరణంలో ఉత్సాహం నింపుతూ యుగంధర్ గారి మాటలు పిల్లల్లో కొత్త ఆశను నింపాయి. సేవే ధర్మమని ఆయన ప్రవర్తనతో చూపించారు.

మాటల్లో కాదు, మానవత్వంలో మమకారం

పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులతో సహపంక్తి భోజనం చేసిన యుగంధర్ గారు పిల్లలకు మానవత్వ పాఠం నేర్పారు. భోజన సమయంలో పిల్లలతో ముచ్చటిస్తూ వారి కలలను తెలుసుకున్నారు. “మీరు బాగా చదివి మంచి స్థాయిలో నిలవాలి” అని ప్రోత్సాహపరిచారు. ఆయన సాన్నిహిత్యం చూసి పిల్లలు ఆనందంతో కళకళలాడారు. ఉపాధ్యాయులు, యాజమాన్యం ఆయన వినమ్రతను ప్రశంసించారు. స్థానికులు కూడా ఆయన సానుభూతి దృష్టిని కొనియాడారు. పిల్లల భవిష్యత్తు కోసం అవసరమైన వసతులు కల్పిస్తామని యుగంధర్ హామీఇచ్చారు. ఈ సందర్భం పాఠశాల చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందనే అభిప్రాయం వ్యక్తమైంది.

చదువు మీకు ఆయుధం – భవిష్యత్తు మీ చేతుల్లోనే”

విద్యార్థులతో మాట్లాడుతూ యుగంధర్ గారు “మీకు ఏం కావాలన్నా, నా సహాయం మీతో ఉంటుంది” అని భరోసా ఇచ్చారు. “పరీక్షల్లో మంచి మార్కులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు గౌరవం తేవాలి” అని పిలుపునిచ్చారు. ఆయన మాటలు విద్యార్థుల్లో ధైర్యాన్ని నింపాయి. “విద్యే మన జీవితానికి పునాది, మీరు చదువులో రాణించాలి” అని సూచించారు. పాఠశాల యాజమాన్యం ఆయన సహాయానికి కృతజ్ఞతలు తెలిపింది. స్థానిక ప్రజలు కూడా ఆయన సేవా దృక్పథాన్ని ప్రశంసించారు. యుగంధర్ సందర్శన విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని రేకెత్తించింది. పాఠశాల ఆనంద వాతావరణంలో మార్మోగింది.

## నల్ల చెరువులో చేప పిల్లలను విడుదల చేసిన ఇంచార్జి కలెక్టర్ శ్రీజ



ఖమ్మం ఆర్ సి నవంబర్ -7 ( విజన్ ఆంధ్ర ): నవంబర్ నెలాఖరు లోపు లక్ష్యం మేరకు చేప పిల్లలను విడుదల చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు. జిల్లా ఇంచార్జి కలెక్టర్ శుక్రవారం ఖమ్మం రూరల్ మండల కేంద్రంలో చేప పిల్లల పంపిణీ చేసే డిస్ట్రిబ్యూషన్ పాయింట్ ను పరిశీలించారు. అనంతరం ఆరెంపుల బారుగూడెం నల్ల చెరువులో చేప పిల్లలను విడుదల చేసారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ మండల స్థాయిలో డిస్ట్రిబ్యూషన్ కమిటీ ఆధ్వర్యంలో చేప పిల్లల విడుదల సజావుగా జరగాలని అన్నారు. ఆరెంపుల బారుగూడెం నల్ల చెరువులో 28 వేల 800 చేప పిల్లలు విడుదల చేయాల్సి ఉన్నదని, రవ్వ, బొచ్చ, బంగారు తీగ రకాల చేప పిల్లలను శుక్రవారం నల్ల చెరువులో విడుదల చేయడం జరిగిందని, అన్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని 38 చెరువులలో 9.5 లక్షల చేప పిల్లలు నెలాఖరు లోపు విడతల వారీగా విడుదల చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఖమ్మం రూరల్ ఎంపిడిఓ కె. రవికుమార్, ఎంపీవో శ్రీదేవి, ఫిషరీస్ మండల ఇంచార్జ్ లు నవీన్, లక్ష్మణ్, సరిత, పంచాయతీ కార్యదర్శి, వ్యవసాయ విస్తరణ అధికారి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగంపై ఆకస్మిక దాడులు - రూ.12,000 జరిమానా



నల్గొండ జిల్లా బ్యూరో నవంబర్ 7(విజన్ ఆంధ్ర): నల్గొండ మున్సిపాలిటీ పరిధిలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం పూర్తిగా నిషేధించబడిన విషయం తెలిసిందే. అయినప్పటికీ కొంతమంది వ్యాపారులు మరియు దుకాణదారులు నిబంధనలను ఉల్లంఘిస్తూ ప్లాస్టిక్ కవర్లను ఉపయోగిస్తున్నారని అందిన సమాచారం మేరకు మున్సిపల్ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో అనేక దుకాణాల నుండి నిషేధిత ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం చేసుకున్నారు. మొత్తం రూ. 12,000/- జరిమానా విధించబడింది. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకంపై ఇకపై మరింత కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. పౌరులు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములై, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా మానుకోవాలని మున్సిపల్ కమిషనర్ కోరారు. పునర్వినియోగపరచగల వస్తువులను ఉపయోగించడం ద్వారా శుభ్రమైన, పచ్చని నల్గొండ నిర్మాణానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సానిటరీ సూపర్ వైజర్ గడ్డం శ్రీనివాస్ , ట్రేడ్ లైసెన్స్ టీంలు జవాన్లు పాల్గొనడం జరిగింది.

## న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో లేబర్ కార్డుల పంపిణీ




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 07(విజన్ ఆంధ్ర): జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అమలు జరుగుతున్న అసంఘటిత రంగ కార్మికుల పథకం లో భాగంగా, భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు లేబర్ కార్డుల పంపిణీ కార్యక్రమం మహబూబాబాద్ జిల్లాలో నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సహకారంతో ఈ రోజు మహబూబాబాద్ రైల్వే స్టేషన్ ఎదురుగా గల భవన నిర్మాణ కార్మికుల అడ్డాలో అర్హులైన కార్మికులకు లేబర్ కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీ దాసరి నాగేశ్వరరావు ప్రధాన అతిథిగా పాల్గొని లేబర్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “భవన నిర్మాణ రంగంలో పనిచేసే ప్రతి కార్మికుడు తప్పనిసరిగా లేబర్ కార్డును పొందాలని, ఈ కార్డుతో కార్మికులు మరియు వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అందించే పలు రకాల లబ్ధులు చేరుతాయిని, ఏజెంట్లను ఆశ్రయించకుండా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదిస్తే, కార్మిక శాఖ అధికారులతో సమన్వయం చేసి కార్డులు సులభంగా అందిస్తాం,” అని పేర్కొన్నారు. అలాగే, నిర్మాణ రంగంలో నేరుగా లేదా పరోక్షంగా పనిచేసే అన్ని కార్మికులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ లేబర్ కార్డులు కార్మికులకు, వారి కుటుంబాలకు భద్రతను కల్పించే రక్షణ కవచాలుగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాజ్ కృష్ణ, న్యాయవాది మోహన్, కమ్యూనిటీ మీడియేషన్ వాలంటీర్ పిట్టల బుచ్చిరామారావు, పారా లీగల్ వాలంటీర్లు మేకల శ్రీనివాసు, కమటం యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## సంతోషి మాత దేవాలయ అభివృద్ధికి 50 వేల విరాళం అందజేత....




నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): నవంబర్ 07 కేంద్రంలోని ఓంనగర్ కాలనీ రోడ్ నెంబర్ 2 లో గల సంతోషిమాత దేవాలయనికి, అభివృద్ధి కొరకు కార్తిక శుక్రవారం నాడు నాగర్ కర్నూల్ పట్టణానికి చెందిన టాక్స్ కన్సల్టెంట్, వ్యాపారి గాజుల సురేష్ ,స్వాతి దంపతులు సంతోషిమాత ఆలయ కమిటీ సభ్యులకు దేవాలయంలో 50వేల రూపాయలు అందజేశారనీ ఆలయ ప్రధాన అర్చకులు అల్లాడి ప్రకాష్ శర్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతల సహకారంతో ఆలయ అభివృద్ధికి తోడ్పడుతున్న భక్తులకు అమ్మవారి కృపా కటాక్షాలు ఉంటాయని అన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు సురేష్ స్వాతి దంపతులను శాలువలతో,అమ్మవారి ప్రసాదాలు ఇచ్చి సత్కరించారు. కార్తీక మాసం పురస్కరించుకొని ఆంజనేయస్వామి, రామాలయం, సంతోషిమాత దేవాలయానికి కార్తిక దీపారాధనకు సరిపోను నువ్వుల నూనె డబ్బాలను అదే కాలానికి చెందిన బ్యాంక్ రిటైర్డ్ అధికారి పీ.విజయలక్ష్మి అందజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు భాగ్యమ్మ,శివకుమార్, రాజేశ్వరి,మొల్గర వేణు గోపాలరావు, నరసింహారావు, జీయర్, శ్రీనిధి, భక్తులు పాల్గొన్నారు.

## మెడికవర్ హాస్పిటల్స్ వరంగల్ లో విజయవంతమైన న్యూరోవాస్కులర్ శస్త్రచికిత్స



హన్మకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 7 ( విజన్ ఆంధ్ర ): మెడికవర్ హాస్పిటల్ వరంగల్ వైద్య బృందం మరోసారి అత్యాధునిక న్యూరో సర్జరీలో గొప్ప విజయాన్ని సాధించింది. 52 ఏళ్ల మహిళా వరలక్ష్మి కి ఎడమ ముందు మెదడు ధమని (ఆంటీరియర్ చేరెబ్రాల్ ఆర్టరీ)లో ఏర్పడిన పగిలిన అన్యూరిజం కారణంగా వచ్చిన సబ్-క్నాయిడ్ హీమరేజ్‌తో అత్యవసర పరిస్థితిలో 12 అక్టోబర్ 2025న ఆసుపత్రికి తీసుకువచ్చారు. రోగి పరిస్థితిని అత్యవసరంగా పరిశీలించిన న్యూరో సర్జరీ విభాగం, డా.టి. సంజయ్, కన్సల్టెంట్ న్యూరో సర్జన్ నేతృత్వంలో 13 అక్టోబర్ 2025న క్రానియోటమీతో అన్యూరిజం క్లిప్పింగ్ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించింది. ఈ శస్త్రచికిత్సలో డా. సంజయ్‌కు తోపాటు డా. యూనీస్, డా. కిషోర్, అనస్థీషియా నిపుణుడు డా. వాసు ప్రకాష్, క్రిటికల్ కేర్ ఇన్‌చార్జ్ డా. లక్ష్మీ దీపక్ పనిచేశారు. శస్త్రచికిత్స అనంతరం రోగి పూర్తిగా కోలుకుని, ఎటువంటి న్యూరోలాజికల్ లోపాలు లేకుండా సాధారణ ఆహారం తీసుకుంటూ పూర్తిస్థాయి కదలికలతో 25 అక్టోబర్ 2025న డిశ్చార్జ్ అయ్యారు. ఈ సందర్భంగా డా. టి. సంజయ్ మాట్లాడుతూ ప్రపంచ జనాభాలో సుమారు 3.5% మందిలో మస్తిష్క అన్యూరిజంలు కనిపిస్తాయి. అందులో కేవలం 1% మాత్రమే ‘ఆంటీరియర్ చేరెబ్రాల్ ఆర్టరీ ’లో ఏర్పడుతాయి. ఇవి చాలా అరుదైన మరియు అత్యంత ప్రమాదకరమైన కేసులు. సమయానికి గుర్తించడం మరియు వెంటనే శస్త్రచికిత్స చేయడం ప్రాణాపాయ పునరావృత రక్తస్రావాన్ని నివారించడంలో కీలకం” అని తెలిపారు. మెడికవర్ హాస్పిటల్ వరంగల్ సెంటర్ హెడ్ నమ్రత మాట్లాడుతూ ఇలాంటి అత్యంత క్లిష్ట న్యూరో సర్జరీలను విజయ వంతంగా నిర్వహించడం మా వైద్య బృందం నైపుణ్యానికి నిదర్శనం. వరంగల్ మరియు పరిసర ప్రాంత ప్రజలకు ప్రపంచస్థాయి న్యూరోసర్జరీ & క్రిటికల్ కేర్ సేవలు అందించడానికి మేం కట్టుబడి ఉన్నాం” అని పేర్కొన్నారు.

## ప్రిన్స్ సెలూన్ గ్రాండ్ ఓపెన్
### -మెన్స్, ఉమెన్స్ పార్లర్ వ్యవస్థాపకుడు ఫెరోజ్ ఖాన్
### - ఎంఐఎం 23వ వార్డు యువ నాయకుడు మహమ్మద్ ఇమ్రాన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 06 విజన్ ఆంధ్ర : ప్రిన్స్ సెలూన్ మెన్స్, ఉమెన్స్ పార్లర్ 2025 నవంబర్ 7 శుక్రవారం ప్రారంభించామని మెన్స్, ఉమెన్స్ పార్లర్ వ్యవస్థాపకుడు ఫెరోజ్ ఖాన్, 23వ వార్డుడు ఎంఐఎం యువ నాయకుడు అన్ననారు. శుక్రవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని ఎన్నేపల్లిలో టాటా మోటర్స్ ఎదురుగా ఉన్న గల్లీలో మెన్స్ ఉమెన్స్ సెలూన్ ను అంగరంగ వైభవంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వయం శక్తితో ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని తెలిపారు. యువతకు ఉద్యోగావకాశాలు కల్పించి ఆర్థికంగా ఎదుగుదలకు తోడ్పడుతున్నాయి స్పష్టం చేశారు. శుక్రవారం, 07 నవంబర్ 2025, మధ్యాహ్నం 3:00 గంటలకు యెన్నేపల్లి, క్యాఫే బ్రోంటో ఎదురుగా, హైదరాబాద్ రోడ్, వికారాబాద్ నందు ప్రారంభించామని అన్నారు. ఇక్కడ మీకు లభించే షైన్, స్టైల్, స్వాగ్ ం ప్రతి హెయిర్ కట్‌ను రాయల్‌గా మార్చేస్తుంది. బీర్డ్ ట్రిమ్, హెయిర్‌కట్, గ్రూమింగ్ అన్నీ లగ్జరీ టచ్‌తో తయారు చేస్తారు. ఓపెనింగ్ ఆఫర్: కట్టింగ్, షేవింగ్ కేవలం రూ. 99. రండి, మీ స్టైల్ మార్చుకోండి, రాయల్ ఫీల్ పొందండి. ఈ కొత్త ప్రారంభానికి సాక్ష్యమై, మనతో కలిసి ఈ వేడుకలో పాల్గొనండి. ఈ కార్యక్రమంలో షంషేర్ ఖాన్, షేరు ఖాన్, అఫ్సాన్, రహమాన్ సన్నిహితులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కొండ మల్లేపల్లి పోలీస్ స్టేషన్ ఆకస్మిత తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



నల్గొండ జిల్లా బ్యూరో నవంబర్ 7(విజన్ ఆంధ్ర): రోడ్డు ప్రమాదాల పైన ప్రత్యేక దృష్టి సారించి నివారణ చర్యలు తీసుకోవాలి. గ్రామ పోలీసు అధికారులు ప్రజలకు మెరుగైన సేవలు అందించే విధంగా పని చేయాలి. శాంతి భద్రతల పరిరక్షణకు అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలు అందుబాటులో ఉంటూ పని చేయాలి. దేవరకొండ సబ్ డివిజన్ పరిధిలో కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్ ఆకస్మిత తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ లో సిబ్బంది పని తీరు, పోలీసు స్టేషన్ పరిధిలోని పరిసరాలు,స్థితిగతులు గురించి యస్.ఐ ను అడిగి తెలుసుకుని రిసెప్షన్ మేనేజ్మెంట్, ఉమెన్ హెల్ప్ డెస్క్,స్టేషన్ రైటర్, లాక్ అప్, యస్. హెచ్.ఓ రూమ్ తదితర ప్రదేశాలు, సిబ్బందికి కేటాయించిన కిట్లను పరిశీలించడం జరిగింది. స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివరాలు,స్టేషన్ రికార్డ్ లు తనిఖీ చేసి కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని దర్యాప్తులో ఉన్న కేసులను సమగ్ర విచారణ చేపట్టి చట్టప్రకారం శిక్ష పడే విధంగా కృషి చేయాలని అన్నారు. గ్రామ పోలీసు అధికారులు ప్రతీ రోజు గ్రామానికి సందర్శించి ప్రజలతో మమేకం అవుతూ నేర నియంత్రణకు కృషి చేయాలని అన్నారు. ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని,ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు నేర నియంత్రణకు కృషి చేయాలని, బ్లూ కోల్ట్ , పెట్రో కార్ డ్యూటీ లో ఉన్నప్పుడు 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. పెట్రోలింగ్ సమయంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలని,స్టేషన్ పరిధిలో సీసీటీవీల ఏర్పాటుపై దృష్టి సారించి సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు,ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది పని చేయాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు అయిన గంజాయి,అక్రమ ఇసుక రవాణా, పిడియస్ రైస్ అక్రమ రవాణా,జూదం లాంటి వాటిపై ఉక్కుపాదం మోపాలని , అన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక నిఘా ఉంచాలని ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు,ఓవర్ స్పీడ్,ట్రిపుల్ డ్రైవింగ్,మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ మౌనిక ఐపీఎస్, సీఐ నవీన్ కుమార్ ఎస్.ఐ రమేష్ మరియు స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

## ముత్యాల పందిరి పల్లకిలో అనంత పద్మనాభుడు
### ఆలయ వ్యవస్థాపకుడు ఎన్ పద్మనాభం ఈవో టి నరేందర్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 7 విజన్ ఆంధ్ర : కృత్తికా నక్షత్రంలో చంద్రుడు పూర్ణుడై సంచరించుట వలన ఈ మాసానికి కార్తీక మాసమని పేరు. కార్తీక మాసమునకు సమానమైన మాసము, విష్ణుదేవునికంటే సమానమైన దేవుడు, వేదములకు సమానమైన శాస్త్రములు, గంగకంటే పుణ్యప్రథములైన తీర్థములు లేవన్నది పురాణ వచనం. కార్తీక మాసము అత్యంత పవిత్రమైంది. మహిమాన్వితమైంది. శివ కేశవులకి ప్రీతికరమైన మాసం. శుక్రవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని అనంతగిరిలో గల శ్రీ అనంతపద్మనాభ స్వామిని ముత్యాల పందిరి పల్లకిలో మాడ వీధుల గుండా శోభాయమానంగా మంగళ వాయిద్య నాదములతో ఊరేగించారు. భక్తులు అనంతపద్మనాభున్ని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన కరీంనగర్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్
### అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి

ఉమ్మడి కరీంనగర్ బ్యూరో నవంబర్ 07 (విజన్ ఆంధ్ర): కరీంనగర్ అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో కర్ర రాజశేఖర్ ప్యానల్ భారీ మెజార్టీతో 9 మంది సభ్యులు గెలుపొందారు. ముగ్గురు ఇతర సభ్యులతో సహా 12 మంది సభ్యులు చైర్మన్ గా కర్ర రాజశేఖర్ ఎన్నుకున్నారు. శుక్రవారం జిల్లాకు చెందిన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కర్ర రాజశేఖర్ కలిశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కర్ర రాజశేఖర్ కి శుభాకాంక్షలు తెలిపి అభినందించగా, కర్ర రాజశేఖర్ బ్యాంకు అభివృద్ధి కార్యాచరణ తదితర అంశాలపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లగా , వినియోగదారులకు, ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలని వారి విశ్వాసం మేరకు పని చేయాలని, బ్యాంకు అభివృద్ధికి ప్రభుత్వం పక్షాన పూర్తిగా సహకరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినట్లు కర్ర రాజశేఖర్ పేర్కొన్నారు.

## శిక్షణ పొందుతున్న మహిళలు వృత్తిలో నైపుణ్యం పొందాలి...
### జిల్లా అదనపు కలెక్టర్ అమరేందర్...

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర) నవంబర్ 07: భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాలు పురస్కరించుకొని స్థానిక సత్యసాయి మందిరంలో శ్రీ సాయి ప్రశాంతి ఛారిటబుల్ సేవా ట్రస్టు, సత్య సాయి సేవ సమితి ద్వారా మహిళలకు ఉచితంగా ఇస్తున్న మహిళా టైలరింగ్,మగ్గం వర్క్,జ్యూట్ బ్యాగుల తయారీ శిక్షణను శుక్రవారం నాడు జిల్లా అదనపు కలెక్టర్ అమరేందర్ ప్రత్యేకంగాపరిశీలించారు. శిక్షణ పొందుతున్న మహిళలతో సమావేశమై మాట్లాడుతూ మహిళలు సామాజిక సారథికి పునాది వేయాలని,ఆర్థికంగా కుటుంబ పోషణకు సిద్ధం కావాలని, పొందుతున్న శిక్షణలలో 100%పరిపూర్ణంగా నేర్చుకొని , వృత్తిలో గల నైపుణ్యతను ప్రతి ఒక్కరు పొందాలనిప్రత్యేకంగాసూచించారు. శిక్షణ అనంతరం సమాజానికి ప్రతి ఒక్కరు తోడ్పాటు కావాలని అన్నారు. ఈకార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి కన్వీనర్ హకీమ్ విశ్వ



ప్రసాద్,కమిటీ సభ్యులు బాలకృష్ణ,రంగారావు ట్రస్ట్ కార్యదర్శి ఎలిమే ఈశ్వరయ్య,శిక్షకురాలు సుమలత, పూజారి వావిలాల రాజశేఖర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ కాలేజీలకు సీఎం రేవంత్ వార్నింగ్

హైదరాబాద్ బ్యూరో చీఫ్, నవంబర్ 7( విజన్ ఆంధ్ర ): తమాషాలు చేస్తే.. తాట తీస్తా-సీఎం రేవంత్. ఏది పడితే అది చేస్తే ఊరుకోవాలా విడతల వారీగా నిధులు విడుదల చేస్తాం. విద్యార్థుల జీవితాలతో ఆటలాడితే ఉపేక్షించం-రేవంత్. కాలేజీలు మూసివేస్తామంటే ఊరుకునేది లేదు. విద్యను వ్యాపారం చేస్తామంటే కుదరదు-సీఎం రేవంత్. మీరు ఏ రాజకీయపార్టీతో అంటకాగుతున్నారో మాకుతెలుసు. సంఘాలు అంటూ పైరవీల కోసమే వస్తున్నారు. అరోరా కాలేజీ రమేష్‌కి ఎన్ని అనుమతులు ఇవ్వాలి-CM సహకరించాల్సిన వాళ్లే కాలేజీలు బంద్ చేశారు. వచ్చే ఏడాది ఎన్ని డొనేషన్లు తీసుకుంటారో చూద్దాం. రేపు ఫీజులు అడగకుండా ఉంటారా-సీఎం రేవంత్

## శాయంపేట పట్టణ ఆరోగ్య కేంద్ర మరమ్మతు పనులను పరిశీలించిన డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ అప్పయ్య



హన్మకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 7 ( విజన్ ఆంధ్ర ): శాయంపేట పట్టణ ఆరోగ్య కేంద్రం లో పై కప్పు నుండి నీటి లీకేజ్, పెచ్చులు ఊడడం, డ్రైనేజ్, మరియు ఇతర అత్యవసర పనుల గురించి జిల్లా కలెక్టర్ కి ఇటీవల విన్నవించారు. అందుకు అంగీకరించిన జిల్లా కలెక్టర్ 10 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. టీజీ ఎం ఐ డి సి ద్వారా చేస్తున్న పనులను ఈరోజు డీఎంహెచ్ఓ డాక్టర్ ఏ అప్పయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత కాంట్రాక్టర్ కు తగిన సూచనలు చేయడం జరిగింది. పేషెంట్లకు సంబంధించి సేవలు అందించే ఆసుపత్రిని మీ సొంత ఇంటిగా భావించిఅవసరమైన అన్ని పనులను నాణ్యతతో చేయాలని సూచించారు. అనంతరం పీహెచ్సీ లో అందుతున్న సేవలకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ మౌనికకు సూచనలు అందించడం జరిగింది. జిల్లా మాస్ మీడియా అధికారి వి. అశోక్ రెడ్డి పాల్గొన్నారు. ఎలైట్ ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పట్టణంలోని ప్రకాష్ రెడ్డి పేటలో తరచుగా సందర్శన చేయని ప్రాంతంలో ఉన్న ఎలైట్ ఆసుపత్రిని ఈరోజు డిఎంహెచ్ఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని ఓపి,ఐపి , ల్యాబ్ ,స్కానింగ్ తదితర విభాగములను పరిశీలించారు. దూరంలో పట్టికలోల్యాబ్ కు సంబంధించిన ఫీజుల వివరాలను కూడా ప్రదర్శించాలని, స్కానింగ్ కు సంబంధించిన రికార్డులను ఆన్లైన్లోతో పాటు ఆఫ్ లైన్ రికార్డులు కూడా సరిగా నిర్వహించాలని ఆదేశించారు.

## గెలుపు కోసం పోటుపడుతున్న గురుకులాల జట్లు



ములుగు నవంబర్ 07 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): ములుగు మండల జాకారంలో గ్రామంలో 11వ జోనల్ క్రీడలు రెండవ రోజు కొనసాగు తుండగా, ముఖ్య అతిథులుగా కాలేశ్వరం జోన్ జోనల్ అధికారి దేవసేన ములుగు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి చంద్రకళ, సీఐ సురేష్ సబ్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్,లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా క్రీడాకారులందరూ ఉపాధ్యాయ బృందం వందేమాతర గీతాన్ని దాదాపు 1100 మంది పాడి ఆకర్షన గానిలిచారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు మెమొంటో మెడల్ అందజేశారు. జాకారం గురుకుల డాక్టర్ సిహెచ్ రాములు ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించి క్రీడాకారులకు మందులు పంపిణీ చేశారు.

## గంజాయి నిందితుల అరెస్టు



తెలకపల్లి, నవంబర్ 7( విజన్ ఆంధ్ర) మండల కేంద్రంలో గంజాయికి బానిసలైన నిందితులను పోలీసులు అరెస్టు చేశారు డి.ఎస్.పి శ్రీనివాస్ యాదవ్, సీఐ అశోక్ రెడ్డి, ఎస్ఐ బి నరేష్, శుక్రవారం రాత్రి పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం నిర్వహించి కేసుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు స్థానికంగా, విజయ్ కి చెందిన వెంచర్లో నలుగురు యువకులు ఓ మైనర్ బాలుడు గంజాయి సేవిస్తుండగా సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలం వెళ్లి గంజాయి సేవిస్తున్న యువకులు గణేష్, నారాయణ, చరణ్, అంజిత్, మరో మైనర్ బాలుడిని అరెస్టు చేశారు, నిందితులు నాగర్ కర్నూల్ కు చెందిన రేణు కుమార్, విశ్వాస్ , వంశీ, సందీప్, ద్వారా గంజాయి కొనుగోలు చేసినట్లు తెలిపారు, నిందితులను కోర్టు ద్వారా రిమాండ్ కు తరలిస్తున్నట్లు తెలిపారు, అదేవిధంగా తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల శ్రద్ధ వహించి మత్తు పదార్థాలకు దూరంగా ఉంచాలని సూచించారు.

## శీతాకాల శిబిరం ముగింపు సమావేశం



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 07, (విజన్ ఆంధ్ర) ఆదిలా బాద్ జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల బోథ్ ఎన్ఎస్ఎస్ యూనిట్ –II ఆధ్వర్యంలో ముగింపు సమావేశం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో బోథ్ మాజీ జెడ్పిటిసి ముత్యం రెడ్డి మాట్లాడుతూ ఏడు రోజులు పిప్పల్ దరి గ్రామంలో ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరం కార్యక్రమాలు చాలా అభినందనీయమని అన్నారు, అంతేకాకుండా సమాజంలో సైబర్ నేరగాళ్లు పెరిగిపోయారని ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వ అడ్వకేట్ పంంద్రం శంకర్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే చదువుకుంటే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు అని అన్నారు . ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ బి శంకర్ ,SI శ్రీ సాయి , పిప్పలదరి మాజీ సర్పంచ్ బండారు శ్రీధర్ రెడ్డి స్వామి, గంగాధర్, బోజారెడ్డి, అల్లం రవి, సాయి కుమార్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ నగేష్ గారు అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ భూమి రక్షణకై జేఏసీ ఏర్పాటు చేయాలి

**కిబాల అందరి సమక్షంలో ట్రాన్స్లేట్ చేయించాలి**

**నా రాజీనామాకు కారణం కూడా అదే**

**ఎమ్మెల్యే తెర వెనుక రాజకీయం చేస్తున్నాడు**

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి**



జగిత్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 7 ( విజన్ ఆంధ్ర ) : జగిత్యాల జిల్లా కేంద్రంలోని బిజెపి పార్టీ ఆఫీసులో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి ప్రెస్ మీట్ నిర్వహించారు. పట్టణంలో సంచలనంగా 100 కోట్ల భూకబ్జా ఆరోపణలపై శ్రావణి స్పందించారు. తాను మున్సిపల్ చైర్ పర్సన్ గా ఉన్నప్పుడే పెట్రోల్ పంపు భూకబ్జా విషయంలో మాట్లాడితే తనను టార్గెట్ చేశారన్నారు. ఒక దశలో చైర్పర్సన్ గా తన రాజీనామాకు ఈ పెట్రోల్ పంపు వ్యవహారమే కారణమని అన్నారు. గతంలోనే రెండు మూడు సందర్భాల్లో తన రాజీనామా కు ముందు ఆ తర్వాత కూడా తాను మున్సిపల్ భూమి కబ్జాతో పాటు పెట్రోల్ పంప్ వ్యవహారం పై మీడియా సమావేశంలో ఏర్పాటు చేసి ప్రస్తావించినట్లు గుర్తు చేశారు. యావర్ రోడ్డు విస్తరణకై తొలి ప్రయత్నం గా మాస్టర్ ప్లాన్ ప్రకారం డివైడర్ కడుతున్న సందర్భంలో ఐదు ఫీట్లు ఆర్ అండ్ బి ఆఫీస్ సైడ్ అలైన్మెంట్ చేయించినట్లు తెలిపారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం డివైడర్ కడితే పెట్రోల్ పంపు విషయం బయటకు వస్తుందనిపంపు విషయం బయటకు వస్తుందని ఒత్తిడి తీసుకువచ్చారు. ఒక దశలో మొదలుపెట్టిన డివైడర్ నిర్మాణాన్ని సైతం మార్చి కట్టేలా చేసారు. కబ్జాలకు పాల్పడిన వారిని కాపాడేందుకు అప్పుడున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్ నన్ను నడిరోడ్డు పైన నిలబెట్టి ఇది మా వ్యక్తిగత విషయం నువ్వు తలదూర్చకని ఒత్తిడి తీసుకొచ్చారు. పెట్రోల్ పంపుకు అన్ని అనుమతులు ఉన్నట్లయితే ఆరోజు నా మీద ఒత్తిడి తీసుకురావడానికి కారణం ఏంటని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను ఉద్దేశిస్తూ మాట్లాడారు. నిజాలు తెలిసి కూడా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తెర వెనుక రాజకీయాలు చేస్తున్నారని,1948 సెప్టెంబర్ 17 న నిజాం పాలనా ముగిసి 1949 ఇండియన్ స్టాంప్ యాక్ట్ అమల్లోకి వస్తే 1952లో అసలు అమలులో లేని కిబాల ద్వారా స్థలం కొన్నట్టు ఏ విధంగా తెరపైకి వచ్చిందో అర్థం కావడం లేదు అన్నారు. ఈ విషయంలో ఇప్పటికే అధికారులపై పొలిటికల్ ప్రెజర్ ఉందని సందేహాత్మకంగా ఉన్న కిబాల పత్రాన్ని అందరి సమక్షంలో ట్రాన్స్లేట్ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు అప్పీల్ చేశారు. తాను చైర్ పర్సన్ గా ఉన్నప్పుడు ఈ వ్యవహారానికి సంబంధించి ఎలాంటి రికార్డులు మున్సిపల్ లో లభించలేదన్నారు. 40 ఏళ్ల రాజకీయ అనుభవం ఉన్న జీవన్ రెడ్డి గారు ఇప్పటికైనా ఈ వ్యవహారంపై మాట్లాడడం హర్షించదగ్గ విషయమని అయితే మున్సిపల్ ప్రభుత్వ భూముల రక్షణకై పార్టీలకు అతీతంగా కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. అవసరమైతే మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో ఒక జేఏసీ ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు. ప్రజల ఆస్తి ప్రజలకు చెందేలా చేయాలని ఇందుకు నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్న సహకారం ఉంటుందని తెలిపారు. ఇక ఇటీవల అర్బన్ ఇన్ఫ్రా డెవలప్మెంట్ ఫండ్స్ కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తే స్థానిక ఎమ్మెల్యే తానే తీసుకువచ్చినట్లుగా చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. అభివృద్ధి చేయండి హర్షిస్తాం కానీ మందికి పుట్టిన పిల్లల్ని తమ పిల్లలని చెప్పుకోవడం ఎంతవరకు కరెక్ట్ అన్నారు. జగిత్యాలను ఎడ్యుకేషనల్ హబ్ గా మార్చేందుకు ఎంపీ అరవింద్ అన్న కృషి చేస్తున్నారని అందులో భాగంగానే జగిత్యాలకు కేంద్రీయ విద్యాలయాన్ని తీసుకు వచ్చినట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నలువాల తిరుపతి,జగిత్యాల పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, జిల్లా ఉపాధ్యక్షులు మ్యాదరి అశోక్, బొడ్డు పెద్ద గంగారం, జిల్లా కార్యాలయ కార్యదర్శి జుంబర్తి దివాకర్, జిల్లా కార్యదర్శులు పాత రమేష్, సాంబారి కళావతి, సిరికొండ రాజన్న, గాదాసు రాజేందర్, మర్రిపల్లి సాగర్, ఇట్యాల రాము, కాశెట్టి తిరుపతి, గడ్డల లక్ష్మి, మామిడాల కవిత, బద్దెల గంగరాజం మరియు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి గ్రామస్థాయిలో పనిచేసే అధికారులే కీలకం, అదనపు కలెక్టర్ దేవ సహాయం



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర) నవంబర్ 07: గ్రామస్థాయిలో ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరిస్తూ ప్రజలకు నాణ్యమైన సేవలు అందిం చేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు గ్రామస్థాయి అధికారులే కీలకమని, సమాచార హక్కు చట్టం, గ్రామసభల నిర్వహణ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని నాగర్ కర్నూల్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవ సహాయం అన్నారు. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ డాక్టర్ మర్రి చె న్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ నుంచి మాస్టర్ ట్రైనర్ కృష్ణ గ్రామ సభల్లో పాల్గొనే గ్రామస్థాయి పనిచేసే వివిధ శాఖల అధికారులకు శుక్రవారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ సమావేశం మందిరంలో ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ దేవ సహాయం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామస్థాయి అధికారులు ప్రతి నెలా గ్రామ సభలు నిర్వహించి ప్రభుత్వం అమలు చేస్తున్న అ భివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు, ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించడ డమే కాకుండా సమస్యలను పరిష్కరిం చాల్సి పూర్తి బాధ్యత గ్రామస్థాయిలో పనిచేసే అధికారులకే ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. లైన్ డిపార్ట్ మెంట్లు అయిన పంచాయతీరాజ్, సంక్షేమ శాఖ, నీటిపారుదల, వ్యవసాయం, గ్రామీణా భివృద్ధిశాఖ, విద్య,వైద్య శాఖల నుంచి 35 మంత్రి గ్రామస్థాయి సిబ్బంది శిక్షణ కార్య క్రమంలో పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు, పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు,లైన్ డిపార్ట్ మెంట్ సిబ్బందితోపాటు సెం టర్ ఆఫ్ ఎక్సలెన్స్ సహాయ కార్యనిర్వహణ అధికారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో స్థానిక ప్రియదర్శిని స్టేడియంలో హాకీ క్రీడ శతాబ్ది ఉత్సవాలు

**ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 07, (విజన్ ఆంధ్ర) భారత దేశంలో హాకీ క్రీడ ప్రారంభమై 100 ఏళ్లు పూర్తైన సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో స్థానిక స్థానిక ఇందిరా ప్రియదర్శిని క్రీడా ప్రాంగణంలో శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ధ్యాన్‌చంద్ విగ్రహానికి కలెక్టర్ పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం “హాకీ ఇండియా శతాబ్ది లోగో”ను ఆవిష్కరించి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, హాకీ భారత క్రీడల గౌరవ చిహ్నం. క్రమశిక్షణ, దేశభక్తి, సమన్వయ భావనను ప్రతిబింబించే ఆట అని తెలిపారు. యువత క్రీడలలో చురుకుగా పాల్గొని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జిల్లాలో క్రీడాభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తోందని తెలిపారు. జిల్లాలోనూ హాకీ క్రీడలో పలువురు జాతీయస్థాయిలో ప్రతిభ చాటినట్లు గుర్తుచేశారు. ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహిస్తామని అన్నారు. అనంతరం జిల్లా హాకీ అభివృద్ధికి విశేష కృషి చేసిన సీనియర్ హాకీ క్రీడాకారులను కలెక్టర్ శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడాశాఖ అధికారి శ్రీనివాస్, హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, ఏ టి డి ఓ నిహారిక, గిరిజన క్రీడల అధికారి పార్థసారథి, కోచ్‌లు, అధికారులు, క్రీడా పాఠశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు కోనంకి ఆధ్వర్యంలో అన్నదానం



అనంతపురం టౌన్, నవంబర్ 7 (విజన్ ఆంధ్ర): అనంతపురం రూరల్ మండలం పరిధిలోని ఎ.నారాయణపురం లో వెలసిన శ్రీ శ్రీ శ్రీ అనంత వీరాంజనేయ స్వామి దేవాలయంలో శనివారం కార్తీకమాస మహోత్సవం లక్ష దీపాలంకరణ లో భాగంగా నగరానికి చెందిన శ్రీ భైరవ బొప్పాయి నర్సరీ నిర్వాహకులు కోనంకి సత్యనారాయణ అలివేలమ్మ దంపతుల ఆధ్వర్యంలో నారాయణ సేవ (అన్నదానం) మరియు పూల అలంకరణ జరుగుతుందని భక్తాదులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి దీవెనలు పొందాలని ఆలయ నిర్వహణ తెలిపారు. ఈ సందర్భంగా అన్నదాన పూల అలంకరణ నిర్వాహకులు కోనంకి సత్యనారాయణ మాట్లాడుతూ తాము స్వామివారికి సేవ చేయాలనే ఉద్దేశంతో ఈ పూల అలంకరణ అన్నదాన కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని గుడికి రంగులు మా ఆధ్వర్యంలో వేయడం చాలా సంతోషకరమని భవిష్యత్తులో కూడా ఈ కార్యక్రమాన్ని కొనసాగిచ్చే విధంగా ముందుకు వెళ్తామని కోనంకి సత్యనారాయణ స్పష్టం చేశారు. భక్తాదులు మాట్లాడుతూ కోనంకి సత్యనారాయణ దంపతులు ఆధ్వర్యంలో భారీ ఎత్తున దేవాలయానికి రంగులతో మొదలుకొని వివిధ రకాల పూల అలంకరణను అదేవిధంగా భారీ ఎత్తున కార్తీక మాస మహోత్సవానికి వచ్చే భక్తులకు అన్నదనాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని ఆయనను ఆయన కుటుంబానికి స్వామివారి ఆశీస్సులతో సుఖ సంతోషాలతో జీవించాలని భక్తాదులు ఆకాంక్షించారు.

## ఆదిలాబాద్‌లో నేర్చుకోవడానికి, పని చేయడానికి విస్తారమైన అవకాశాలు


**- జిల్లా కలెక్టర్ రాజార్షి షా**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 07, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో పని చేయడానికి, నేర్చుకోవడానికి విస్తారమైన అవకాశాలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ రాజార్షి షా అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ శిక్షణలో భాగంగా జిల్లా పర్యటన పూర్తి చేసుకున్న ఐఏఎస్, ఐఆర్ఎస్, ఐపీఎస్, ఐఇఎస్, ఐఎస్ఎస్ అధికారుల బృందానికి వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు పర్యవేక్షణ పకడ్బందీగా జరుగుతోందని తెలిపారు. జిల్లాలోని పాఠశాలల్లో ముఖ హాజరు సిస్టమ్ ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు చేస్తున్నామన్నారు. ముక్రా (కే) గ్రామం దేశవ్యాప్తంగా ఆదర్శ గ్రామంగా నిలిచిందని, అక్కడి ఇన్నోవేటివ్ ఆలోచనలు ఇతర ప్రాంతాలకు ప్రేరణగా మారుతున్నాయని చెప్పారు. జిల్లా పర్యటనలో చేసిన విలేజ్ స్టడీ అధికారులు భవిష్యత్తు ప్రణాళికల్లో ఉపయోగపడుతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. శిక్షణలో పాల్గొన్న అధికారులందరికీ ఆల్ ది బెస్ట్ అని తెలిపారు. అంతకుముందు శిక్షణ బృందంలోని పలువురు అధికారులు మాట్లాడుతూ, పర్యటనలో విలువైన అనుభవం పొందినట్లు తెలిపారు. జిల్లా యంత్రాంగం అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. పర్యటన సందర్భంగా అధ్యయనం చేసిన అంశాలపై పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి ప్రశాంత్ బాజీరావ్ పాటిల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, శిక్షణ కలెక్టర్ సలోని చాబ్రా, కోఆర్డినేటర్ స్వామి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## దేశభక్తి స్ఫూర్తి మంత్రం ‘వందేమాతరం’

**వందేమాతరం గేయ 150వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సామూహిక గేయాలాపన కార్యక్రమం**



కడప,నవంబర్ 7: (విజన్ ఆంధ్ర) యావత్ భారతావనిలో దేశభక్తిని నింపే స్ఫూర్తి మంత్రం వందేమాతర గేయం అని జిల్లా ఇంచార్జి రెవెన్యూ అధికారి వెంకటపతి పేర్కొన్నారు. వందేమాతరం గేయ రచన చేసి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జిల్లా కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో శుక్రవారం ‘వందేమాతరం’ సామూహిక గేయాలాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఇంచార్జి రెవెన్యూ అధికారి వెంకటపతి తోపాటు గురుకుల విద్యాలయాల జిల్లా కో ఆర్డినేటర్ ఉదయశ్రీ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాకవి బంకిమ్ చంద్ర చటర్జీ రచించిన వందేమాతరం గీతం స్వాతంత్ర్య ఉద్యమంలో కాలంలో కోట్లాది మంది భారతీయుల్లో దేశభక్తి స్ఫూర్తి నింపిందన్నారు. ఇప్పటికీ దేశ వ్యాప్తంగా అదే గీతాన్ని ప్రతి విద్యాలయాల్లో ప్రథనా గీతంగా అలపిస్తున్నారన్నారు. వందేమాతరం అనేది మన దేశం పట్ల ఉన్న గౌరవం, ప్రేమ, సేవాస్ఫూర్తికి ప్రతీక అన్నారు. దేశ భక్తిని, జాతీయ స్ఫూర్తిని పెంపొందించే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అంతా ఏకమై వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఈ దేశభక్తి గీతం ఉద్యోగుల్లో కూడా జాతీయత భావాన్ని, ఐక్యతను మరింత పెంపొంది స్తుందని కొనియాడారు ఈ సందర్భంగా భారత్ మాతా కి జై అంటూ పోలీస్ అధికారులు, సిబ్బంది నినదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపధికల్పన అధికారి సురేష్ కుమార్, ఏ.ఓ. విజయ్ కుమార్, కలెక్టరేట్ లోని వివిధ సెక్షన్ల సూపరిన్టెండెంట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## వందే మాతరం గీతం 150 ఏళ్ల వేడుకల్లో భాగంగా కలెక్టరేట్‌లో సామూహిక గీతాలాపన

**జాతీయ గేయం దేశ భక్తికి ప్రతీక: జిల్లా కలెక్టర్ రాజార్షి షా**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,నవంబర్ 07,( విజన్ ఆంధ్ర ):జాతీయ గేయం “వందే మాతరం” రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, కలెక్టరేట్‌లో శుక్రవారం ఉదయం ఘనంగా సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజార్షి షా పాల్గొని అధికారులతో కలిసి వందే మాతరం గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, “వందే మాతరం” భారత స్వాతంత్ర్య ఉద్యమానికి ఆత్మలాంటిదని, స్వాతంత్ర్య సమరయోధుల్లో దేశభక్తిని జ్వాలంతం చేసిన గీతమిదేనని పేర్కొన్నారు. దేశ చరిత్రలో వందే మాతరం గీతం ప్రాధాన్యత అపారమైందని, ప్రతి భారతీయుడి హృదయంలో దేశాభిమానాన్ని మేల్కొలిపిన శక్తి ఈ గీతమే అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా వందేమాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించబడిందని కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, వివిధ సంస్థల్లో అధికారులు, సిబ్బంది సామూహికంగా పాల్గొని వందే మాతరం గీతాన్ని ఆలపించారని తెలిపారు. మహాకవి బంకిమ్ చంద్ర ఛటర్జీ భారతీయ సంస్కృతికి చేసిన సేవలు చిరస్మరణీయమని కలెక్టర్ కీర్తించారు. ఈ గీతం ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని మరింతగా పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాజేశ్వర్, శ్యామల దేవి, శిక్షణ కలెక్టర్ సలోని చాబ్రా, ఆర్డీఓ స్రవంతి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సోయా రైతులను ఇబ్బంది పెడుతున్న మార్కెట్ అధికారులు..

**రైతులకు అండగా జాగృతి నాయకులు వేణుగోపాల్ యాదవ్**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 07, (విజన్ ఆంధ్ర) ఆరుగాలం కష్టపడి పండించిన పంట అదిక వర్షానికి రంగు మారటంతో కొనుగోలు చేయకుండా ప్రైవేటు వ్యాపారాలకు అమ్ముకోవాలని సూచిస్తున్న అధికారులు, కలెక్టర్ ను కలిసిన రైతులు సానుకూలంగా స్పందించిన కలెక్టర్, కొంతమేర సడలింపు ఇవ్వాలని తక్షణమే అధికారులకు సూచించిన కలెక్టర్..

# మహిళా క్రికెటర్ శ్రీ చరణికి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రోత్సాహకం

**రూ.2.5 కోట్ల నగదు నజరానా**
**ఇంటి నిర్మాణం కోసం 1000 చ.గ. స్థలం**
**గ్రూప్ 1 ఉద్యోగం ఇవ్వాలని సీఎం నిర్ణయం**
**మర్యాదపూర్వకంగా క్యాంపు కార్యాలయంలో సీఎం చంద్రబాబును కలిసిన శ్రీచరణి**
**మహిళా క్రికెటర్ కు పుష్ప గుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికిన మంత్రి నారా లోకేశ్**



అమరావతి/కడప,నవంబర్ 7 (విజన్ ఆంధ్ర:)మహిళా క్రికెట్ వరల్డ్ కప్ విజేత, టీమిండియా సభ్యురాలైన తెలుగమ్మాయి శ్రీ చరణికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భారీ నజరానా ప్రకటించారు. శ్రీ చరణికి రూ. 2.5 కోట్ల నగదు బహుమతి ఇవ్వాలని సీఎం నిర్ణయించారు. దీంతో పాటు ఇల్లు నిర్మించుకునేందుకు కడపలో 1000 చ.గ. స్థలం కేటాయిస్తున్నట్టు తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం లో గ్రూప్ 1 అధికారిగా ఉద్యోగం కూడా కల్పిస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. శుక్రవారం సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును, మంత్రి నారా లోకేష్‌ను క్రికెటర్ శ్రీ చరణి మర్యాద పూర్వకంగా కలిశారు. ఉమెన్ వరల్డ్ కప్ గెలుచుకున్న ఆనందక్షణాలను సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌తో శ్రీ చరణి పంచుకున్నారు. తనకు మద్దతుగా నిలిచినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ శ్రీ చరణిని అభినందించారు. ఉమెన్ వరల్డ్ కప్ గెలుచుకోవడం ద్వారా భారత దేశ మహిళల సత్తా చాటారని, మహిళా క్రీడాకారులకు ఆదర్శంగా నిలిచారని సీఎం అన్నారు. భవిష్యత్‌లో మరిన్ని విజయాలు భారత జట్టుకు అందించాలని అభిలషించారు. ఈ సందర్భంగా శ్రీ చరణి మహిళా క్రికెటర్లు సంతకాలు చేసిన టీ షర్ట్ ను ముఖ్యమంత్రికి అందించారు. దానిని ఆప్యాయంగా స్వీకరించిన ముఖ్యమంత్రి శ్రీచరణి బృందం భవిష్యత్ లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. శ్రీ చరణితో పాటు ముఖ్యమంత్రిని కలిసిన వారిలో మహిళా క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ కూడా ఉన్నారు. అంతకుముందు గన్నవరం ఎయిర్ పోర్టులో శ్రీ చరణికి ఘన స్వాగతం పలికిన మంత్రులు అనిత, సవిత, సంధ్యారాణి, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కేశినేని చిన్ని, కార్యదర్శి సానా సతీష్, శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు ఆమెతో పాటు సీఎం క్యాంప్ కార్యాలయానికి వచ్చారు. క్యాంపు కార్యాలయంలో మంత్రి నారా లోకేష్ శ్రీ చరణికి స్వాగతం పలికారు.

# కట్ల శేఖర్ రెడ్డి సిద్ధార్థ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం







శేరిలింగంపల్లి.నవంబర్ 7 (విజన్ ఆంధ్ర): సొంత నిధులతో ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నటువంటి యువ నాయకుడు కట్ల శేఖర్ రెడ్డి.. యువ నాయకులలో ఇలాంటి సేవా గుణం ఉండటం అభినందనీయం, వీ జగదీశ్వర్ గౌడ్.ఇందిరానగర్ బస్తీ ప్రజలకు తక్కువ మొత్తంలో పెద్ద లాభాలు, పోస్ట్ ఆఫీస్ స్కీముల పట్ల అవగాహన.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, జన్మదిన శుభ సందర్భంగాహొ శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ లోని ఇందిరానగర్ అభయఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలోహొ కట్ల శేఖర్ రెడ్డి, మరియు సిద్ధార్థ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఇందిరానగర్ బస్తి ప్రజలకు, జనరల్ పిజిషన్, ఆర్థోపెడిక్, ఈ ఎన్ టి, డెంటల్, వంటి వైద్య నిపుణులతో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ వీ జగదీశ్వర్ గౌడ్, విచ్చేసి మెగా ఉచిత వైద్య కార్యక్రమాన్ని ప్రారంభించారు, వీ జగదీశ్వర్ గౌడ్, కార్యక్రమాన్ని ఉద్దేశించి యువ నాయకులలో ఇలాంటి సేవా గుణం ఉండటం అభినందనీయం కాంగ్రెస్ పార్టీలో తనకు ఏలాంటి పదవులు లేనప్పటికీ తన సొంత నిధులతో ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నటువంటి యువ నాయకుడు కట్ల శేఖర్ రెడ్డి, అంటూ అభినందించారు. ఈ సందర్భంగా కట్ల శేఖర్ రెడ్డి, మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాలకు నాణ్యమైన వైద్యం అందించి, వైద్యం పట్ల అవగాహన కల్పించడం కోసం ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడమైనది, అలాగే చందానగర్ పోస్ట్ ఆఫీస్ సిబ్బంది ఈ కార్యక్రమంలో భాగస్వాములై పేద బలహీన వర్గాలకు పోస్ట్ ఆఫీస్ స్కీముల పట్ల అవగాహన కల్పిస్తూ ఇందిరానగర్ బస్తీ ప్రజలకు తక్కువ మొత్తంలో పెద్ద లాభాలు ఉండే స్కీములనుహొఅర్థమయ్యేలా వివరిస్తూ వారి బాధ్యతను మాతో పాటు కలిసి సేవా గుణంతో ముందుకు వచ్చినటువంటి చందానగర్ పోస్ట్ ఆఫీస్ సిబ్బందికి మరియు మదినగూడ సిద్ధార్థ హాస్పిటల్ వైద్య నిపుణులకు సిబ్బందికి, కృతజ్ఞతలు తెలిపారు, తదనంతరం ఇందిరానగర్ బస్తీ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో కలిసి ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, జన్మదిన వేడుకలను కేక్ కట్ చేయించి, విద్యార్థులతో కలిసి ఉత్సాహంగా జరుపుకున్నారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రఘుపతి రెడ్డి, కురిటి వెంకట్రావు, శివరాత్రి యాదయ్య,యూత్ కాంగ్రెస్ చందానగర్ 110 డివిజన్ ప్రెసిడెంట్ మధు కుమార్, ఇందిరానగర్ బస్తీ వాసులు పాల్గొన్నారు..

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో మీనాక్షి నటరాజన్‌తో కలిసి ప్రచారం చేసిన ఆత్రం త్రం సుగుణక్క



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 07, (విజన్ ఆంధ్ర) జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యంగా టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క శుక్రవారం రాజీవ్ నగర్, గంగానగర్, కార్మికనగర్ ప్రాంతాల్లో ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెతో పాటు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ పాల్గొన్నారు. ఇద్దరూ కలిసి శ్రీరామ్ నగర్‌లో గడపగడపకు తిరుగుతూ ప్రజలతో సమావేశమయ్యారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న గృహలక్ష్మి, చెయూత, రైతు భరోసా, విద్యా వృద్ధి వంటి పథకాలను వివరించారు. ప్రజల మద్దతుతో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగవంతం చేయగలమని, ప్రతి కుటుంబం వరకు సంక్షేమం చేర్చడమే కాంగ్రెస్ లక్ష్యమని సుగుణక్క పేర్కొన్నారు. హస్తం గుర్తుకు ఓటు వేసి నవీన్ యాదవ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ, ప్రతి ఓటరిని ప్రత్యక్షంగా కలసి కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ప్రజలతో అనుబంధం కలిగి ఉండటం ద్వారానే పార్టీ బలం పెరుగుతుందని ఆమె అన్నారు.ప్రచార కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పెంట్లవెల్లి పోలీస్‌స్టేషన్లో ఘనంగా వందేమాతరం 150 ఏళ్ల వేడుకలు

## వందేమాతరం గేయాన్ని పాడి దేశభక్తిని చాటుకున్న, ఎస్సై రామన్ గౌడ్, సహా పోలీసులు



కొల్లాపూర్ నవంబర్ 7 (విజన్ ఆంధ్ర) : నాగర్ కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి మండల కేంద్రంలో ఉన్న పోలీస్ స్టేషన్లో శుక్రవారం ఎస్సై రామన్ గౌడు స్టేషన్ పోలీసులు వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రామన్ గౌడ్ మాట్లాడుతూ, స్వరాజ్యం – స్వదేశీ – సమైక్యత అనే నినాదంతో జరిగిన ఈ కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు. దేశ వ్యాప్తంగా ఉదయం 10 గంటలకు ఏకకాలంలో వందేమాతరం గేయాన్ని ఆలపించాలని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు, పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్ తో సహ ఇతర కార్యాలయంలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులు అధికారులు సమూహగానంగా వందేమాతరం పూర్తి గేయాన్ని గానం చేసి దేశభక్తిని ప్రతిబింబించారు. అదే విధంగా హెడ్‌మాస్టర్ ఎంఈఓ పి. ఇమ్మాన్యుయేల్ మాట్లాడుతూ, వందేమాతరం గేయం స్వాతంత్ర్య పోరాట సమయంలో దేశాన్ని ఒక తాటిపైకి తెచ్చిన శక్తి వందేమాతరం గేయానికి ఉందన్నారు. అలాగే భావి తరాలు ఈ గేయం గొప్పతనాన్ని తెలుసుకోవాలి” అని ఆయన పేర్కొన్నారు. కశ్మీరు నుంచి కన్యాకుమారి వరకూ దేశాన్ని ఏకం చేసిన ఈ గేయం మనకు గర్వకారణం అని. శుక్రవారం విద్యార్థులు గానం చేసిన వందేమాతరం వారి దేశభక్తిని ప్రతిఫలించింది అని అన్నారు. విద్యార్థులు దేశభక్తి నినాదాలతో కొల్లాపూర్ ఆర్ ఐ డి పాఠశాల ప్రాంగణాన్ని మారుమోగించారు అని ఉపాధ్యాయులు కూడా కార్యక్రమంలో చురుకుగా పాల్గొని తమ గౌరవాన్ని వ్యక్తం చేశారు అన్నారు. ఈ కార్యక్రమం చివరగా అందరూ కలిసి జైహింద్” నినాదంతో వేడుకలను ముగించారు. ఈ వందేమాతరం కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు పోలీసులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కళా రంగాల్లోనూ ప్రతిభ చాటాలి

## పేటలో అట్టహాసంగా యువజనోత్సవాలు



నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 7 (విజన్ ఆంధ్ర): విద్యార్థులు చదువు, క్రీడలతో పాటు కళా రంగాలలోనూ రాణించి ప్రతిభ చాటాలని జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి ఎం.ఏ. రషీద్ అన్నారు. జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎస్.ఆర్ (పోలేపల్లి) గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి యువజనోత్సవాలలో భాగంగా జిల్లా స్థాయి యువ కళాకారుల ఎంపిక / సైన్స్ మేళా నిర్వహించారు. ముందుగా వందేమాతర గీతం 150 వ వార్షికోత్సవం పురస్కరించుకుని అందరూ సామూహిక వందే మాతరం గీతాన్ని ఆలపించారు. తర్వాత స్వామి వివేకానంద చిత్ర పటానికి పూజలు చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. డీ .వై.ఎస్. ఓ వెంకటేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి హాజరైన డీ.పీ.ఆర్.వో. రషీద్ మాట్లాడుతూ జిల్లా యువజన క్రీడల శాఖ అధికారిగా వెంకటేశ్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు చేస్తూ వచ్చారని, ఓ వైపు విద్యార్థులను క్రీడా రంగాలలో ప్రోత్సహిస్తూనే మరో వైపు యువ కళాకారులను ఎంపిక చేసి రాష్ట్ర జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని వారు ప్రతిభ చాటేలా తర్ఫీదు ఇస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా సైన్స్ అధికారి భాను ప్రకాష్ మాట్లాడుతూ.. విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. వక్త నారాయణరెడ్డి మాట్లాడుతూ.. స్వామి వివేకానందుడిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థుల కుటుంబాలన్నీ రైతు కుటుంబాలేనని, అలాంటి కుటుంబాల నుంచి వచ్చిన విద్యార్థులు కష్టపడి చదవాలని, చదువుతోపాటు ఇలాంటి కళా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని కోరారు. దేశం ముందు, కుటుంబం తర్వాత అనే నైజంతో నేటి యువత ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. తాము చదువుకునే రోజుల్లో ఇలాంటి కార్యక్రమాలు ఏవీ లేవని, కానీ ప్రస్తుతం చదువు, ఆటలు, కళలు ఇలా ఎన్నో అంశాలు నేర్చుకునే అవకాశం నేటి విద్యార్థులకు ఉందని, ప్రభుత్వ పాఠశాలలలో చదువుకునే విద్యార్థులు ఎంతో అదృష్టవంతులు అని ఆయన కొనియాడారు. వివేకానందుడు అంటే వివేకం ఆనందం కలిసిన యువకుడు అని చెబుతూ.. వివేకం ఉంటేనే ఆనందం వస్తుందని వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న పి.ఆర్.టి.యు. జిల్లా అధ్యక్షుడు యాదగిరి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు ఇలాంటి సైన్స్ మేళా, కళాకారుల ఎంపిక కార్యక్రమాలలో పాల్గొని తమ ప్రతిభ చాటాలని సూచించారు. విద్యార్థుల పరంగా నిర్వహించే కార్యక్రమాలన్నింటికీ తమ ఉపాధ్యాయ సంఘం తరపున సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని భరోసా ఇచ్చారు. అనంతరం విద్యార్థులకు నృత్యం, చిత్రలేఖనం, వ్యాసరచన, సైన్స్ ఫెయిర్ ఎంపిక పోటీలను నిర్వహించగా పోటీలలో పాల్గొన్న జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు తమ తమ అంశాలలో చక్కటి ప్రతిభ కనబర్చారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గెజిటెడ్ హెచ్.ఎం. ల సంఘం అధ్యక్షులు నిజాముద్దీన్, తపస్ జిల్లా కార్యదర్శి నరసింహ,బాల కేంద్రం సూపరింటెండెంట్ మహిపాల్ రెడ్డి, సిబ్బంది, వ్యాయామ ఉపాధ్యాయులు సాయి, ఫర్వీన్ బేగం, అనంత సేన, అక్తర్ పాషా, మౌలానా, న్యాయ నిర్ణేతలు సంగ నర్సింహులు, నర్సప్ప, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# కోస్గి బాలికల వసతి గృహాన్ని సందర్శించిన అసిస్టెంట్ డైరెక్టర్



నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 7 (విజన్ ఆంధ్ర): నారాయణ పేట జిల్లా కోస్గి సాంఘిక సంక్షేమ శాఖ బాలికలు, బాలుర వసతి గృహాలను షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్( హైదరాబాద్) ఎస్. సుబ్బ లక్ష్మి శుక్రవారం ఉదయం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కోస్గి బాలికల వసతి గృహంలో వంటగదిని, నిత్యాసర సరకులను, మరుగు దొడ్లు,స్నానపు గదులను పరిశీలించారు. విద్యార్థులకు వండిన అల్పాహారాన్ని పరిశీలించారు.అనంతరం వసతి గృహ విద్యార్థినుల తో కలిసి అల్పాహారం తిన్నారు. తర్వాత గుండుమల్ లోని బాలుర వసతి గృహాన్ని కూడా ఆమె సందర్శించి పరిశీలన చేశారు. అనంతరం ఆమె నారాయణ పేట కలెక్టరేట్‌లో గల షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ కార్యాలయాన్ని తనిఖీ చేసి కార్యాలయ రికార్డులు, ఉద్యోగుల హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా అసిస్టెంట్ డైరెక్టర్ సుబ్బ లక్ష్మి మాట్లాడుతూ పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌కు సంబంధించి విద్యార్థుల బ్యాంక్ ఖాతాల సీడింగ్‌ను సంబంధిత కళాశాలలకు హెచ్ డ.బ్ల్యు.ఓ. లను వినియోగించడం ద్వారా, బ్యాంకు ఖాతాల సీడింగ్, ఆధార్ సీడింగ్‌లను త్వరగా ఖచ్చితంగా చేయడానికి ఫాలో అప్ చేయాలని నారాయణపేట జిల్లా షెడ్యూలు కులాల అభివృద్ధి శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్ ను ఆదేశించారు.అలాగే ప్రీమెట్రిక్ హాస్టళ్లకు సంబంధించి స్కాలర్‌షిప్‌ల మంజూరు కోసం హాస్టళ్లకు మ్యాప్ చేసిన ప్రీమెట్రిక్ విద్యార్థుల లక్ష్యాన్ని సంబంధిత పాఠశాలలకు హెచ్.డబ్ల్యు.ఓ.లను నియమించడం ద్వారా పూర్తి చేయాలని సూచించారు. ఈపాస్ లాగిన్‌లో విద్యార్థుల పునరుద్ధరణకు వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కోస్గి బాలికల హాస్టల్‌లో టాయిలెట్ల మరమ్మతులు మరియు విద్యుత్ వైరింగ్‌కు సంబంధించిన చిన్న పనులకు సంబంధించిన మరమ్మతు పనులను చేపట్టాలని అబ్దుల్ ఖలీల్ కు తెలిపారు. నారాయణ పేట జిల్లా ఆవిర్భావం తర్వాత నారాయణపేటలో ఎస్సీ,ఎస్టీ కళాశాల వసతి గృహం లేనందున కళాశాల హాస్టళ్లకు ప్రతిపాదనలు పంపించాలని ఖలీల్ కు సూచించారు. కళాశాల విద్యార్థుల డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని, విద్యుత్, టాయిలెట్లు మరియు ఇతర పనులతో సహా అన్ని హాస్టళ్ల మరమ్మతులకు సంబంధించిన పూర్తి అంచనాలను విడిగా అందిస్తే తద్వారా పనులు చేపట్టడానికి, కలెక్టర్‌కు పరిపాలనా అనుమతులు అందేలా చూసుకోవడానికి 2005–26 గాను అవసరమైన అంశాలను గుర్తించడం ద్వారా వస్తువుల కోసం డీపీసీ నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వసతి గృహ వార్డెన్లు,ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# యావత్ భారతాన్ని ఏకం చేసిన “వందేమాతరం”

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య



మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 07,(విజన్ ఆంధ్ర): యావత్ భారతాన్ని ఏకం చేసి భారతీయులందరిలో స్వాతంత్ర కాంక్షను రగిలించిన గీతం “వందేమాతరం” అని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య అన్నారు. వందేమాతర గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో భాగంగా బంకిం చంద్ర చటర్జీ రచించిన వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకుందని, స్వాతంత్ర సమరంలో భారతీయులందరినీ ఏకం చేసిందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, అన్ని ప్రభుత్వ/ స్థానిక సంస్థల/ ఎయిడెడ్/ ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలలలో సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ. పిన్న రాజేశ్వర్, కలెక్టరేట్ సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ నవీన్ యాదవ్ గెలుపుకై ప్రచారం చేస్తున్న రాష్ట్ర మంత్రి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, బీసీ ఐక్యవేదిక

## తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్







శేరిలింగంపల్లి. నవంబర్ 7 ( విజన్ ఆంధ్ర): యూసుఫ్ గూడా ఎర్రగడ్డ కళ్యాణ్ నగర్ కృష్ణానగర్ వివిధ ప్రాంతాలలో ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీనీ గెలిపించాలని కోరారు. నవీన్ యాదవ్ ప్రతినిత్యం ప్రజలలో ఉంటూ ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకుంటూ ఎవరికి ఏ ఆపద వచ్చినా అందరికీ అండదండగా ఉంటూ అందరివాడు అనిపించుకుంటాడు నవీన్ యాదవ్. జూబ్లీహిల్స్ అభివృద్ధి చెందాలంటే నవీన్ యాదవ్ నీ గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్, బిసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ గౌడ్, పాములేటి యాదవ్, ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం ప్రధాన కార్యదర్శి డబ్బు కొట్టు హరిబాబు యాదవ్, గొర్రెల మేకల సహకార సంఘాల జిల్లా అధ్యక్షులు మధు యాదవ్, సినిమా ఆర్టిస్ట్ లక్ష్మీనారాయణ యాదవ్, మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు మరియు బిసి, ఎస్సీ ఎస్టీ మైనార్టీ కుల సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు

## లంచం తీసుకుంటూ ఏసీబికి పట్టుబడిన ఆసిఫాబాద్ పౌర సరఫరాల అధికారులు



అసిఫా బాద్,, నవంబర్ 07, (విజన్ ఆంధ్ర) ఫిర్యాదుదారునికి చెందిన లారీలలో లోడ్ చేయబడిన పిడిఎస్ బియ్యాన్ని అతని గోదాం నుండి ఆసిఫాబాద్‌లోని పౌర సరఫరాల గోదాముకు రవాణా చేసేందుకు రూ. 75,000/-లంచం స్వీకరిస్తూ తెలంగాణ అవినీతి నిరోధక శాఖ (ACB) అధికారి బృందాలకు పట్టుబడ్డారు.లంచం తీసుకున్న అధికారులు కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పౌర సరఫరాల కార్యాలయ మేనేజర్ గురుబెల్లి వెంకట్ నర్సింహారావు,అలాగే సాంకేతిక సహాయకుడు (పొరుగు సేవలు) కొత్తగొల్ల మణికాంత్.ఫిర్యాదుదారుని ఫిర్యాదుతో ఏర్పాటైన ఉచ్చు ఆపరేషన్‌లో,లంచం మొత్తాన్ని స్వీకరిస్తున్న వేళ ఈ ఇద్దరినీ ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

## ఎబిజెఎఫ్ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా మాదస్తు రాజేష్



జగిత్యాల, నవంబర్ 07 ( విజన్ ఆంధ్ర ) : అఖిల భారత జర్నలిస్టు ఫెడరేషన్ కార్యాలయంలో శుక్రవారం రోజున తెలంగాణ రాష్ట్ర అఖిల భారత జర్నలిస్టు ఫెడరేషన్ (ఎబిజెఎఫ్) రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మహ్మద్ అబ్దుల్ ముస్సావీర్ ఆదేశాల మేరకు (ఎబిజెఎఫ్) జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి గా మాదస్తు రాజేష్ ను నియమిస్తున్నట్లు జగిత్యాల జిల్లా అఖిల భారత జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు ఇంద్రాల హరీష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎబిజెఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించిబడిన మాదస్తు రాజేష్ మాట్లాడుతూ తన నియామకానికి కృషి చేసిన కేంద్ర, రాష్ట్ర కార్యవర్గాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, జగిత్యాల జిల్లాలో అఖిల భారత జర్నలిస్టు ఫెడరేషన్ యూనియన్ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని మాదస్తు రాజేష్ పేర్కొన్నారు.

## విజ్ఞానోత్సాహంతో చెకుముకి సైన్స్ సంబరాలు ప్రారంభం





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 07(విజన్ ఆంధ్ర): చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్-2025 సైన్స్ సంబరాలు మహబూబాబాద్ జిల్లాలో శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. 18 మండలాలు, 260 పాఠశాలల్లో 20 వేల విద్యార్థులు ఏకకాలంలో హాజరయ్యారు. ప్రభుత్వ బాలికల పాఠశాల, వర్సటైల్ పాఠశాలల్లో లాంఛనంగా ప్రారంభం జరిగింది. జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు సాహితి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయుడు ఆరుద్ర వెంకటేశ్వర్లు విద్యార్థుల్లో విజ్ఞాన సృజనాత్మకత పెంపొందేలా ఇలాంటి పరీక్షలు దోహదం చేస్తాయని తెలిపారు. జిల్లా కార్యదర్శి చొప్పరి శ్రీనివాస్ పరీక్షలు జిల్లావ్యాప్తంగా ప్రారంభమయ్యాయని తెలిపారు.

## ఆడెల్లి శ్రీ మహా పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ నవంబర్ 7 (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి ): ఆడెల్లి శ్రీ మహా పోచమ్మ అమ్మవారిని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, శుక్రవారం దర్శించుకున్నారు. ఆడెల్లి నూతన దేవాలయ ప్రారంభోత్సవం, పోచమ్మ అమ్మవారి విగ్రహ పునః ప్రతిష్టాపన వేడుకల సందర్భంగా కలెక్టర్ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన కలెక్టర్ కు ఆలయ పండితులు, అధికారులు స్వాగతం పలికారు. నూతన ఆలయంలో కలెక్టర్ ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు అమ్మవారి ఆశీర్వచనాలు, మంగళహారతులు, తీర్థప్రసాదాలు కలెక్టర్ కు అందజేశారు. శాలువాతో సన్మానించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, సర్వాంగ సుందరంగా నూతన ఆలయం ప్రారంభించుకొని, అమ్మవారి కొత్త విగ్రహాన్ని ప్రతిష్టించుకోవడం ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు. అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని కోరారు. భక్తులందరూ భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజలు నిర్వహించాలని చెప్పారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. అమ్మవారిని దర్శించుకున్న వారిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ తహసిల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో లక్ష్మీకాంత్ రావు, ఆలయ కమిటీ చైర్మన్ భోజా గౌడ్, ఈవో భూమయ్య, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# శాతవాహన స్నాతకోత్సంలో శ్రీ చైతన్య విద్యార్థులకు ఆరు బంగారు పసిడి పతకాలు

**విద్యార్థుల ప్రతిభే మా గౌరవం**
**రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా పతకాల ప్రధానం**
**శ్రీచైతన్య విద్యాసంస్థల అధినేత ముద్దసాని రమేష్ రెడ్డి**

ఉమ్మడి కరీంనగర్ బ్యూరో నవంబర్ 07 (విజన్ ఆంధ్ర): శాతవాహన యూనివర్సిటీ రెండో స్నాతకోత్సవంలో కరీంనగర్ శ్రీచైతన్య విద్యాసంస్థల విద్యార్థులు 6 బంగారు పతకాలు అందుకోని విశేష ప్రతిభను చాటుకొన్నారని శ్రీ చైతన్య విద్యాసంస్థల అధినేత ముద్దసాని రమేష్ రెడ్డి, తెలిపారు. రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా పతకాలు ప్రధానం చేయడం. విజయానికి మరింత గౌరవాన్ని తీసుకోచ్చింది. పిజి విభాగంలో అత్యధిక మార్కులు సాధించిన 5గురు విద్యార్థులు బంగారు పతకాల అర్హత సాధించడం విశేషం అన్నారు. ఇది మా నిబద్ధత నాణ్యమైన బోధన క్రమశిక్షణ ఫలితం అన్నారు. మేము మార్కులకోసం మాత్రమే కాదు జీవితానికి సిద్ధమయ్యే విద్యను అందిస్తున్నాము. విద్యార్థులు పరీక్షలలోనే కాదు సమాజంలోను అగ్రగాములు కావాలనే మాలక్ష్యం అని పేర్కోన్నారు. గ్రామీణ ప్రాంతంలో నుండి వచ్చిన విద్యార్థులు కూడా ఇలాంటి విజయాలు సాధించడం మా శ్రీచైతన్య విద్యా విధానం ఎంత సమాన అవకాశాలను కల్పిస్తుందో చూపిస్తోందని అన్నారు. ఈ విజయాన్ని విద్యార్థుల కృషి, అధ్యాపకుల అంకితభావం, సంస్థ నాణ్యమైన విద్యా విధానంల సమిష్టి ఫలితం అని గర్వంగా తెలిపారు.



బంగారు పతకాలు అందుకున్న విద్యార్థులు.

పి. శ్రీనివాస్ కు శ్రీ యాద సురయ్య స్మారక బంగారు పతకం, యం.ఎ. (తెలుగు), అధునిక సాహిత్య విమర్శ 2022-2023లో జవేరియా సుల్తానాకు దివంగత గుంటి సుగుణ మోమోరియల్ బంగారు పతకం యం.ఎస్.సి. వృక్షశాస్త్రం.

2020-2021లో కొండమీది సాయిప్రసన్న కు వాణినికేతన్ విద్యాసంస్థల వీటి హన్మంతరావు స్మారక బంగారు పతకం, యం.ఎస్సి. వృక్షశాస్త్రం. 2021-2022లో తోడేటి శ్వేత కు రెండు విభాగాలలో బంగారు పతకాలు లభించాయి.1 వాణినికేతన్ విద్యాసంస్థల చీటి హన్మంతరావు స్మారక బంగారు పతకం, రసాయనశాస్త్ర విభాగం అత్యధిక మార్కులు 2018-2019లో, 2 ముద్దసాని లక్ష్మారెడ్డి స్మారక బంగారు పతకం, యం.ఎస్.సి, ఆర్గానిక్ రసాయన శాస్త్రం,2018-2019 సైదా సిద్దిఖ్వ హమేది కు లేట్ మదన వీరయ్య, నారాయణ మోమోరియల్ బంగారు పతకం అన్ని పిజి కోర్సులు 2017-2018లో అగ్రస్థానం ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి , శ్రీచైతన్య డిగ్రీ మరియు పిజి కళాశాలల ప్రిన్సిపల్స్ యస్. క్రిష్టారెడ్డి (కో.ఎడ్), డా. వి. స్వర్ణలత (ఉమెన్స్), అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యుల పై దాడులు తగవు



కల్లూరు,సెప్టెంబర్07(విజన్ ఆంధ్ర): ఖమ్మం జిల్లాలో గ్రామీణ వైద్యులపై దాడులు తగవని నిరంతరం ప్రజల మధ్యన జీవిస్తూ ప్రజల ఆరోగ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపరుస్తూ సేవలు అందించే ఏకైక వైద్యుడు ఆర్ఎంపి అని,నిత్యం ప్రజలలో ఉండి ప్రజలకు అందుబాటులో ఉండి తక్కువ ఖర్చుతో ప్రథమ చికిత్స నిర్వహిస్తున్న గ్రామీణ వైద్యులపై దాడులు ఆపాలని తెలంగాణ గ్రామీణ వైద్యుల సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ సలీం సూచించారు కల్లూరు పట్టణంలో జరిగిన సేవా సంఘం ప్రథమ మండల మహాసభలో వారు పాల్గొని ప్రసంగించారు గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు నిస్వార్థమైన సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యుల పాత్ర ఎనలేనిదని వారు తెలిపారు పట్టణాల్లోని ప్రవేట్ హాస్పిటల్స్ కు ప్రజలకు అనుసంధానంగా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వారి తోడ్పాటు ఎంతో అవసరమని పేర్కొన్నారు కల్లూరు మండల అధ్యక్షులు మత్తి గోపాల్ అధ్యక్షతన జరిగిన ప్రథమ మహాసభలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ధరిశెట్టి లక్ష్మయ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకపోతుల లాలేశ్వరరావు రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజబోయిన ప్రసాద్ జిల్లా గౌరవ అధ్యక్షులు రొంటే రామలింగం జిల్లా అధ్యక్షులు బెల్లంకొండ రామారావు జిల్లా ప్రధాన కార్యదర్శి కారుమంచి సత్యనారాయణ జిల్లా సాంస్కృతిక అధ్యక్షులు మరీదు పుల్లారావు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తుప్పతీ ఆదినారాయణ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కేశవపట్నం వెంకటేశ్వర్లు జిల్లా ప్రచార కార్యదర్శి బెల్లంకొండ చిన్న భాస్కర్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మంద రాము జిల్లా కోశాధికారి గన్నవరపు రాజా చారి తదితరులు పాల్గొన్నారు.

# గోల్డ్ మెడల్స్ సాధించిన సాయి చైత్ర



ఉమ్మడి కరీంనగర్ బ్యూరో నవంబర్ 07 (విజన్ ఆంధ్ర): డిగ్రీ పీజీ లలో ఉత్తమ ర్యాంకులు సాధించడం ద్వారా రెండు గోల్డ్ మెడల్స్ సాధించింది. కరీంనగర్లోని వివేకానంద డిగ్రీ కళాశాలలో చదివిన కరీంనగర్ కు చెందిన కామినేని సాయి చైత్ర డిగ్రీలో బిబిఎం, లోను పీజీ లో ఎంబీఏ లోను శాతవాహన యూనివర్సిటీ స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకొచ్చారు. కళాశాల యజమాన్యం గర్వపడేలా ర్యాంకులు సాధించి రెండు గోల్డ్ మెడల్స్ అందుకున్నారు. కరీంనగర్ లోని శాతవాహన యూనివర్సిటీలో శుక్రవారం జరిగిన రెండవ స్నాతకోత్సవంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ట్ దేవ్ వర్మ సాయి చైత్ర రెండు గోల్డ్ మెడల్స్ అందుకున్నారు. ఈ సందర్భంగా వివేకానంద డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి సాగర్ విద్యార్థిని చైత్రను అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నారు. సివిల్స్ సాధించడమే తన లక్ష్యమని సాయి చైత్ర వెల్లడించారు. సహకరించిన అధ్యాపకులకు కృతజ్ఞతలు సాయి చైత్ర తెలిపారు.

# భారతీయుల గుండెచప్పుడు 'వందే మాతరం'

**జాతీయ గీత వార్షికోత్సవాన్ని ప్రారంభించిన సుందర్ రాజ్ యాదవ్**
**మాస్టర్జీ ఎన్ సీసీ కేడెట్ల నేత్రత్వంలో ఘనంగా ఉత్సవాలు**
**అంబేద్కర్ సెంటర్ నుంచి అమరవీరుల స్థూపం వరకు భారీ ర్యాలీ**
**హనుమకొండలో మార్మోగిన వందేమాతర గీతాలాపన**
**వందే మాతర స్ఫూర్తిని చాటి చెప్పిన మాస్టర్జీ విద్యాసంస్థలు**
**త్రివర్ణ పతాకాలతో మాస్టర్జీ ఎన్ సీసీ కేడెట్ల కవాతు**

హన్మకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 7 ( విజన్ ఆంధ్ర ): భారతదేశ చరిత్రలో అత్యంత ముఖ్యమైన 'వందేమాతరం' జాతీయ గేయం 150వ వార్షికోత్సవం శుక్రవారం నాడు వరంగల్ నగరంలోని హనుమకొండలో ఘనంగా ప్రారంభమైంది. మాస్టర్జీ ఎన్ సీసీ 8 (టి) గల్స్ బెటాలియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని కుడా మాజీ చైర్మన్, ఓబీసీ చైర్మన్ ఎస్. సుందర్ రాజ్ యాదవ్ ప్రారంభించారు. కల్నల్ రవీంద్ర కుమార్, కమాండింగ్ ఆఫీసర్ రవి సహా మాస్టర్జీ ఎన్ సీసీ 8 (టి) గల్స్ బెటాలియన్ కవాతు చేసిన ఈ కార్యక్రమానికి సుందర్ రాజ్ యాదవ్ ముఖ్యాతిథిగా హాజరయ్యారు. హనుమకొండ బాలసముద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి వందే మాతర నినాదం చేశారు. భారీ ఎత్తున హాజరైన ఎన్ సీసీ కేడెట్స్, మాస్టర్జీ డిగ్రీ, పీజీ విద్యార్థులు సహా ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పోలం శ్రీనివాస్, మాస్టర్జీ డిగ్రీ, పీజీ ఎవెన్ ఓ లయన్ ఎస్. కీర్తనమాల తో పాటు సుందర్ రాజ్ యాదవ్, అతిథులంతా వందేమాతర గీతం ఆలపించడంతో వరంగల్ నగరమంతా గీతాలాపనతో మార్మోగింది. జాతీయ జెండాలు చేతబూని హనుమకొండ అంబేద్కర్ విగ్రహం నుంచి అదాలత్ సెంటర్ లోని అమరవీరుల స్థూపం వరకు కవాతు నిర్వహించారు. ప్రదర్శకుల నినాదాలతో 'వందే మాతరం' నినాదం మిన్నంటింది. ఈ సందర్భంగా కుడా మాజీ చైర్మన్, ఓబీసీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ వందేమాతర నినాదం కోట్లాది మంది భారతీయులను ఏకం చేసిందని, స్వరాజ్య పోరాటంలో ప్రజలందరినీ ఒకే తాటిపై నడిపి బ్రిటీష్ పాలనకు చరమగీతం పాడడంలో కీలక పాత్ర పోషించిందన్నారు. బంకించంద్ర ఛటర్జీ కలం నుండి జాలువారిన ఈ జాతీయం గీతం స్వాతంత్ర్య పోరాటంలో సమరశంఖమై గర్జించిందని కొనియాడారు. ఆ అద్భుతం అవిష్కృతమై ఈ రోజుకు సరిగ్గా 150 సంవత్సరాలు పూర్తయిందని, అందుకే అప్పుడు, ఇప్పుడు వందేమాతర గీతం భారతీయుల గుండె చప్పుడై నిలించిందని సుందర్ రాజ్ యాదవ్ అన్నారు. ప్రతిరోజూ పాఠశాలలో వందేమాతరం గేయాన్ని ఆలపించడం ద్వారా వి దేశభక్తి, క్రమశిక్షణ, ఐక్యత భావాలు విద్యార్థుల్లో బలపడతాయని, ఈ గీతం ద్వారా జాతీయ భావాన్ని గుండెల నిండా నింపుకోవాలని సూచించారు. భిన్నత్వంలో ఏకత్వం, పుట్టిన భారత గడ్డపై ఈ గీతం విన్న ప్రతిసారీ ఈనాటికి కూడా ప్రతి భారతీయుడి గుండెల్లో ఉప్పొంగే భావోద్వేగం దేశంలో పుట్టిన ప్రతీ పౌరుడికి గర్వకారణమన్నారు. ఈ వేడుకల నిర్వహణతో మరొక్కసారి భారతీయుల గుండె చప్పుడు గా నిలిచిన ఈ గీతం, 140 కోట్ల భారత పౌరుల గొంతుకలతో దేశం ప్రతిధ్వనిస్తోందని సుందర్ రాజ్ యాదవ్ ఉద్వేగానికి గురయ్యారు. ఈ కార్యక్రమంలో కల్నల్ రవీంద్ర కుమార్, కమాండింగ్ ఆఫీసర్ రవి, మాస్టర్జీ డిగ్రీ, పీజీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పోలం శ్రీనివాస్, మాస్టర్జీ డిగ్రీ, పీజీ ఎవెన్ ఓ లయన్ ఎస్. కీర్తనమాల సహా మాస్టర్జీ విద్యాసంస్థల విద్యార్థులు, ఎన్ సీసీ 8 (టి) గల్స్ బెటాలియన్ కేడెట్స్, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సామాజిక ఉద్యమకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## డిఎఫ్ఎను కలిసిన ముదిరాజ్ సంఘం చేపల నష్టాన్ని వివరించిన నాయకులు సానుకూలంగా స్పందించిన డిఎఫ్ఎ



వరంగల్ జిల్లా ప్రతినిధి.నవంబర్07(విజన్ ఆంధ్ర) :వరంగల్ జిల్లా కేంద్రంలోని పర్వతగిరి మండలంలోని ముదిరాజ్ సంఘం నాయకులు, మండల పరిధిలోని చెరువులు, కుంటలలో జరిగిన చేపల నష్టాన్ని డీఎఫ్ఎ పి. శ్రీపతికి వివరించారు. ఈ సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకుపోతానని డీఎఫ్ఎ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు డీఎఫ్ఎను శాలువా, పుష్పగుచ్ఛంతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నీరటి వెంకన్న, అల్లాడి ఎల్లస్వామి, గుర్రం యాదగిరి, పిట్టల రాజు, తోటరాజు, ధోని దేవేందర్, బండారి దేవేందర్, తవిటి వెంకన్న, ముద్రబోయిన యాకయ్య, కనుకుంట్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు

# వర్ధన్నపేట సీహెచ్సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సత్య శారద

**ఇల్లంద ఎఎంసి సందర్శించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద**
**వర్షాలతో దెబ్బతిన్నపంటలను పరిశీలించిన కలెక్టర్**

వరంగల్ జిల్లా ప్రతినిధి.నవంబర్07(విజన్ ఆంధ్ర): వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని సీహెచ్సి ని జిల్లా కలెక్టర్ సత్య శారదా శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యులు, సిబ్బంది హాజరు నమోదు పరిశీలించారు. సమయ పాలన పాటించని పలువురు డాక్టర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని పలు విభాగాలను పరిశీలించి వైద్యులకు తగు సూచనలు చేశారు. సుమారు గంటకు పైగా ఆసుపత్రిని సందర్శించి రోగులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆసుపత్రిలో మెరుగైన సేవలు అందించేందుకు వీలుగా సూపరింటెండెంట్ కు పలుసూచనలు చేశారు. రోగులకు సంబంధించి అవసరాల నిమిత్తం ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎం హెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నరసింహ స్వామి, డిసిహెచ్ డాక్టర్ రాం మూర్తి, తహసీల్దార్ విజయ్ సాగర్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇల్లంద ఎఎంసి సందర్శించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం ఇల్లంద వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ను సందర్శించి, ప్యాడీ డ్రైయర్ ద్వారా ధాన్యం ఆరబెట్టే ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మార్కెట్ యార్డ్ అధికారులతో, రైతులతో మాట్లాడి ప్యాడీ డ్రైయర్ పనితీరు, ధాన్యం తేమ శాతం తగ్గించడం ద్వారా నాణ్యతను ఎలా మెరుగుపరుస్తారనే అంశాలను తెలుసుకున్నారు.



ఆమె మాట్లాడుతూ, ప్యాడీ డ్రైయర్ వినియోగం ద్వారా ధాన్యం ఎండక సమస్యలు తగ్గి, నాణ్యమైన ధాన్యం మార్కెట్‌కు చేరి రైతులకు మంచి ధర లభిస్తుందని పేర్కొన్నారు.రైతుల ఆదాయం పెరగడం, సమయానుసారం ధాన్యం ఆరబెట్టడం, నష్టాలను తగ్గించడం వంటి లక్ష్యాలతో ఆధునిక సాంకేతిక పద్ధతులను మరింత ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు జరగాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతుల ధాన్యం తక్షణమే కొలిచేలా, చెల్లింపులు సమయానికి జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, నీడ సదుపాయం, బరువులు కొలిచే యంత్రాలు వంటి మౌలిక వసతులు సమృద్ధిగా ఉండేలా చూడాలని చెప్పారు. రైతులు ధాన్యం విక్రయానికి వచ్చే సమయంలో తేమ శాతం, నాణ్యతా ప్రమాణాలపై అవగాహన కల్పించాలన్నారు.ధాన్యం యార్డు లో నిల్వ ఉండకుండా ఎప్పటికపుడు తరలించాలని అన్నారు.

వర్షాలతో దెబ్బతిన్న పంటలను పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వర్ధన్నపేట మండల కేంద్రంలో దెబ్బతిన్న పంటలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రత్యక్షంగా పరిశీలించారు. వర్షాలకు దెబ్బతిన్న పంటల నష్టాన్ని పూర్తిగా పారదర్శకంగా నమోదు చేయలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ (పేరు), వ్యవసాయ అధికారులు, మార్కెట్ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మార్కెట్ యార్డ్ అధికారులతో, రైతులతో మాట్లాడి యంత్రం పని తీరు, ధాన్యం నాణ్యత మెరుగుదలపై వివరాలు తెలుసుకున్నారు. ప్యాడీ క్లీనర్ ఉపయోగించడం ద్వారా ధాన్య నష్టం తగ్గి, రైతులకు న్యాయమైన ధర లభిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. రైతుల ఆదాయాన్ని పెంచే విధంగా ఆధునిక సాంకేతిక పద్ధతులను ప్రోత్సహించాలని, మార్కెట్ యార్డ్ లలో పారదర్శకతతో లావాదేవీలు జరగాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, డిఎం సివిల్ సప్లైస్ సంధ్యారాణి, డి సి ఎస్ ఓ కిష్టయ్య, తహసీల్దార్ విజయ్ సాగర్ వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.



## బయోగ్యాస్ ప్లాంట్ సామర్థ్యాన్ని పెంచండి

### నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి కమిషనర్ తో కలిసి బయోగ్యాస్ ప్లాంట్ పరిశీలన



వరంగల్ జిల్లా ప్రతినిధి.నవంబర్07(విజన్ ఆంధ్ర): బయోగ్యాస్ ప్లాంట్ సామర్థ్యాన్ని పెంచాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు.శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణలో గల బయోగ్యాస్ విద్యుత్ ప్లాంట్ ను కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి మేయర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు ఈ సందర్భంగా మేయర్ అధికారులను ప్లాంట్ నిర్వహణ తీరును అధికారులను ఆడిగిన క్రమం లో ప్లాంట్ సామర్థ్యం రెండు టన్నులు అని ప్రస్తుతం 1.5 టన్నుల సామర్థ్యంతో నిర్వహిస్తున్నామని ఈ ప్లాంట్ నుండి కార్యాలయం లోగల పాత భవనం లోని మొదటి అంతస్తుకు ఈ ప్లాంట్ నుండే విద్యుత్ సరఫరా జరుగుతుందని తెలుపగా ప్లాంట్ సామర్థ్యాన్ని2టన్నులకు పెంచాలని మేయర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సిఎంహెచ్ ఓ.డా.రాజారెడ్డి ఎం హెచ్ ఓ.డా.రాజేష్ పాల్గొన్నారు

## దోమకొండకు ఆర్టీసీ బస్సుల కొరత నెలకొంది



కామారెడ్డి జిల్లా ప్రతినిధి న 7( విజన్ ఆంధ్ర): పాత తాలుకైన దోమకొండ కు ఆర్టీసీ ఎక్స్ ప్రెస్ బస్సులు, లేకపోవడం, ఉన్న ఆర్టీసీ బస్సులు టోల్ గేట్ నుంచి రావడం దూర ప్రయాణంగా భావిస్తున్న ప్రయాణికులు ఆటోలను, ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్నారు, ఉన్న ఆర్టీసీ బస్సులలో పరిమితి పరిమితికి మించి ప్రయాణికులు ఎక్కిన ఆర్టీవో అధికారులు మామూలుగా తీసుకుంటున్నారు. అదే ఉపాధి కోసం నడిపిస్తున్న ఆటోలు వాహనాలను టార్గెట్ చేస్తూ ఇబ్బందుల గురిచేయడం తగదని పాత తాలూకా దోమకొండ ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతూ ఉన్నారు.

## కలెక్టర్ కార్యాలయంలో వందేమాతరం సామూహిక గీతాలాపన




మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో, నవంబర్ 07 (విజన్ ఆంధ్ర) వందే మాతరం జాతీయ గీతాన్ని మహాకవి బంకిమ్ చంద్ర ఛటర్జీ రచించి 150 సంవత్సరాలు పూర్తైన సందర్భాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లో వందేమాతరం గీతాన్ని సామూహికంగా ఆలపించారు. ఈ కార్యక్రమం కలెక్టర్ విజయేందిర బోయి ఆధ్వర్యంలో అన్ని శాఖలకు అధికారులు, సిబ్బంది స్వచ్ఛందంగా పాల్గొని వందేమాతరం జాతీయ గీతాన్ని ఆలాపించి దేశభక్తి భావాన్ని చాటారు. వందేమాతరం గేయం ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని పెంపొందిస్తుందని, దేశ చరిత్రలో ఈ గేయం విశేష ప్రాధాన్యత కలిగి ఉందన్నారు. సామూహిక గీతాలాపనలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ కలెక్టరేట్ సువర్ణ రాజ్,అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో వందేమాతరం గీతాలాపన



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో నవంబర్ 7(విజన్ ఆంధ్ర) వందేమాతరం జాతీయ గీతం అమలులోకి వచ్చి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం కవాతు మైదానంలో జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది కలిసి వందేమాతరం గీతలపనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, "వందేమాతరం గీతం మన దేశభక్తి, త్యాగం, ఐక్యతకు ప్రతీక అన్నారు. ఈ గీతం ప్రతి భారతీయుడిలో దేశభక్తి స్ఫూర్తిని నింపుతుందని. దేశ సేవను మించిన సేవ ఏదీ లేదని గుర్తుంచుకోవాలి, ప్రజా భద్రత కోసం అంకితభావంతో పనిచేయాలి" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పి ఎన్బి రత్నం, ఏఆర్ అదనపు పిఎస్పీ సురేష్ కుమార్, డీఎస్పీలు వెంకటేశ్వర్లు, రమణారెడ్డి, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఇజాజ్ఉద్దీన్, రూరల్ సిఐ గాంధీ నాయక్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ భగవంతు రెడ్డి, ఉమెన్ పి ఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ బాల్రాజ్, సీసీ ఇన్స్పెక్టర్, ఆర్ఐలు కృష్ణయ్య, నాగేష్, ఎస్సైలు, ఆర్ఎస్ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా రవాణా శాఖ అధికారిగా వెల్దీ గోపికృష్ణ



మంచిర్యాల ప్రతినిధినవంబర్07, (విజన్ఆంధ్ర) :మంచిర్యాల జిల్లా రవాణ శాఖ అధికారిగా వెల్దీ గోపికృష్ణ శుక్ర వారం బాధ్యతలు స్వీకరించారు. గ్రూప్ వన్ నుంచి నేరుగా మంచిర్యాల జిల్లా జిల్లా రవాణా శాఖ అధికారిగా నియా మకం అయ్యారు. ఇంతకు ముందు ఇక్కడ పని చేసిన డీటీఓ కిష్టయ్య బదిలీపై వెళ్లిన అనంతరం ఇంఛార్జీ డీటీఓగా సంతోష్ కుమార్ బాధ్యతలు చేపట్టారు. 20 నెలల అనంతరం రెగ్యూలర్ డీటీఓగా గోపికృష్ణ విధుల్లో చేరారు. ఎంవీఐలు తుల్సిరాం సంతోష్ కుమార్, కిశోర్ చంద్రా రెడ్డి, రంజిత్ లతో పాటు ఏఎంవీఐలు ఖాసీం, సాయి లెనిన్, సూర్యతేజలు డీటీఓ గోపికృష్ణను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందజేసి శు భాకాంక్షలు తెలియజేశారు.

# భవిష్యత్తు భావితరానిదే, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

**కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా అధికారులు, ప్రముఖ వ్యక్తులతో గవర్నర్ ముఖాముఖి.**

**జిల్లా సమగ్ర స్వరూపంతో పాటు జిల్లా విశేషాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన.**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి.**

**గవర్నర్ ను ఆకట్టుకున్న పవర్ ప్రజెంటేషన్.**

**కలెక్టర్ కు ప్రత్యేక అభినందనలు తెలిపిన గవర్నర్.**



ఉమ్మడి కరీంనగర్ బ్యూరో నవంబర్ 07 (విజన్ ఆంధ్ర): కరీంనగర్ జిల్లా సర్వతో ముఖాభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పిలుపునిచ్చారు. కరీంనగర్ ను టీబి, మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.శు



క్రవారం కరీంనగర్ జిల్లా పర్యటన పర్యటనలో భాగంగా గవర్నర్ శాతవాహన యూనివర్సిటీలో జరిగిన రెండవ స్నాతకోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా అధికారులు, ప్రముఖ వ్యక్తులతో లతో ముఖాముఖి నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కరీంనగర్ జిల్లా సమగ్ర స్వరూపంతో పాటు జిల్లా విశేషాలను పవర్ ప్రజెంటేషన్ ద్వారా గవర్నర్ కు వివరించారు. జిల్లాలో కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని, జిల్లాలో నీటిపారుదల, వైద్య ఆరోగ్య, విద్య , జల్ జీవన్, ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ పథకం, సమగ్ర శిక్ష అభియాన్, భవిత కేంద్రాలు గ్రామ సడక్ యోజన, టిబి ముక్త్ భారత్, ఆయుష్మాన్ భారత్ , గ్రామీణాభివృద్ధి, ఉపాధి హామీ, స్వచ్ఛభారత్, జాతీయ కుటుంబ ప్రయోజన పథకం, గృహ నిర్మాణం మహాలక్ష్మి పథకం అమలు, ఇందిరమ్మ ఇండ్లు, ఆది కర్మయోగి అభియాన్, తదితర పథకాలపై లెక్కలతో సహా వివరించారు. జిల్లాలో 777 అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం అందిస్తున్నామని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల పరిధిలో శుక్రవారం సభ నిర్వహిస్తూ మహిళలు పిల్లల పోషణ ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు. మహిళా సమస్యల పరిష్కారానికి శుక్రవారం సభ ఒక వేదికగా నిలుస్తోందని తెలిపారు. దివ్యాంగుల సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరించేందుకు అధికారులకు ప్రభుత్వ సిబ్బందికి సైన్ లాంగ్వేజి లో శిక్షణ ఇచ్చామని తెలిపారు. దీంతో గవర్నర్ మంత్రముగ్ధులై జిల్లా కలెక్టర్ పమేలా సత్పతినీ గవర్నర్ అభినందించారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ.... టి బి వ్యాధి నివారణ కోసము ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలనీ, టిబి రాకుండా జాగ్రత్త పడాలనీ, టిబి వ్యాధి నివారణ కోసము చాల రకాల మందులు వచ్చాయన్నారు. కవులు, రచయితలు, ప్రజా ప్రతినిధులు అందరిని టీబీ నియంత్రణలో బాగస్వామ్యం చేయాలన్నారు. సబ్ కా వికాస్- సబ్ కా ప్రయాస్, టి బి నిర్మూలనలో అందరు కష్ట పడితేనే అందరు ఆరోగ్యంగా ఉంటారనీ, జిల్లాను రోల్ మాడల్ గా తీర్చిదిద్దాలని , అందరికి టిబి లక్షణాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. దీంతో త్వరగా టిబిని నిర్మూలించవచ్చాన్నారు. టి బి ముక్త్ భారత్ కోసం ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. టిబి నిర్మూలనలో జిల్లాను ఆదర్శంగా నిలపాలని తెలిపారు. కరీంనగర్ ను డ్రగ్స్ రహిత జిల్లాగా అధికారులు ప్రజలు కలిసికట్టుగా నిర్మూలించాలని పేర్కొన్నారు. మేధావులు విద్యావంతులు ఇంటికి పరిమితం కాకుండా జ్ఞానాన్ని సమాజానికి పంచాలని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సూచించారు. ప్రధానంగా వరకట్న సమస్యలు, బాల కార్మిక వ్యవస్థ, శ్రమ దోపిడిని పూర్తిగా నిరోధించాలన్నారు. వందేమాతరం గీతం జాతిని ఉగ్రూతలు ఊగించిందని తెలిపారు. నేటితో వందేమాతరం గీతానికి 150 సంవత్సరాలు పూర్తవడం దేశం గర్వించదగ్గ విషయం అన్నారు. బకిం చంద్ర చటోపాధ్యాయ రాసిన ఈ వందేమాతరం గీతం ప్రజలకు ఎప్పుడు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. తెలంగాణలోని అన్ని జిల్లాల్లో తాను విస్తృతంగా పర్యటిస్తున్నానని తెలంగాణ రాష్ట్రం సుసంపన్నమైన రాష్ట్రంగా వెలుగొందుతుందని తెలిపారు. తెలంగాణ ఘనమైన వారసత్వ సంపదతో సంస్కృతికి సంప్రదాయాలతో వెలసిల్లుతున్నదని పేర్కొన్నారు. గవర్నర్ చేతుల మీదుగా సన్మానాన్ని అందుకున్న కరీంనగర్ జిల్లా ప్రముఖులు, భారత్ ను అజయ శక్తిగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని గవర్నర్ పిలుపునిచ్చారు.

## సీనియర్ సిటిజెన్స్ జగిత్యాల జిల్లా అధ్యక్షులుగా హరి అశోక్ కుమార్



జగిత్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 7 ( విజన్ ఆంధ్ర) : రాష్ట్రం లో సీనియర్ సిటిజెన్స్ హక్కుల పరిరక్షణకు, సమస్యల పరిష్కారానికి సీనియర్ సిటిజెన్స్ కమిషన్ ఏర్పాటు చేయాలని టాస్కా రాష్ట్ర అధ్యక్షులు పి. నర్సింహా రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రం లోని సీనియర్ సిటిజెన్స్ కార్యాలయంలో 10వ జిల్లా సర్వ సభ్యుల ప్రతినిధి మండలి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గానికి ఎన్నికలు 2025-2028 కాలానికి ఏకగ్రీవంగా ఎన్నికయిన జిల్లా కార్యనిర్వాహక కమిటీని రాష్ట్ర అధ్యక్షులు పి. నర్సింహా రావు ప్రమాణ స్వీకారం చేయించారు. ఎన్నికల అధికారిగా తోట గ్యానేశ్వర్, సహాయ ఎన్నికల అధికారిగా పి. సీ. హన్మంత్ రెడ్డి లు వ్యవహరించారు..వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన 46 మంది సీనియర్ సిటిజెన్లను నర్సింహా రావు చేతులమీదుగా సన్మానించారు. నూతన కమిటీ జిల్లా అధ్యక్షులుగా హరి అశోక్ కుమార్,, ప్రధాన కార్యదర్శి గా గౌరీశెట్టి విశ్వనాథము,ఉపాధ్యక్షులు గా బొల్లం విజయ్, పూసాల అశోక్ రావు, కోశాధికారి గా వెల్ములు ప్రకాష్ రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి గా బొబ్బటి కరుణ, సంయుక్త కార్యదర్శులుగా దిండిగాల విఠల్, ఎం. డి. యాకూబ్, కార్యవర్గ సభ్యులు గా రాజ్ గోపాల్ చారి,కే. గంగాధర్, దుబ్బెశం, స్వామి, గంగారెడ్డి,బాపురెడ్డి, నాయిని సంజీవరావ్,తదితరులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథి గా విచ్చేసిన టాస్కా రాష్ట్ర అధ్యక్షులు నర్సింహా రావు మాట్లాడు తూ సీనియర్ సిటిజెన్స్ కోసం ప్రత్యేకంగా శాఖ ఏర్పాటు చేయాలని, ఆర్టీసీ బస్సుల్లో 50 శాతం రాయితీ ఇవ్వాలని,హెల్ప్ లైన్ ను ప్రభుత్వమే నిర్వహించాలని, సవరణ జీవో. 40 ని రద్దు చేయాలని, వయోదికుల హెల్ప్ లైన్ ను ప్రభుత్వమే నిర్వహించాలని, రాష్ట్ర ప్రభుత్వం ను, రైల్వే చార్జీల్లో రాయితీని పునరుద్దరణ చేయాలని, సవరణ బిల్లు 2019 ని పార్లమెంట్ లో ఆమోదింప చేయాలని, వయోధుకుల సంక్షేమ ముకు కేంద్రం అధిక నిధులు కేటాయించాలని తదితర 10డిమాండ్లను పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్య నారాయణ చౌదరి,కోశాది కారి తోట గ్యానేశ్వర్, రాష్ట్ర కార్యదర్శి మాజీ మున్సిపల్ చైర్మన్ జీ. ఆర్. దేశాయ్, ఉపాధ్యక్షులు పి. సీ. హన్మంత్ రెడ్డి,జగిత్యాల, జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, జగిత్యాల కోరుట్ల, మెట్ పల్లి డివిజన్ల, మండలాల, గ్రామాలనుండి ప్రతినిధులు పాల్గొన్నారు.

## చెత్త తరలింపు వాహనాల సమాచారం యాప్ లో నమోదు చేయాలి

### బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

వరంగల్ జిల్లా ప్రతినిధి నవంబర్07(విజన్ ఆంధ్ర): చెత్త తరలింపు వాహనాల సమాచారం యాప్ లో నమోదు చేయాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. బల్దియా బాలసముద్రం లో నిర్వహిస్తున్న వెహికల్ షెడ్ లో శుక్రవారం కమిషనర్ ఆకస్మికం గా తనిఖీ చేసి షెడ్ తో పాటు సెకండ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ వాహన మరమ్మత్తుల సమాచారాన్ని అధికారులను అడిగి తెలుసుకొని సమర్థవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ చెత్త తరలింపు వాహనాల సమాచారంతోపాటు సెకండ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ పరిశీలన బ్రేక్ డౌన్ అయిన వాహనాల సమాచారాన్ని కమిషనర్ అడిగి తెలుసుకొని వాటిని ఇక్కడే పార్కింగ్ చేయాలని చెత్త తరలింపు పూర్తి కాగానే మధ్యాహ్నం 2 గం.లోపు వాహనాలను వెహికల్ షెడ్ లోని ఉంచాలని మరమ్మత్తులకు గురి అయిన వాహనాలకు వెంటనే రిపేరింగ్ లు పూర్తి చేయించాలని టైర్ల పంక్చర్ ల నిర్వహణకు 3, రిపేరింగ్ లు చేయడానికి 3 సిబ్బందిని కేటాయించాలని ట్రాన్స్ఫర్ స్టేషన్లో నిర్వహణకు ప్రత్యేకంగా యాప్ ను రూపొందించడం జరిగిందని సమగ్ర సమాచారాన్ని అట్టి యాప్ లో ఇక్కడ బాధ్యతలు నిర్వహించు అధికారులు నమోదు చేయాలని సమాచార



నమోదు బాధ్యత అట్టి అధికారిదేనని నిర్దిష్ట సమయం లో చెత్త సేకరణ తరలింపు వాహనాలు వెళ్ళిపోవాలని సానిటరీ సూపర్ వైజర్ లు ఇన్స్పెక్టర్ లు ఇట్టి ప్రక్రియ ను నిరంతరం పర్యవేక్షణ చేయాలని షెడ్ ఆవరణ లో వృధాగా పడి ఉన్న స్క్రాప్ కు వెంటనే టెండర్ పిలిచి క్లియర్ చేయాలని వాహనాల ఇన్సూరెన్స్ తో పాటు వాటికి రెగ్యులర్ సర్వీసింగ్ లు చేసేలా చూడాలని కమిషనర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఈ ఈ లు రవికుమార్ మాధవి లత డిఈ రాజ్ కుమార్ సానిటరీ సూపర్వైజర్ నరేందర్ ఏ ఈ సంతోష్ కుమార్ ఐసిసిసి ఇంచార్జి తేజస్వి తదితరులు పాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణా నేరం,సమాజానికి తీరని మచ్చ

### సీనియర్ సివిల్ న్యాయమూర్తి ఈశ్వరయ్య




మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో నవంబర్ 7 (విజన్ ఆంధ్ర): మానవ అక్రమ రవాణా నేరమని ఇది సమాజానికి తీరని మచ్చ అని జిల్లా సీనియర్ సివిల్ న్యాయమూర్తి ఈశ్వరయ్య శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వర్క్ షాప్ లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్, బాండెడ్ లేబర్ యాక్ట్" పై జిల్లా పోలీసు అధికారులకు సంబంధిత సిబ్బందికి అవగాహన కల్పించారు. యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్, బాండెడ్ లేబర్ ఆపరేషన్స్" పై వర్క్షాప్ను జిల్లా ఎస్పీ డి. జానకి ఆధ్వర్యంలో, శేబిన్ జాన్, ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ తెలంగాణ సంస్థ సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్పర్సన్ మరియు సభ్యులు, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్, జిల్లా పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా న్యాయమూర్తి వి. ఈశ్వరయ్య మాట్లాడుతూ. పోలీస్ అధికారులకు, సిబ్బందికి మానవ అక్రమ రవాణా నివారణ, బాధితుల పునరావాసం, చట్టపరమైన చర్యలపై సూచనలు చేశారు.మానవ అక్రమ రవాణా వంటివి నేరాలని, సమాజానికి మచ్చుతెస్తాయని అన్నారు. పోలీసులు చట్టపరంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడంతో పాటు బాధితులకు న్యాయం చేకూర్చే దిశగా కృషి చేయాలని తెలిపారు. ఐ జే ఎం తెలంగాణ ప్రతినిధులు పోలీస్ అధికారులకు శిక్షణ కార్యక్రమం లో హ్యూమన్ ట్రాఫికింగ్ , బాండెడ్ లేబర్ కేసుల్లో గుర్తింపు, రక్షణ, న్యాయ ప్రక్రియలపై వివరణాత్మకంగా అవగాహన కల్పించారు. అంతకన్నా ముందు జిల్లా ఎస్పీ డి. జానకి శిక్షణ కార్యక్రమం నిర్వహించిన ఐజేయం బృందానికి కృతజ్ఞతలు తెలిపారు, ఈ వర్క్షాప్ ద్వారా అధికారులు భవిష్యత్తులో మరింత సమర్థంగా పనిచేయగలరని విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డీఎస్పీలు వెంకటేశ్వర్లు, రమణారెడ్డి, సి డబ్ల్యూ సి చైర్మన్ నయీముద్దీన్, డిసిపిఓ, ఐజెఎం సభ్యులు, జిల్లాలోని ఇన్స్పెక్టర్లు, అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్సైలు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మహబూబాబాద్ పోలీస్ స్టేషన్లో వందేమాతరం సామూహిక గాన ఆలాపన



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 07 (విజన్ ఆంధ్ర): జాతీయ గీతం 'వందేమాతరం' 150వ వార్షికోత్సవం సందర్భంగా మహబూ బాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి సిబ్బందితో వందేమాతరం సామూహిక ఆలాపన నిర్వహించారు. టౌన్ ఎస్సై లు టీ. ప్రశాంత్ బాబు, కె. శివ, బి. మౌనిక, సూరయ్య మరియు స్టేషన్ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.


## వందేమాతం సామూహిక గేయాలాపన



ఉప్పల్, నవంబర్ 07(విజన్ ఆంధ్ర ): వందే మాతర గేయం రచించి 150 ఏళ్లు ఐన సందర్భంగా రాచకొండ కమీషనర్ అఫ్ పోలీస్ సుధీర్ బాబు సూచనల మేరకు రాచకొండ ట్రాఫిక్ పోలీస్ లు ఉప్పల్ రింగ్ రోడ్ జంక్షన్ లో ట్రాఫిక్ సిబ్బంది, విద్యార్థులతో వందేమాతం సామూహిక గేయాలాపన కార్యక్రమం నిర్వహించారు. ఉదయం ట్రాఫిక్ డీసీపీ డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వందే మాతర గేయం ఆలపిస్తున్నంత సేపు వాహన దారులందరూ తమ వాహనాలను నిలిపి వందే మాతరం ఆలపించారు. ట్రాఫిక్ డీసీపీ శతాబ్దన్నర క్రితం బంకిం చంద్ర ఛటర్జీ గుండెలోంచి ఉద్భవించిన రెండంటే రెండు పదాలు, ఈ భారత జాతి విముక్తికి మహా మంత్రంగా మారాయన్నారు. కార్యక్రమంలో ఏడీసీపీ లక్ష్మి, ఏసీపీ ట్రాఫిక్ ఎంవీ శ్రీనివాస్. ఇన్స్పెక్టర్ ఉప్పల్ ట్రాఫిక్ నాగరాజు, ఇన్స్పెక్టర్ ట్రాఫిక్ మల్లేష్ ఉప్పల్ ఇన్స్పెక్టర్ భాస్కర్, లిటిల్ ఫ్లవర్ కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు కబ్జాలకు గురికాకుండా చర్యలు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో నవంబర్ 7 (విజన్ ఆంధ్ర): ప్రభుత్వ భూమి ఆక్రమణలకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,వివిధ శాఖల అధికారులతో కలిసి మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో లక్ష్మి నగర్ లో సర్వే నెంబర్ 247,250 లలో ఎస్. సి.కార్పొరేషన్ కు కేటాయించిన 5 ఎకరాల 30 గుంటల భూమి ని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఎస్. సి.కార్పొరేషన్ నుండి హాస్టల్ నిర్మాణం కు ఎస్.సి.అభివృద్ధి శాఖ కు భూమిని అప్పగించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో విజిలెన్స్ మానిటరింగ్ పి. ఓ. ఏ చట్టం సమావేశం లో కమిటీ సభ్యులు ఎస్. సి కార్పొరేషన్ కు కేటాయించిన భూమి ఆక్రమణలకు గురి అయిందని,ఆక్రమణ లు తొలగించి భూ రక్షణకు చర్యలు తీసుకోవాలని ప్రస్తావించారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,ఆర్.డి. ఓ నవీన్,అర్బన్ తహశీల్దార్ ఘన్సీరాం ,ఎస్.సి.కార్పొరేషన్ ఇంచార్జి ఈ డి వెంకట రెడ్డి, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారిణి సునీత,మున్సిపల్,సర్వే లాండ్ రికార్డ్,రెవెన్యూ సిబ్బంది తో కలిసి క్షేత్ర పరిశీలన చేశారు.కలెక్టర్ మాట్లాడుతూ సర్వే లాండ్ రికార్డ్ అధికారులు సర్వే చేసి హద్దులు నిర్ణయించాలని,భూమి రక్షణకు సంబంధిత షెడ్యూల్డ్ కులాల శాఖ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని,ఆక్రమణలు పై పరిశీలించి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.